నివాళి


భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ వర్ధంతి సందర్భంగా ప్రత్యేక వ్యాసం స్నేహలో..

PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 230 | విజయవాడ, ఆదివారం 23 మార్చి 2025 | 8+8 పేజీలు + స్నేహ వెల : 7.00

Vol No | Vijayawada, Sunday 23 March 2025 | Rs

తొలి పంచ్ బెంగళూరుదే !

- కోల్‌కతాపై ఏడు వికెట్ల తేడాతో గెలుపు
- ఐపిఎల్ సీజన్-18

8

వ్యవసాయ కూలీలకూ పూర్తిస్థాయి పునరావాసం

- చట్టాన్ని అమలు చేసి తీరాల్సిందే
- హైకోర్టు కీలక తీర్పు

ప్రజాశక్తి-అమరావతి

వ్యవసాయ కూలీలకు కూడా పునరావాస చట్టం ప్రయోజనాలను పూర్తిస్థాయిలో అందించాల్సిందేనని హైకోర్టు తేల్చి చెప్పింది. విశాఖ పట్నం జిల్లో పెట్రోలియం యూనివర్శిటీ భూసేకరణ కేసును విచారించిన జస్టిస్ రావు రఘునందన రావు, జస్టిస్ కుంచం మహేశ్వరరావు డివిజన్ బెంచ్ ఈ మేరకు శుక్రవారం కీలక తీర్పునిచ్చింది. వ్యవసాయ కూలీలకు పూర్తిస్థాయిలో పునరావాస ప్రయోజనాలను ఇచ్చి తీరాలని స్పష్టం చేసిన ధర్మాసం ' కేవలం పరిహారం ఇచ్చామని చెబితే సరిపోదు. పునరావాస చట్టం కింద అందే ప్రతి ప్రయోజనమూ వ్యవసాయ కార్మికులకు కూడా ఇచ్చి తీరాలి' అని స్పష్టం చేసింది. భూ సేకరణ చట్టం-2013లో నిర్దేశించిన నిబంధనల మేరకు పునావాసం, పునర్‌నిర్మాణం (ఆర్‌ఆర్ ప్యాకేజీ) అమలు చేయాలని దిశా నిర్దేశం చేసింది. ఇందుకు అవసరమైన ఉత్తర్వుల్ని నాలుగు వారాల్లోగా ప్రభుత్వం జారీ చేయాలని ఆదేశించింది. డి ఫాం పట్టాలు లేకుండా భూమిని సాగు చేసుకునే వాళ్లకు పరిహారం ఇవ్వకపోయినా, 2013 భూసేకరణ చట్ట నిబంధనల ప్రకారం ఇతర పునరావాస ప్రయోజనాలను కల్పించాలని పేర్కొంది. పెట్రోలియం యూనివర్సిటీ నిమిత్తం భూ సేకరణ చేస్తున్న ప్రాంతాల్లో డి ఫాం పట్టాలున్న అసైన్డులకు ఎకరాకు రూ. 13లక్షలను పరిహారంగా చెల్లించాలంది. వీళ్లకు 2013 భూసేకరణ చట్టం కింద చెల్లించాల్సిన ఇతర పరిహారాలను వడ్డీతో సహ చెల్లించాలంది.

వాద ప్రతివాదనలు

విశాఖపట్నం జిల్లా సబ్బవరం మండలం వంగలిలో పెట్రోలియం యూనివర్సిటీ (ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీ) నిమిత్తం రాష్ట్రం 201.8 ఎకరాల భూమి కేటాయింపునకు 2016, 2017 సంవత్సరాల్లో ఆదేశాలిచ్చింది. అందులో 20.88 ఎకరాల భూమిపై వివాదం ఏర్పడింది. యాజమాన్య హక్కుల కోసం గవర రామూ నాయుడు సహ 73 మంది 2016 నుంచి 2022 ఏడాది వరకు పిటిషన్లు వేశారు. 2013 భూ సేకరణ చట్టం కింద పరిహారం చెల్లించాలని వాళ్ల తరఫు సీనియర్ అడ్వొకేట్ కేఎస్ మూర్తి, లాయర్లు జై భీమారావు, ఎస్వీఎస్ఎస్ శివరాం వాదించారు. మార్కెట్ విలువ రూ.13 లక్షలు ఉండగా, కేవలం రూ.7 లక్షలు మాత్రమే ఇస్తున్నారన్నారు. భూమిని సాగు చేసేవాళ్లల్లో ఎక్కువ మంది వ్యవసాయ కూలీలేన్నారు. రాష్ట్రం తరఫున స్పెషల్ ప్లీడర్ సింగమనేని ప్రణతి ప్రతివాదన చేస్తూ, అసైనీలకు ఎకరాకు రూ.7 లక్షలు చొప్పున పరిహార చెల్లింపులు చేశామన్నారు. ఎకరాకు రూ.13 లక్షలను మార్కెట్ విలువ కింద చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. డీ ఫాం పట్టాలు లేని వారికి కూడా పరిహారం ఇచ్చినందున పునరావాసం చెల్లించక్కర్లేదన్నారు.

వాదనల తర్వాత హైకోర్టు వంగలి గ్రామంలో మార్కెట్ విలువను 2013లో ఎకరాకు రూ.7 లక్షలుగా ఉందని చెప్పింది. 2017లో రూ.8 లక్షలు, 2019లో ఎకరాకు రూ.8.5 లక్షలు, 2025 ఫిబ్రవరిలో ఎకరాకు రూ.18 లక్షలని గుర్తు చేసింది. కలెక్టర్, రాష్ట్ర స్థాయి అధికారుల మధ్య జరిగిన అధికారిక లావాదేవీల్లో ఎకరాకు రూ.13 లక్షలను పరిహారంగా నిర్ణయించారని తెలియజేసింది. కాబట్టి, అసైనీలకు ఎకరాకు రూ.13 లక్షలను పరిహారం చెల్లించాలని ఆదేశించింది. 2013 భూ సేకరణ చట్టం కింద చెల్లించాల్సిన ఇతర పరిహారాలను వడ్డీతో సహ చెల్లించాల్సిందేనని తీర్పు చెప్పింది. భూమినే నమ్ముకున్న వ్యవసాయ కూలీలు ఉపాధి కోల్పోయిన వారికి పునరావాస ప్యాకేజీ ప్రయోజనాలు కల్పించాలంది. ఈ మేరకు నాలుగు వారాల్లోగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది.

చెన్నయ్‌లో నిర్వహించిన జెఎసి సమావేశంలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్, కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి తదితరులు

మరో 25 ఏళ్లు వద్దు

పునర్విభజనపై జెఎసి తీర్మానం

- అందరినీ భాగస్వాములను చేయాల్సిందే
- జనాభాను నియంత్రించిన రాష్ట్రాలను శిక్షించొద్దు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో (చెన్నయ్)

నియోజకవర్గాల ప్రక్రియలో పారదర్శకత ప్రదర్శించాలని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ నేతృత్వంలోని జెఎసి డిమాండ్ చేసింది. మరో పాతిక సంవత్సరాల వరకూ నియోజకవర్గాల పునర్విభజన చేపట్టవద్దని కోరింది. ఈ మేరకు శనివారం చెన్నయ్‌లో జరిగిన జెఎసి సమావేశం ఓ తీర్మానాన్ని ఆమోదించింది. పారదర్శకత లోపించిన పునర్విభజన ప్రక్రియను తీర్మానం వ్యతిరేకించింది. కీలక రాష్ట్రాల అభిప్రాయాలు తీసుకోవడంలో కేంద్రం విఫలమైందని విమర్శించింది. పార్లమెంటరీ నియోజకవర్గాల్లో మార్పులు నిష్పాక్షికంగా, న్యాయసమ్మతంగా ఉండాలని, బహిరంగ ప్రక్రియ ద్వారా వాటిని చేపట్టాలని అభిప్రాయపడింది. ఆ ప్రక్రియలో అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలు, ఇతర సంబంధీకులను భాగస్వాములను చేయాలని సూచించింది.

జనాభా ప్రాతిపదికన రాష్ట్రాల పార్లమెంటరీ ప్రాతినిధ్యాన్ని తగ్గించినట్లయితే జనాభా నియంత్రణ చర్యలను విజయవంతంగా అమలు చేసిన రాష్ట్రాలను అన్యాయంగా శిక్షించినట్టు అవుతుందని జెఎసి తీర్మానం తెలిపింది. గతంలో చేసిన 42వ, 84వ, 87వ రాజ్యాంగ సవరణల వెనుక ఉన్న శాసన సంబంధమైన ఉద్దేశాలను ప్రస్తావిస్తూ... జనాభా పెరుగుదలను స్థిరంగా ఉంచడానికి సమర్ధవంతమైన చర్యలు తీసుకున్న రాష్ట్రాలకు రక్షణగా నిలిచేందుకు 1971 జనాభా లెక్కల ఆధారంగా పార్లమెంటరీ నియోజకవర్గాల సంఖ్యను ఫ్రీజ్ చేశారని వివరించింది. జనాభా నియంత్రణ లక్ష్యాన్ని నేటికీ సాధించనందున దానిని మరో పాతిక సంవత్సరాల పాటు కొనసాగించాలని తీర్మానం కోరింది.

జనాభా నియంత్రణ కార్యక్రమాన్ని సమర్ధవంతంగా అమలు చేసిన రాష్ట్రాల్లో జనాభా తగ్గిపోయిందని, ఇప్పుడు వాటిని శిక్షించడం సమంజసం కాదని తీర్మానం పేర్కొంది. సమావేశానికి హాజరైన రాష్ట్రాలకు చెందిన ఎంపీలతో కోర్ కమిటీని ఏర్పాటు చేయాలని, అది మిగతా 7లో

రాష్ట్రాల వాటాను కుదించకండి

- మోడీకి వైఎస్ జగన్ లేఖ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రాలకు ప్రస్తుతమున్న వాటాను కుదించకుండా పునర్విభజన కసరత్తు చేపట్టాలని ప్రధాని నరేంద్ర మోడీకి వైసిపి అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం ఆయన ప్రధానికి లేఖ రాశారు. కొన్ని రాష్ట్రాల ప్రాతినిధ్యంతో సహ ఆయా రాష్ట్రాల్లోని ప్రజల మనోభావాలను డీలిమిటేషన్ ప్రక్రియ ప్రభావితం చేసే అవకాశం ఉన్న నేపథ్యంలోతాను ఈ లేఖ రాస్తున్నట్లు వెల్లడించారు. డీలిమిటేషన్ ప్రక్రియ జరుగుతుందన్న ఊహ అనేక రాష్ట్రాల్లో తీవ్ర చర్చకు దారి తీసిందని, ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయన్నారు. 1971, 2011 మధ్య 40 సంవత్సరాల్లో దేశ జనాభాలో దక్షిణాది రాష్ట్రాల వాటా తగ్గిందని, ఈ 15 ఏళ్లలో మరింత తగ్గిందని తాము నమ్ముతున్నట్లు ఆయన పేర్కొన్నారు. జనాభా నియంత్రణను జాతీయ ప్రాధాన్యతగా తీసుకోవడంతో దక్షిణాది రాష్ట్రాలు నిజాయితీగా అమలు చేయడంతో ఈ వాటా తగ్గిందన్నారు. 1971 జనాభా లెక్కల ప్రకారం దక్షిణాదిరాష్ట్రాల జనాభా వృద్ధి రేటు 24.08 శాతం కాగా, 2011 జనాభా లెక్కల ప్రకారం 20.88శాతమని ఆయన వైఎస్ జగన్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో దామాషా ప్రకారం ప్రతి రాష్ట్రానికి సీట్ల కేటాయింపుపై రాజ్యాంగ సవరణ చేయాల్సిన అవసరం ఉందన్నారు. డీ లిమిటేషన్ ప్రకియపై వస్తున్న అభ్యంతరాలు దేశ సామాజిక,రాజకీయ సామరస్యాన్ని దెబ్బతీసే అవకాశం ఉండటంతో ఈ అంశం తీవ్రతను ప్రధాని దృష్టిలో పెట్టుకోవాలని కోరారు.

ఫారంపాండ్ శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న పవన్ కల్యాణ్

రెండు రోజుల్లో 'ఉపాధి' వేతనాలు విడుదల

- ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

ఉపాధి హామీ కూలీలకు రెండు రోజుల్లో వేతనాలు విడుదల చేస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. రాయలసీమను ఫారం పాండ్ల నిర్మాణాలతో రత్నాలసీమగా మారుస్తామన్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టనున్న 1.55 లక్షల ఫారం పాండ్ల నిర్మాణ పనులను శనివారం ఆయన కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం పూడిచెర్ల గ్రామంలో ప్రారంభించారు. రైతు సూర రాజన్న పొలంలో ఫారంపాండ్ నిర్మాణానికి భూమిపూజ చేసి, స్వయంగా మట్టి తవ్వి పనులను మిగతా 7లో

శాంతిని నెలకొల్పాలి

- మణిపూర్ ప్రజలకు జస్టిస్ గవాయ్ పిలుపు
- ఐదుగురు 'సుప్రీం' జడ్జిల బృందం పర్యటన

ఇంఫాల్ : జాతి ఘర్షణలతో అట్టుడుకుతోన్న ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు పర్యటించారు. జస్టిస్ గవాయ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల ప్రతినిధి బృందం శనివారం ఇంఫాల్‌కు చేరుకున్నది. ప్రజలు శాంతి, సామరస్యాన్ని పునరుద్ధరించటానికి కలిసి పని చేయాలని ఈ సందర్భంగా జస్టిస్ గవాయ్ పిలుపునిచ్చారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ ఎం.ఎం సుందరేశ్, జస్టిస్ కె.వి. విశ్వనాథ్‌లతో కలిసి జస్టిస్ గవాయ్.. చురాచంద్‌పూర్ జిల్లాలోని ఒక సహాయ శిబిరాన్ని సందర్శించి, అంతర్గతంగా నిర్వాసితులైన వారిని కలిశారని అధికారులు తెలిపారు. జిల్లాలోని లమ్కాలోని మినీ సెక్రెటేరియట్ నుంచి వారు న్యాయ సేవల శిబిరం, వైద్య శిబిరం, లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను వర్చువల్‌గా ప్రారంభించారని చెప్పారు. ఈ కార్యక్రమానికి మణిపూర్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.కృష్ణకుమార్, జస్టిస్ గోల్మెయి గైఫుల్షి కూడా హాజరయ్యారు.

అక్కడ ఏర్పాటు చేసిన సభలో జస్టిస్ గవాయ్ మాట్లాడారు. " భారత రాజ్యాంగం దేశంలోని పౌరులందరికీ సమాన హక్కులను కల్పిస్తుంది. రాష్ట్ర ప్రజలు శాంతి, సాధారణ స్థితిని పునరుద్ధరించాలి" అని ఆయన కోరారు. తాను కార్యనిర్వాహక చైర్మెన్‌గా ఉన్న నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (నల్సా) గతంలో ఇచ్చిన రూ.1.5 కోట్లతో పాటు అంతర్గతంగా నిర్వాసితులకు సహాయ సామగ్రిని అందించటానికి రూ.2.5 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య సేవలను అందించటానికి రాష్ట్రవ్యాప్తంగా 109 వైద్య శిబిరాలను ఏర్పాటు చేసినట్టు జస్టిస్ గవాయ్ చెప్పారు. సంఘర్షణల కారణంగా బడులకు వెళ్లటం మానేసిన విద్యార్థులను తిరిగి చేర్చుకోవాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. విద్యార్థులందరూ తమ విద్యను పూర్తి చేసేలా చూడాలని ఆయన విద్యాసంస్థలు, ప్రజలకు పిలుపునిచ్చారు. కాగా, అత్యున్నత న్యాయస్థానం ప్రతినిధి బృందానికి ఇంఫాల్ విమానాశ్రయంలో రాష్ట్రంలోని న్యాయవాదుల బృందం హృదయపూర్వకంగా స్వాగతం పలికింది. ఆ తర్వాత సుప్రీంకోర్టు ప్రతినిధుల బృందం సద్భావన మండప్ సహాయ కేంద్రాన్ని సందర్శించింది. అంతర్గత నిర్వాసితులతో సంభాషించింది. మే, 2023 నుంచి ఇంఫాల్ లోయలోని మెయిటీలు, ఆనుకొని ఉన్న కొండల ఆధారిత కుకీ-సమూహాల మధ్య జరిగిన జాతి హింసలో 250మందికిపైగా మరణించగా, వేలాదిమంది నిరాశ్రయులైన విషయం విదితమే. రాష్ట్రంలోని బిజెపి సర్కారు, కేంద్ర ప్రభుత్వ ఉదాసీన వైఖరితో ఇప్పటికీ భయానక వాతావరణం కొనసాగుతోంది. దీనిపై మేధావులు, సామాజికవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

దళితుల అభ్యున్నతికి సమగ్ర చర్యలు

సిపిఎం డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ విషయంలో దళితుల్ని మోసం చేయకుండా, పారదర్శకంగా వ్యవహరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఎం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అసెంబ్లీ చివరి రోజున రాజీవ్ రంజాన్ మిశ్రా నివేదికపై హడావుడిగా ముఖ్యమంత్రి ప్రకటన చేసి తరువాత ఆర్డినెన్స్ తెస్తామని ప్రకటించడం ప్రభుత్వ చిత్తశుద్ధిని శంకిస్తున్నదని పేర్కొన్నారు. ఈ నివేదికపై చివరకు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు మాట్లాడే అవకాశం లేకపోవడం ప్రభుత్వం దాగుడుమూతలు ఆడుతున్నదనటానికి నిదర్శనమని తెలిపారు. తక్షణం మిశ్రా నివేదికను బహిరంగ పరిచి పబ్లిక్ డొమైన్‌లో పెట్టాలని డిమాండ్ చేశారు. దీనిపై అన్ని పక్షాలతో చర్చించి పూర్తిస్థాయిలో పారదర్శకంగా అమలు జరిపేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. దళితుల అభ్యున్నతికి కీలకమైన అంశం భూ పంపకమని తెలిపారు. మిశ్రా నివేదిక ఈ అంశాన్ని నొక్కి చెప్పిందని పేర్కొన్నారు. గత పదేళ్లలో ప్రభుత్వం అసైన్డ్ భూముల క్రమబద్ధీకరణ పేరుతో దళితుల నుంచి వేల ఎకరాలు పెత్తందారులకు కట్టబెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. కమిషన్ సిఫార్సుల ప్రకారం తక్షణం ప్రతి దళిత కుటుంబానికి రెండెకరాల భూమి పంచాలని, అన్యాక్రాంతమైన అసైన్డ్ భూములను పేదలకు స్వాధీనం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర విభజన అనంతరం ప్రభుత్వ రంగంలో ఉద్యోగాలు క్రమంగా పడిపోతున్నాయని, ఆర్థిక సంస్కరణలు బలహీనవర్గాల విద్యావంతులకు ఉరితాడుగా మారుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఉన్న ఉద్యోగాలు కూడా కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్‌లోనే ఇస్తున్నారని పేర్కొన్నారు. క్యాటగరైజేషన్ చేసినా ప్రభుత్వ ఉద్యోగాల ఖాళీలు పూరించకుండా, మెగా డిఎస్‌సి నిర్వహించకుండా ఏమాత్రం న్యాయం జరగదని సూచించారు. కావున తక్షణం డిఎస్‌సి సహా ప్రభుత్వ ఖాళీలన్నింటినీ పూరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం రంగంలో ఉద్యోగాలు పడిపోతున్న నేపథ్యంలో ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయకుండా దళితులు, ఆదివాసీలు తదితర వెనుకబడిన తరగతులకు న్యాయం జరగదని తెలిపారు. కావున ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం చట్టం చేయాలని కోరారు. దళిత వాడలు, ఆదివాసీ గ్రామాలు ఇప్పటికీ బాగా వెనుకబడి ఉన్నాయని, వారికి న్యాయంగా రావాల్సిన సబ్‌ప్లాన్ నిధులు తగ్గిస్తున్నారని పేర్కొన్నారు. కేటాయించిన నిధులను కూడా జనరల్ పూల్‌లో కలిపి దళితవాడల అభివృద్ధిని నిర్లక్ష్యం చేస్తున్నారని తెలిపారు. జనాభా నిష్పత్తి ప్రకారం సబ్‌ప్లాన్ నిధులు కేటాయించాలని, సబ్‌ప్లాన్ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికీ పైస్థాయిలను ఉద్యోగాల్లో ఎస్‌సి రిజర్వేషన్లను పూర్తిస్థాయిలో ఉపయోగించుకునే స్థితి లేదని పేర్కొన్నారు. అనేక పోస్టులు ఖాళీగానే ఉంటున్నాయని, బ్యాక్‌లాగ్ పోస్టులు పూరించడం లేదని తెలిపారు. రిజర్వేషన్లు, వర్గీకరణ ఫలాలను దళితుల్లోని అన్ని తరగతుల వారు ఉపయోగించుకోవాలంటే అందుకు తగిన అవకాశాలను కూడా అభివృద్ధి చేయాలని తెలిపారు. పైన సూచించిన విధంగా సమగ్రమైన చర్యలు తీసుకోవాలని కోరారు.



కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు, కార్మికులు

ఉక్కు దీక్షలు @1500 రోజులు

ఐక్య పోరాటాలతో ప్లాంట్‌ను కాపాడుకుంటాం : పోరాట కమిటీ నాయకులు

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారానికి 1500వ రోజుకు చేరాయి. ఈ నేపథ్యంలో పోరాట కమిటీ నాయకులు, ఉక్కు కార్మికులు కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టారు. అనంతరం నాయకులు డి.ఆదినారాయణ, జె.అయోధ్యరామ్ మాట్లాడుతూ త్యాగాలతో ఏర్పాటైన వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను నిర్వీర్యం చేయడానికి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నేటికీ కుట్రలను కొనసాగిస్తోందన్నారు. ప్లాంట్‌లోని ఒక్కో విభాగాన్నీ ప్రభుత్వం, యాజమాన్యం కలిసి ఎలా దెబ్బతీస్తోందని వివరించారు. పర్మినెంట్, కాంట్రాక్టు కార్మికులను పెద్ద ఎత్తున తొలగించేందుకు ఉక్కు యాజమాన్యం ప్రయత్నిస్తోందని, కార్మికులపై పని భారాన్ని మోపుతున్నారని తెలిపారు. ఆరు నెలలుగా కార్మికులకు సరిగ్గా వేతనాలు చెల్లించడం లేదని, దీంతో వారంతా ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని వైపుల నుంచీ జరుగుతున్న ఈ దాడులను ఐక్య పోరాటాలతో తిప్పికొడతామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం రాజశేఖర్, యు.రామస్వామి, వైటి.దాస్, ఎన్.రామారావు, నీరుకొండ రామచంద్రరావు, డివి.రమణారెడ్డి, గణపతి రెడ్డి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అంబేద్కర్, ఎన్‌టిఆర్ విగ్రహాలకు చెప్పుల దండలు

- ప్రభుత్వం సీరియస్
- నిందితుల కోసం ప్రత్యేక బృందాలు

ప్రజాశక్తి-నల్లజర్ల, అమరావతి బ్యూరో

తూర్పుగోదావరి జిలా నల్లజర్ల మండలంలోని దూబచర్ల, ముసుళ్లగుంటలో అంబేద్కర్, ఎన్‌టిఆర్ విగ్రహాలకు గుర్తు తెలియని వ్యక్తులు చెప్పుల దండలు వేసి సంఘటన శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. ఈ ఘటనపై ప్రభుత్వం సీరియస్ అయ్యింది. అంబేద్కర్ విగ్రహాన్ని అగౌరవ పరిచేలా విగ్రహం వద్ద దుశ్చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు ఈ సంఘటన వెనుక ఉన్న కుట్ర కోణాన్ని వెలికితీయాలని డిజిపిని సిఎం చంద్రబాబు ఆదేశించారు. నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు డిజిపి తెలిపారు.

దూబచర్ల గాంధీ కాలనీలో సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి, ముసుళ్లగుంట గ్రామంలో ఉన్న ఎన్‌టిఆర్ విగ్రహాలకు చెప్పులదండలు వేయడంతో పలువురు నాయకులు ధర్నా చేపట్టారు. స్థానిక ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరావు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మాజీ హోం మంత్రి తానేటి వనిత సంఘటనా స్థలానికి వచ్చి వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అనంతరం గ్రామస్తులు, నాయకుల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముసుళ్లగుంటలోని ఎన్‌టిఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి శుద్ధి చేశారు. అంబేద్కర్ విగ్రహానికి ఘోర అవమానం హేయమైన చర్య అని, నిందితులను కఠినంగా శిక్షించాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వల రాంబాబు, సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్ డిమాండ్ చేశారు.

కుట్రకోణాన్ని వెలికితీయాలి : చంద్రబాబు

తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల మండలం దూబచర్ల గాంధీకాలనీలో జరిగిన సంఘటనను ప్రభుత్వం సీరియస్‌గా పరిగణిస్తుందని సిఎం చంద్రబాబు చెప్పారు. హైదరాబాద్ నుంచి శనివారం సిఎం.. డిజిపి, పోలీస్ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. సమాజంలో వర్గ వైషమ్యాలు రెచ్చగొట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిజిపిని ఆదేశించారు. ఇటువంటి వ్యక్తులపై ప్రత్యేకంగా నిఘా పెట్టాలని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠినంగా చూడాలని అన్నారు. కుట్ర కోణాన్ని వెలికి తీసేందుకు దర్యాప్తు ప్రారంభించినట్లు డిజిపి హరీష్‌కుమార్ గుప్తా తెలిపారు.

ఎపి ఐసెట్ నోటిఫికేషన్ విడుదల

- మే 7న పరీక్ష

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

రాష్ట్ర వ్యాప్తంగా ఎంబిఎ, ఎంసిఎ కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించిన ఎపి ఐసెట్ - 2025 నోటిఫికేషన్‌ను విడుదల చేసినట్లు ఈ పరీక్షల కన్వీనర్ ఆచార్య ఎం.శశి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఏప్రిల్ 9 వరకు ఆన్‌లైన్ విధానంలో, రూ.1000 అపరాధ రుసుముతో ఏప్రిల్ 10 నుంచి 14 వరకు, రూ.2000 అపరాధ రుసుముతో ఏప్రిల్ 15 నుంచి 19 వరకు, రూ.నాలుగు వేల అపరాధ రుసుముతో ఏప్రిల్ 20 నుంచి 24 వరకు, రూ.పది వేల అపరాధ రుసుముతో ఏప్రిల్ 25 నుంచి 28 వరకు దరఖాస్తులను స్వీకరిస్తారని పేర్కొన్నారు. దరఖాస్తుల్లో ఎటువంటి తప్పులు దొర్లినా వాటిని సరి చేసుకోవడానికి ఏప్రిల్ 29-30 తేదీల్లో విద్యార్థులకు అవకాశం కల్పిస్తారని తెలిపారు. హాల్ టికెట్లను మే రెండవ తేదీ నుంచి విద్యార్థులు డౌన్‌లోడ్ చేసుకోవచ్చునని పేర్కొన్నారు. మే 7వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా పరీక్షను నిర్వహిస్తారని తెలిపారు. పూర్తి వివరాల కోసం https://cets.apsche.ap.gov.in/APSCHE/APSCHEHome.aspx వెబ్‌సైట్‌ను సందర్శించాలని కోరారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు మృతి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు దుర్మరణం చెందారు. ఈ సంఘటన నెల్లూరు జిల్లా మనుబోలు మండలం, గొట్లపాళెం వద్ద శనివారం చోటుచేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు.. తిరుపతి జిల్లా సైదాపురం మండలం ఊటుకూరు గ్రామానికి చెందిన నోసిన వరుణ్ తేజ్ (18) అర్తనపల్లి నందకుమార్ (18) మరో స్నేహితుడుతో కలిసి ద్విచక్ర వాహనంపై నెల్లూరు నుంచి కసుమూరు-వడ్లపూడి మీదుగా గొట్లపాళెం వస్తున్నారు. పొదలకూరు నుంచి వడ్లపూడి వెళుతోన్న ఆటో, ద్విచక్ర వాహనం ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో వరణ్‌తేజ్, నందకుమార్ అక్కడక్కడే దుర్మరణం చెందారు. ఆటో డ్రైవర్ సురేంద్ర (40) పొదలకూరు ఆస్పత్రిలో చిక్సి పొందుతూ మృతి చెందారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రసూతి మరణాలను తగ్గించడంలో ప్రగతి సాధించాం

- మంత్రి సత్యకుమార్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పలు కార్యక్రమాల ద్వారా రాష్ట్రంలో ప్రసూతి మరణాలను తగ్గించటంలో ప్రగతి సాధించామని వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. మహిళలకు సురక్షితమైన మాతృత్వంతో పాటు ఆరోగ్యకరమైన భవిష్యత్తును అందించడంలో సమర్థవంతంగా పనిచేస్తున్నాయని శనివారం సామాజిక మాధ్యమంలో పేర్కొన్నారు. 2014-16 మధ్యకాలంలో లక్ష శిశు జననాలకు 130 మంది మరణాల రేటు నమోదైందని, 2018-20 నాటికి 97కు తగ్గిందని వివరించారు. 2030 నాటికి మరణాల రేటు లక్షకు 70 కంటే తక్కువ సాధించాలన్న సహస్రాబ్ది అభివృద్ధి లక్ష్యం (ఎస్‌డిజి) ఎపి, కేరళ, మహారాష్ట్ర, తెలంగాణతోపాటు 8 రాష్ట్రాలు సాధించాయని తెలిపారు. సంస్థాగత ప్రసవాలు 79 నుంచి 89 శాతానికి పెరిగాయని పేర్కొన్నారు. మొదటి త్రైమాసికంలో గర్భస్థ శిశు సంరక్షణ కేంద్రాలను (ఎఎన్‌సి) ఆశ్రయించే వారి శాతం 59 నుంచి 70కు పెరిగిందని వివరించారు. మాతా, శిశుప్రాణాలను కాపాడేందుకు మధ్యప్రదేశ్‌లో దస్తక్ అభియాన్, తమిళనాడులో అత్యవసర ప్రసూతి సంరక్షణ వంటి వినూత్న ఆవిష్కరణలు అమల్లో ఉన్నాయని తెలిపారు.

నష్టాల బాటలో పౌల్ట్రీ

- బర్డ్‌ఫ్లూతో కోళ్ల పరిశ్రమకు కోలుకోలేని దెబ్బ
- తగ్గిన గుడ్లు, చికెన్ వినియోగం

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

కోళ్ల పరిశ్రమకు కోలుకోలేని దెబ్బ తగిలింది. తూర్పుగోదావరి జిల్లాలో బర్డ్ ఫ్లూ వ్యాధి సోకి గత నెలలో కోళ్లు మృత్యువాత పడిన విషయం విదితమే. బర్డ్ ఫ్లూ మనుషులకూ సోకుతుందనే ప్రచారంతో చికెన్, గుడ్లకు ఒక్కసారిగా డిమాండ్ పడిపోయింది. దీంతో, మార్కెట్లో ధరలు ఒక్కసారిగా పతనమయ్యాయి. మరోవైపు కోడి పిల్లల ధరలు, మేత ధరలు గణనీయంగా పెరగడం పౌల్ట్రీ రైతులకు గోరుచుట్టుపై రోకలిపోటులా మారింది. జిల్లాలో ప్రస్తుతం మిగిలి ఉన్న కోళ్లకు బర్డ్ ఫ్లూ సోకకపోయినా గుడ్ల వినియోగంపై ప్రజల్లో ఒక విధమైన ఆందోళన నెలకొంది. దీంతో, వీటి వినియోగం తగ్గిపోయింది. ఈ పరిస్థితుల్లో కొత్త బ్యాచ్‌లను ప్రారంభించేందుకు రైతులు వెనుకడుగు వేస్తున్నారు. ఫలితంగా అనేక కోళ్ల ఫారం షెడ్లు ప్రస్తుతం ఖాళీగా దర్శనమిస్తున్నాయి. కరోనా వైరస్ అనంతరం ఒడిదుడుకుల మధ్య నెట్టుకొస్తున్న ఈ పరిశ్రమపై తాజా పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయి. కొన్ని ఫారాల్లో కోళ్లు ఉన్నప్పటికీ చికెన్, గుడ్లకు డిమాండ్ పడిపోవడంతో తీవ్ర నష్టాలు చవి చూస్తున్నామని పౌల్ట్రీల యజమానులు గగ్గోలుపెడుతున్నారు. జిల్లాలో ప్రస్తుతం మిగిలి ఉన్న కోళ్ల నుంచి రోజుకు 80 లక్షల గుడ్లు ఉత్పత్తి అవుతున్నా దీనికి తగ్గట్టుగా వినియోగం లేక, ధర పెరగక పౌల్ట్రీ రైతులు నష్టపోతున్నారు. మరోవైపు కోళ్లకు మేత తప్పడం లేదని వాపోతున్నారు. అధికారుల లెక్కల ప్రకారం జిల్లాలోని పౌల్ట్రీల్లో సుమారు 1.50 కోట్ల కోళ్లు పెంచుతున్నారు. అత్యధిక ఫారాలకు 50 వేలకుపైగా కోళ్లను పెంచగలిగే సామర్థ్యం ఉంది. అనపర్తి నియోజకవర్గంలో 70 లక్షలు, నిడదవోలులో 50 లక్షలు, గోపాలపురం. కొవ్వూరు. రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గాల్లో మరో 30 లక్షల కోళ్ల పెంపకం జరుగుతోంది. ప్రజలు చికెన్, గుడ్ల వినియోగం బాగా తగ్గించడంతో కొత్తగా బ్రాయిలర్ కోళ్ల పెంపకం నిలిచిపోయింది. మరోవైపు గుడ్ల కోళ్ల ఉత్పత్తి జరుగుతున్నా వినియోగం తగ్గిపోవడంతో ఎక్కడికక్కడ గుడ్లు పేరుకుపోతున్నాయి. బ్రాయిలర్ కోళ్లు పెంచిన రైతులు బర్డ్ ఫ్లూతో రూ2 లక్షల నుంచి రూ.50 లక్షల వరకూ. లేయర్ కోళ్ల రైతులు రూ 10 లక్షల నుంచి రూ కోటి వరకూ నష్టపోయారు. ఈ పరిస్థితుల్లో వారు మళ్లీ కోళ్ల పెంపకం చేపట్టడానికి ధైర్యం చేయడం లేదు. డిసెంబర్‌లో రైతుకు గుడ్డు ధర రూ.6.15 వరకూ లభించింది. ఈ నెల మొదటి వారంలో అది రూ.4.50కు పతనమైంది. ప్రస్తుతం రూ.4.20 మాత్రమే వస్తోంది. రిటైల్ మార్కెట్లో గుడ్డు ధర ఐదు రూపాయలు ఉంది. కిలో చికెన్ రిటైల్ మార్కెట్లో రూ.180 చొప్పున విక్రయాలు సాగుతున్నాయి. రైతులకు రూ.105 మాత్రమే చెల్లిస్తున్నారు. కిలో కోడి పెంపకానికి, మార్కెట్ చేరుకోవడానికి రవాణా ఖర్చు రూ.110 కావడంతో రైతులు నష్టాలు చవిచూస్తున్నారు. కోళ్ల మేతకు వినియోగించే మొక్కజొన్న టన్ను ధర డిసెంబరులో రూ.18 వేలు ఉంది. ప్రస్తుతం రూ.25 వేలకు చేరింది. నూకల ధర టన్ను రూ.20 వేలు ఉండేది. ప్రస్తుతం రూ.25 వేలకు చేరింది. సోయా ధర రూ.40 వేలు ఉండేది. ప్రస్తుతం రూ.45 వేలకు చేరింది. తవుడు రూ.15 వేలు ఉండేది. ప్రస్తుతం రూ.18 వేలకు చేరింది. దీంతో, ఉన్న కోళ్లను మేపలేక, పెరిగిన మేత ధరలు తట్టుకోలేక పౌల్ట్రీ రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

కొత్త బ్యాచ్‌లు వేసేందుకు వెనకడుగు

మేత ధర పెరిగినందున గ్గుడ్డుకు కనీసం రూ.5 వస్తేనే గిట్టుబాటు అవుతుంది. వేసవి నేపథ్యంలో ప్రస్తుతం మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంది. బర్డ్ ఫ్లూ వ్యాప్తి నేపథ్యంలో ఒకవైపు కోళ్లు నష్టపోవడం, మరోవైపు మార్కెట్లో ధరలు పతనం కావడంతో భవిష్యత్తు అంధకారంగా మారింది.. కొత్త బ్యాచ్‌లు వేయాలంటే వెనకడుగు వేయక తప్పడం లేదు.

-జి.రామరాజు, పౌల్ట్రీ యజమాని, పెరవలి మండలం

చికెన్ కొనుగోలు తగ్గింది

బర్డ్ ఫ్లూ కారణంగా చికెన్ కొనుగోళ్లు తగ్గాయి. మా షాపులో గతంలో ప్రతి ఆదివారం కనీసం 60 నుంచి 80 కేజీలు విక్రయించేవాళ్లం. ప్రస్తుతం 20 కేజీలు విక్రయించడమే కష్టతరంగా మారింది. ఏడాదిలో ఒకటి లేదా రెండు నెలలు మాత్రమే గిట్టుబాటు ధర వస్తోంది. మిగతా కాలమంతా నష్టాలు తప్పడం లేదు. ప్రభుత్వ ప్రోత్సాహం లేకపోవడంతో పౌల్ట్రీ రంగం నష్టపోవడంపాటు అనుబంధ వ్యాపారాలపైనా ప్రభావం చూపుతోంది. ఉపాధి దెబ్బతింటోంది.

- బి.హరి దుర్గా ప్రసాద్, చికెన్ వ్యాపారి.

పనులు అడ్డగించి నినదిస్తున్న సిపిఎం నాయకులు అప్పలరాజు, డి పట్టాదారులు

'కారిడార్' రోడ్డు పనుల అడ్డగింత

పరిహారం చెల్లించాకే ముందుకు వెళ్లాలని బాధితుల డిమాండ్

ప్రజాశక్తి - నక్కపల్లి (అనకాపల్లి)

పరిహారం చెల్లించకుండా వైజాగ్ - చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ కోసం ఎపిఐఐసి అధికారులు భూములను సేకరించి, రోడ్డు పనులు చేపడుతుండటాన్ని అనకాపల్లి జిల్లా నక్కపల్లిలోని డిఎల్.పురం సర్పంచ్ కిల్లాడ కృష్ణ, డి పట్టాదారులతో కలిసి సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.అప్పలరాజు శనివారం అడ్డుకున్నారు. అధికారుల తీరును ఖండించారు. ఈ సందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ నక్కపల్లి మండలంలోని డిఎల్.పురం దళితుల డి ఫారం భూములకు పరిహారం చెల్లించకుండా ఎపిఐఐసి, రెవెన్యూ అధికారులు పోలీసులను అడ్డం పెట్టుకొని దౌర్జన్యంగా రోడ్డు వేస్తుండడం సరికాదన్నారు. భూములకు పరిహారం చెల్లించే వరకూ రోడ్డు నిర్మాణం చేపట్టొద్దని డిమాండ్ చేశారు. సాగుదారులకు, గ్రామ సర్పంచ్‌కు, పెద్దలకు తెలియజేయకుండా రెండు రోజులుగా రోడ్లు వేస్తుండడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అధికారులు 2013 భూసేకరణ చట్టాన్ని ఉల్లంఘించి, సుప్రీం కోర్టు తీర్పును ధిక్కరించి పోలీసుల అండతో పేదల భూముల్లో రోడ్లు వేస్తున్నారన్నారు. పరిశ్రమల అభివృద్ధి ఎంత ముఖ్యమో, ఆ పరిశ్రమల కోసం భూములు, గ్రామాలు, జీవితాలు, ఉపాధిని త్యాగం చేస్తున్న ప్రజలు కూడా అంతే ముఖ్యమన్నారు. చట్టప్రకారం చెల్లించాల్సిన ప్యాకేజీలను, ప్రజల సంక్షేమాన్ని అధికారులు పట్టించుకోకుండా బాధితులను మోసం చేస్తున్నారని విమర్శించారు. బాధితులకు న్యాయం జరిగే వరకూ పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. సిఐ కుమారస్వామి, ఎస్ఐ సన్నిబాబు, ఎపిఐఐసి సూపర్‌వైజర్ రవికుమార్.. ఆందోళనకారుల వద్దకు వచ్చి మాట్లాడారు. బాధితుల ఆందోళనతో పనులు నిలుపుదల చేశారు.

చర్మకారుల జీవన భద్రతకు కృషి

- లిడ్‌క్యాప్ ఛైర్మన్ మాణిక్యరావు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

చర్మకారుల కోసం ప్రత్యేక కో-ఆపరేటివ్ సొసైటీ ఏర్పాటుచేసి వారి జీవన భద్రతకు కృషి చేస్తున్నామని లిడ్‌క్యాప్ ఛైర్మన్ పిల్లి మాణిక్యరావు తెలిపారు. టిడిపి కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో ఉన్న చర్మకారులందరి డేటా తీసుకుంటున్నామని, వారికి మెరుగైన శిక్షణ, అత్యాధునిక మిషనరీ ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. దేశం నుంచి ఎగుమతి అవుతున్న లెదర్‌లో రాష్ట్రం రెండో స్థానంలో ఉందని పేర్కొన్నారు. కో-ఆపరేటివ్ సొసైటీల ద్వారా ఈ రంగంపై ఆధారపడ్డ వ్యక్తులకు సరైన ధరలు అందేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో చర్మ శుద్ధి కర్మాగార ఏర్పాటు, టాన్నరీల ఏర్పాటు అవశ్యకతను సిఎం దృష్టికి తీసుకెళ్లి వాటి ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు. గతంలో సిఎం చంద్రబాబు ఉమ్మడి జిల్లాల్లో లెదర్ పార్కుల కోసం కేటాయించిన భూములను వైసిపి ప్రభుత్వం అభివృద్ధి చేయకపోగా వాటిని కొట్టేసేందుకు బినామీలతో కుట్ర పన్నారని విమర్శించారు. చర్మ పరిశ్రమ అభివృద్ధి కోసం ఇచ్చిన భూమి ఒక్క సెంటు కూడా అన్యాక్రాంతం కాకూడదని అధికారులకు ఆదేశాలిచ్చామని తెలిపారు.

ఫీజు బకాయిలు మరో రూ.400 కోట్లు విడుదల : నాదెండ్ల బ్రహ్మం

పెండింగ్ ఫీజు బకాయిలు మరో రూ.400 కోట్లు విడుదలకు కూటమి ప్రభుత్వం రంగం సిద్ధం చేసిందని టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి నాదెండ్ల బ్రహ్మం చౌదరి తెలిపారు. తొమ్మిది నెలల్లో రూ.1,388 కోట్ల బకాయిలు విడుదల చేసిందని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మాజీ సిఎం వైఎస్ జగన్ తన ఐదేళ్ల పాలనలో రూ.4,271 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెట్టారని విమర్శించారు.

బలభద్రపురంలో ఇంటింటి సర్వే

- 23 మందికి కేన్సర్ లక్షణాలు : జిల్లా కలెక్టర్
- అసెంబ్లీలో ఎమ్మెల్యే ప్రస్తావనతో కదలిన యంత్రాంగం

అధికారులను వివరాలు అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్

ప్రజాశక్తి-బిక్కవోలు

తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలంలోని బలభద్రపురంలో కేన్సర్ కేసులు ఎక్కువగా నమోదు అవుతుండడంతో శనివారం జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి క్షేత్రస్థాయిలో పర్యటించి, తీసుకుంటున్న చర్యలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రాంతంలో గతంలో ఏర్పాటు చేసిన గ్రాసిమ్ పరిశ్రమ నుంచి వెలువడుతున్న రసాయనాలే ఇందుకు కారణమని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఈ పరిశ్రమలో కాస్టిక్ సోడా, సల్ఫ్యూరిక్ యాసిడ్ వంటి సుమారు 56 రకాల రసాయనాలను తయారు చేస్తున్నారు. ఆ పరిశ్రమ యాజమాన్యంపై చర్యలు చేపట్టాలని పలుమార్లు ఉన్నతాధికారులను కోరినా ఫలితం లేకపోవడంతో స్థానికులు ఆందోళనలు సైతం చేపట్టారు. తాజాగా అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి శాసన సభా సమావేశాల్లో ఈ సమస్యను ప్రస్తావించారు. కారణాలను విశ్లేషించాలని కోరడంతో ప్రభుత్వ యంత్రాంగంలో కదలిక వచ్చింది. ఈ నేపథ్యంలో గ్రామంలో పర్యటించిన కలెక్టర్ మాట్లాడుతూ... బలభద్రపురంలో 2,492 గృహాలలో సుమారు పదివేల మంది జనాభా ఉన్నట్టు తెలిపారు. కేన్సర్ కేసుల నమోదు నేపథ్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులను అప్రమత్తం చేసి, ఇంటింటి సర్వే చేపట్టినట్టు తెలిపారు. ఇందుకోసం 31 బృందాలను నియమించామని, గ్రామస్తులతో మాట్లాడి తగిన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకూ సేకరించిన డేటా ఆధారంగా 23 మందికి క్యాన్సర్ లక్షణాలు ఉన్నట్టు గుర్తించామన్నారు. అంకాలజిస్టుల సూచనలు, సలహాలను అనుసరించి కేన్సర్ కేసులను గుర్తించి, తదుపరి వైద్య పరీక్షలను చేపట్టనున్నట్లు తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ అందించే నివేదికల ఆధారంగా కేన్సర్ కేసుల నమోదుకు కారణాలను తెలుసుకుంటామన్నారు. కాకినాడ రంగారాయ మెడికల్ కళాశాల నుంచి స్పెషలిస్ట్ వైద్యులను తీసుకువచ్చినట్టు తెలిపారు. వారి సూచనలను అనుసరించి వైద్య పరీక్షలు చేస్తున్నామని చెప్పారు.

దేశం అంతర్గత పరిరక్షణలో సిఐఎస్ఎఫ్ ప్రముఖ పాత్ర

- ప్రకాశం జిల్లా ఎస్‌పి దామోదర్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

సిఐఎస్ఎఫ్ జవాన్ల సైకిల్ ర్యాలీకి స్వాగతం పలుకుతున్న ఎస్‌పి

సముద్ర తీర ప్రాంత పరిరక్షణకు ప్రజలను మమేకం చేయడమే లక్ష్యంగా సిఐఎస్ఎఫ్ జవాన్లు సైకిల్ ర్యాలీ చేపట్టడం అభినందనీయమని ఎస్‌పి దామోదర్ అన్నారు. సముద్ర తీర ప్రాంతం ద్వారా వచ్చే సంఘ విద్రోహ శక్తులు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్టే లక్ష్యంగా సిఐఎస్ఎఫ్ జవాన్లు చేపట్టిన సైకిల్ ర్యాలీ శనివారం ప్రకాశం జిల్లా ఒంగోలులోని పోలీసు కార్యాలయానికి చేరుకుంది. ఈ ర్యాలీకి పోలీసులు, ఎన్‌సిసి విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. సైకిల్ ర్యాలీలో పాల్గొన్న సిఐఎస్ఎఫ్ సిబ్బందిని ఎస్‌పి ఎఆర్ దామోదర్, సిఐఎస్ఎఫ్ సీనియర్ కమాండెంట్ సంజీత్ కుమార్ అభినందించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ.. సముద్ర మార్గం ద్వారా ఉగ్రవాదులు రాకుండా, మాదక ద్రవ్యాల రవాణా సాగకుండా చూడడంలో తీర ప్రాంత ప్రజలు కీలకంగా ఉండాలని కోరారు. దేశం అంతర్గత పరిరక్షణలో సిఐఎస్ఎఫ్ ప్రముఖ పాత్ర పోషిస్తోందన్నారు. దేశంలో అత్యున్నత ప్రమాణాలతో భద్రతను అందిస్తున్న పారా మిలటరీ దళం సిఐఎస్ఎఫ్ అని, సముద్ర తీర ప్రాంత ప్రజలలో దేశభద్రత, సమైక్యతను పెంపొందించి ప్రజలను సిఐఎస్ఎఫ్ సిబ్బందితో మమేకం చేస్తూ ర్యాలీ చేపట్టడం గొప్ప విషయమని తెలిపారు. సీనియర్ కమాండెంట్ సంజీత్ కుమార్ మాట్లాడుతూ.. 50 మందితో ఈ సైకిల్ ర్యాలీని చేపట్టామన్నారు. 6,553 కిలో మీటర్ల ప్రయాణించి ఈ నెల మార్చి 31వ తేదీ నాటికి కన్యాకుమారికి చేరుకుంటామని తెలిపారు.

ఎస్‌సి వర్గీకరణ నిలిపివేయాలని ధర్నా

ప్రజాశక్తి - ఆచంట (పశ్చిమగోదావరి జిల్లా)

ఎస్‌సి వర్గీకరణను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ పశ్చిమగోదావరి జిల్లా ఆచంటలోని కచేరీ సెంటర్‌లో శనివారం ధర్నా నిర్వహించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తొలుత ఆచంట పెదపేటలో గ్రామ సర్పంచ్ కోట సరోజినీ వెంకటేశ్వరరావు ఇంటి వద్ద ఆచంట నియోజకవర్గ జెఎసి ఆధ్వర్యాన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ధర్నానుద్దేశించి రాష్ట్ర మాల సంఘాల జెఎసి గౌరవాధ్యక్షులు చీకటిమిల్లి మంగరాజు, మాలల జెఎసి రాష్ట్ర కన్వీనర్ గుమ్మాపు సూర్యవరప్రసాద్ మాట్లాడుతూ.. కుల గణన తర్వాత ఎస్‌సి వర్గీకరణ చేయాలని, ఈలోపు వర్గీకరణ నిలిపివేయాలని డిమాండ్ చేశారు. రాజీవ్ రంజాన్ మిశ్రా కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చిన నివేదిక తప్పులతడకగా ఉందని విమర్శించారు. వర్గీకరణ విషయంలో టిడిపి కూటమి ప్రభుత్వ నిరంకుశ వైఖరి నశించాలని డిమాండ్ చేశారు.

349 కేజీల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి - పాచిపెంట (పార్వతీపురం మన్యం, విజయనగరం)

ఉమ్మడి విజయనగరం జిల్లాల్లో అక్రమంగా తరలిస్తున్న 349 కేజీల గంజాయి పట్టుబడింది. పార్వతీపురం మన్యం జిల్లాలో 257 కేజీలు, విజయనగరంలో 92 కేజీల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. పార్వతీపురం మన్యం జిల్లా పాచిపెంట మండలం గోగాడవలస సమీపాన కొత్తగా నిర్మిస్తున్న హరిత రహదారిపై నుంచి రెండు కార్లల్లో అక్రమంగా గంజాయి తరలిస్తున్నారన్న సమాచారం మేరకు పాచిపెంట ఎస్ఐ వెంకట సురేష్ తన సిబ్బందితో కలిసి కార్లను తనిఖీ చేశారు. ఒక కారులో 40 కేజీల గంజాయి (27 ప్యాకెట్లు), మరో కారులో 217 కేజీల గంజాయి (107 ప్యాకెట్లు)ను స్వాధీనం చేసుకున్నారు. అక్రమ రవాణాకు పాల్పడిన వ్యక్తులు తమ కార్లను విడిచిపెట్టి పరారయ్యారని, పట్టుబడిన గంజాయి విలువ సుమారు రూ.26 లక్షలు, రెండు కార్ల విలువ రూ.13 లక్షలు ఉంటుందని తెలిపారు. ఈ ఏడాది జనవరి ఒకటి నుంచి ఇప్పటి వరకు సుమారు 1100 కేజీల గంజాయి, నాలుగు కార్లు పట్టుబడగా, 12 మంది ముద్దాయిలను అరెస్టు చేశామని తెలిపారు. ఒడిశా రాష్ట్రం మల్కాజ్‌గిరి జిల్లా పాడువ గ్రామం నుంచి గంజాయి రవాణా అవుతున్నట్లు తెలిపారు. గంజాయి అక్రమ రవాణాదారులు ఒడిశా నుంచి ఘాట్ రోడ్డు మీదుగా పి.కోనవలస చెక్‌పోస్టు మీదుగా ఇదివరకు తరలించేవారని, ఇప్పుడు కొత్తగా హరిత రహదారి మీదుగా తరలిస్తున్నారని చెప్పారు.

విజయనగరం జిల్లాలో 92 కేజీలు పట్టివేత

విజయనగరం జిల్లాలోని ఎస్.కోట, విజయనగరం రైల్వేస్టేషన్లలో నిర్వహించిన తనిఖీల్లో 92 కిలోల గంజాయిని రైల్వే పోలీసులు పట్టుకున్నట్లు జిఆర్‌పి సిఐ రవికుమార్ తెలిపారు. ఎస్.కోట రైల్వేస్టేషన్‌లో నలుగురు నిందితుల నుంచి 61 కిలోల గంజాయి, విజయనగరం రైల్వేస్టేషన్‌లో ఇద్దరి నుంచి 31 కిలోలు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.

కలెక్టర్‌కు నోటీసు అందజేస్తున్న టిడిపి కూటమి కార్పొరేటర్లు, ఎమ్మెల్యేలు

జివిఎంసి మేయర్‌పై అవిశ్వాసం

- నోటీసు ఇచ్చిన టిడిపి కూటమి కార్పొరేటర్లు

ప్రజాశక్తి- కలెక్టరేట్ (విశాఖపట్నం)

గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ (జివిఎంసి) మేయర్ గొలగాని హరి వెంకట కుమారిపై అవిశ్వాసం ప్రకటిస్తూ టిడిపి, జనసేన, బిజెపి కార్పొరేటర్లు జిల్లా కలెక్టర్‌కు, జివిఎంసి ఇన్‌ఛార్జి కమిషనర్ ఎం.హరేంధిర ప్రసాద్‌కు శనివారం నోటీసు అందజేశారు. వారి వెంట టిడిపి కూటమి ఎమ్మెల్యేలు ఉన్నారు. అనంతరం కలెక్టరేట్ వెలుపల టిడిపి జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి మాట్లాడుతూ జివిఎంసి మేయర్ పీఠాన్ని కూటమి కైవసం చేసుకోనుందన్నారు. జనసేన ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు మాట్లాడుతూ అధికారం కోసం తాము అవిశ్వాస తీర్మానానికి వెళ్లడం లేదని, జివిఎంసిలో జరిగిన అవినీతి, అన్యాయాన్ని అరికట్టడానికే ఈ తీర్మానం పెట్టామని తెలిపారు. కాగా, జివిఎంసిలోని 98 మంది కార్పొరేటర్లలో వైసిపి తరపున అధిక మంది గెలిచినప్పటికీ రాష్ట్రంలో టిడిపి కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత సమీకరణాలు మారాయి. పలువురు కార్పొరేటర్లు టిడిపి, జనసేనల్లో చేరారు. వారి బలంతో ఎలాగైనా మేయర్ పీఠాన్ని దక్కించుకోవాలని టిడిపి కూటమి వ్యూహాలు రచిస్తోంది.

దళితుల మధ్య చిచ్చు పెట్టొద్దు

- మంద కృష్ణ

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

ఎస్‌సి వర్గీకరణ విషయంలో వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దళితుల మధ్య చిచ్చుపెట్టే చర్యలు మానుకోవాలని ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ అన్నారు. గుంటూరులోని ఒక హోటల్లో ఆయన శనివారం మీడియాతో మాట్లాడారు. జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో వర్గీకరణకు ఎటువంటి సహకారమూ అందించలేదని విమర్శించారు. రాష్ట్ర శాసన సభలో ఎస్‌సి వర్గీకరణపై టిడిపి కూటమి ప్రభుత్వం ఏకగ్రీవ తీర్మానం చేస్తే వైసిపి తన వైఖరి వెల్లడించకపోగా ఆ పార్టీలోని కొంత మంది మాదిగ కులస్తులతో వర్గీకరణకు వ్యతిరేకంగా మాట్లాడించటం సరికాదన్నారు. వర్గీకరణ విషయంలో వైసిపి అధినేత తన వైఖరిని స్పష్టం చేయకుండా కాలయాపన చేస్తున్నారని తెలిపారు. మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్‌తో మాదిగల మధ్య చిచ్చు పెట్టేందుకు జగన్ రాసిచ్చిన స్క్రిప్ట్‌ను చదివించారని ఆరోపించారు. వర్గీకరణ విషయంలో చంద్రబాబుకు ఉన్న స్పష్టత జగన్‌మోహన్‌రెడ్డికి లేదని విమర్శించారు. గతంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కూడా వర్గీకరణకు మద్దతు పలికారని గుర్తు చేశారు. 2009లో కాంగ్రెస్ ఎంపిగా ఉన్న వైఎస్ జగన్ కూడా వర్గీకరణకు అనుకూలంగా లేఖ ఇచ్చారని తెలిపారు. కానీ ముఖ్యమంత్రి అయిన తర్వాత వర్గీకరణను ఆయన ఏమాత్రమూ పట్టించుకోలేదని, తాము వినతిపత్రం ఇస్తామని కోరినా అనుమతి ఇవ్వలేదని విమర్శించారు.

జైలు నుంచి పోసాని విడుదల

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

వైసిపి నేత, సినీనటుడు పోసాని కృష్ణ మురళీ గుంటూరు జిల్లా జైలు నుంచి శనివారం విడుదల అయ్యారు. శుక్రవారం గుంటూరు కోర్టు ఆయనకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. దీంతో ఆయనను అధికారులు విడుదల చేశారు. సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ ఫోటోలు మార్ఫింగ్ చేసి దూషించిన కేసులో ఆయన్ను పోలీసులు అరెస్టు చేశారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఆయనపై కేసులు నమోదయ్యాయి. కాగా, కర్నూలు జిల్లా జైలు నుంచి పిటి వారెంట్‌పై గుంటూరు పోలీసులు తీసుకువచ్చి కోర్టులో హాజరు పర్చగా కోర్టు రిమాండ్ విధించడంతో గుంటూరు జైలులో ఉంచారు. జైలు నుంచి బయటకు వచ్చిన ఆయన్ను పలువురు వైసిపి నాయకులు పరామర్శించారు. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని మాజీ మంత్రి అంబటి రాంబాబు విమర్శించారు. టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత పోసానిపై 18 కేసులు పెట్టారని తెలిపారు.

మిరియాలు దళారుల పాలు

- కొనుగోలు చేయని జిసిసి
- సరైన ధర రాక గిరిజన రైతుల గగ్గోలు

ప్రజాశక్తి- పాడేరు టౌన్ (అల్లూరి జిల్లా)

మిరియాలు పండిస్తున్న గిరిజన రైతులవైపు ఈసారీ ప్రభుత్వం కన్నెత్తి చూడలేదు. జిసిసి, ఐటిడిఎ మార్కెటింగ్ సదుపాయం కల్పించలేదు. దీంతో, కష్టపడి పండిస్తున్న మిరియాల పంట దళారుల (ప్రైవేటు వ్యాపారుల) పాలవుతోంది. జాతీయ మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్నప్పటికీ మిరియాలను తక్కువ ధరకు అమ్ముకోవాల్సి రావడంతో గిరిజన రైతులు గగ్గోలు పెడుతున్నారు. ఆదివాసీ రైతుల వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. అల్లూరి జిల్లా పాడేరు ఏజెన్సీలోని ఆదివాసీ రైతులు కాఫీతోపాటుగా అంతర పంటగా మిరియాలను పండిస్తున్నారు. 2.58 లక్షల ఎకరాల కాఫీ తోటల్లో సుమారు 30 వేల ఎకరాల్లో మిరియాల పాదులున్నాయని అంచనా. ఒక ఎకరం కాఫీ తోటలోని మిరియాల దిగుబడి ద్వారా గిరిజన రైతులకు ఏడాదికి రూ.30 వేలు నుంచి రూ.40 వేలు వరకు ఆదాయం వస్తోంది. రైతులు ఏటా ఫిబ్రవరి ఆఖరి వారం నుంచి ఏప్రిల్ మొదటి వారం వరకు మిరియాల పంటను సేకరించి అమ్మకాలు చేస్తారు. కాఫీ పంట సేకరణ ముగియగానే మిరియాల సేకరణ ప్రారంభిస్తారు. ఈ ఏడాది దిగుబడులు ఆశాజనకంగా ఉన్నా.. దళారులు చెల్లిస్తున్న ధర నిరాశను మిగులుస్తోంది.

గిరిజన రైతుల నుంచి కిలో రూ.590కు కొనుగోలు

గిరిజనుల నుంచి ప్రైవేటు వ్యాపారులు మిరియాలను కిలో రూ.590 చొప్పున మాత్రమే కొనుగోలు చేస్తున్నారు. బహిరంగ మార్కెట్లో రూ.700పైగా ధర ఉంది. గిరిజన ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించాల్సిన జిసిసి, ఐటిడిఎ మిరియాల పంటకు మార్కెటింగ్ సదుపాయం కల్పించేందుకు ముందుకు రావడం లేదు.

సంతలో మిరియాలను కొనుగోలు చేస్తున్న దళారులు

దళారులే ధర నిర్ణయిస్తున్నారు : గిరిజన రైతులు

జిసిసి, ఐటిడిఎ మిరియాలకు సరైన ధర కల్పించి కొనుగోలు చేస్తే తమకు దళారుల బెడద తప్పుతుందని గిరిజన రైతులు 'ప్రజాశక్తి'కి తెలిపారు. జిసిసి కాఫీ గింజలను మాత్రమే కొనుగోలు చేస్తోందన్నారు. మిరియాల విషయంలో దళారులు ఎంత ధర నిర్ణయిస్తే అంతకే తాము అమ్ముకోవాల్సి వస్తోందని వాపోయారు. 'మిరియాలకు డిమాండ్ ఉండడంతో పంటను సాగు చేస్తున్నాం. మార్కెట్ ధరపై మాకు అవగాహన ఉండడం లేదు. ప్రశ్నించేవారికి, ధరపై అవగాహన ఉన్నవారికి ప్రైవేటు వ్యాపారులు కాసింత ధర ఎక్కువ ఇస్తున్నారు. అవగాహన లేనివారికి తక్కువ ధర చెల్లిస్తున్నారు' అని మిరియాల రైతు డిప్పల కొండబాబు వాపోయారు. 'మిరియాల అమ్మకం ద్వారా గతేడాది నాకు రూ.50 వేలు ఆదాయం వచ్చింది. ధరపై నాకు సరైన అవగాహన ఉంటే రూ.లక్ష వరకు వచ్చి ఉండేది' అని గుర్రగరువుకు చెందిన పాలికి చిన్నయ్య ఆవేదన వ్యక్తం చేశారు.

జిసిసి, ఐటిడిఎ కొనుగోలు చేయాలి

మిరియాల పంటను జిసిసి, ఐటిడిఎ కొనుగోలు చేయాలి. ఐటిడిఎ మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తే కాఫీ తరహాలో మిరియాల పంటకూ జాతీయ మార్కెట్ ధరలు లభించే అవకాశముంది. మిరియాల పంటను ప్రైవేటు వర్తకులకు విక్రయించుకుని నష్టపోతున్నాం. ప్రభుత్వం స్పందించి మార్కెట్ ధరకు అనుగుణంగా ధర కల్పించాలి.

- పాలికి లక్కు, మిరియాల రైతు, గుర్రగరువు, పాడేరు మండలం

నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు, రామకృష్ణానగర్ వాసులు

సెకీ విద్యుత్తు ఒప్పందం రద్దు చేయాలని ధర్నా

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

విద్యుత్ ట్రూఅప్ ఛార్జీలు రద్దు చేయాలని, అదానితో చేసుకున్న సెకీ విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో శనివారం విజయనగరంలోని రామకృష్ణానగర్‌లో నిరసన తెలిపారు. 33వ వార్డు ముచ్చువాణి చెరువు గట్టుపై విద్యుత్ బిల్లులు దహనం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రెడ్డి శంకరరావు మాట్లాడుతూ టిడిపి కూటమి ప్రభుత్వం ఎటువంటి విద్యుత్ ఛార్జీలూ పెంచబోమని చెబుతూనే ట్రూ అప్‌ఛార్జీల పేరుతో ఇప్పటికే రూ.17 వేల కోట్లు ప్రజలపై భారాలు వేసిందని తెలిపారు. మళ్లీ ఇప్పుడు సెకీ ఒప్పందం ప్రకారం విద్యుత్ భారాలు ప్రజలపై వేయడం దుర్మార్గమని, తక్షణమే సెకీ ఒప్పందాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే మరో విద్యుత్ ప్రజా పోరాటంగా మారుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వి.లక్ష్మి, జగదాంబ, ఆర్.ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో గృహాలను పరిశీలిస్తున్న మంత్రి నిమ్మల

జూన్ నెలాఖరుకు టిడ్కో ఇళ్లు అందజేత

- మంత్రి నిమ్మల రామానాయుడు

ప్రజాశక్తి - పాలకొల్లు (పశ్చిమగోదావరి)

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులోని టిడ్కో ఇళ్లను జూన్ నెలాఖరుకు లబ్ధిదారులకు అందజేసే విధంగా పనులు చేపడుతున్నామని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. పాలకొల్లులోని టిడ్కో ఇళ్ల పనులను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. 2014-19 కాలంలో టిడిపి ప్రభుత్వ హయాంలో 90 శాతం పూర్తయిన ఇళ్లను తర్వాత వచ్చిన వైసిపి ప్రభుత్వం మిగిలిన పది శాతం పనులు కూడా పూర్తి చేయలేదని విమర్శించారు. పైగా తాము నిర్మించిన ఇళ్లకు వైసిపి రంగులు వేసుకుందన్నారు. మంత్రి వెంట మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, నేతలు కోడి విజయభాస్కర్, బోనం చినబాబు, ఉన్నమట్ల కబర్ధి, పెచ్చెట్టి బాబు, శిడగం సురేంద్ర తదితరులు ఉన్నారు.

ఓ చేతికి సెలైన్.. మరో చేత్తో వినతుల స్వీకరణ

- ప్రజాదర్బార్‌లో

ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

ప్రజాశక్తి-మార్కాపురం (ప్రకాశం జిల్లా)

ఆరోగ్యం బాగోలేకున్నా...ప్రజల వినతులను స్వీకరించి వారి సమస్యలను పరిష్కారించాలని భావించిన మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఓ చేతికి సెలైన్ కట్టించుకోని.. మరో చేత్తో అర్జీలు స్వీకరించారు. మార్కాపురంలో శనివారం చేపట్టిన ప్రజదర్బార్‌లో ఈ ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. మార్కాపురంలోని జవహర్‌నగర్ కాలనీలోని తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ప్రజాదర్బార్ నిర్వహించారు. ముందుగానే ఈ కార్యక్రమం ఉందని తెలియడంతో ప్రజలు పెద్దఎత్తున అర్జీలు ఇచ్చేందుకు తరలివచ్చారు. అయితే ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి అకస్మాత్తుగా అనారోగ్య సమస్య వచ్చింది. ప్రజలు నిరాశకు గురి కాకూడదనే ఉద్దేశంతో ప్రజాదర్బార్‌లో ఓ వైపు వైద్యం చేయించుకుంటూ... మరోవైపు ప్రజల సమస్యలు పరిష్కరించే పనిలో నిమగ్నమయ్యారు. ప్రజలు నుంచి వచ్చిన అర్జీల్లో కొన్నింటికి అక్కడికక్కడే పరిష్కారం చూపారు. మిగతా వాటికి త్వరలోనే పరిష్కారం చూపిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రజాదర్బార్‌లో సుమారు 150 అర్జీలు వచ్చాయి.

చేతికి సెలైన్ క్యానులాతో ఎమ్మెల్యే కందుల

24 గంటల్లో రైతుల ఖాతాకు నగదు జమ

- మంత్రి నాదెండ్ల మనోహర్

ప్రజాశక్తి - తెనాలి (గుంటూరు జిల్లా)

రైతులకు 48 గంటలలో ధాన్యం నగదు జమ చేస్తామని చెప్పినప్పటికీ 24 గంటల్లోనే నగదు జమ చేశామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులకు సన్న బియ్యంతో భోజనం సమకూర్చనున్నామని, దీనికోసం మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నట్లు తెలిపారు. తెనాలిలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికీ ధాన్యం కొనుగోలు కొనసాగుతుందని, దాదాపు రూ.8,003 కోట్ల పైచిలుకు విలువైన 34,78,445 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేశామని చెప్పారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి గత ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.1674 కోట్లు బకాయిలను తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే చెల్లించిందన్నారు. ప్రస్తుతం నెల్లూరు జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు జరుగుతున్నాయని, 20 రోజుల్లోనే 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని కోరారు.

త్వరలో పంచాయతీ కార్యాలయాల్లో పోస్టాఫీసులు

- కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్ (పల్నాడు జిల్లా)

రాబోయే రెండు, మూడేళ్లలో గ్రామ పంచాయతీ కార్యాలయాల్లోకి పోస్టాఫీసులను మారుస్తామని కేంద్ర కమ్యూనికేషన్ గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వెల్లడించారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లిలోని ఆర్‌టిసి బస్టాండ్ సమీపంలో రూ.2.60 కోట్లతో ప్రధాన తపాలా కార్యాలయ భవనానికి మంత్రి శనివారం శంకుస్థాపన చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ... నిరక్షరాస్యులకు కూడా పోస్టల్ శాఖ ద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని, ఈ శాఖలో రెండు లక్షల మంది ఉద్యోగులున్నారని చెప్పారు. పోస్టల్ శాఖ ద్వారా ఏడాదికి రూ.13 వేల కోట్ల ఆదాయం వస్తుండగా రూ.38 వేల కోట్లుగా ఖర్చు ఉందని, ఇందులో ఎక్కువ భాగం ఉద్యోగుల జీతభత్యాలేనని చెప్పారు. ఆదాయం తగ్గుదలపై ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. పోస్టల్ శాఖలో సాంకేతిక అభివృద్ధి కోసం రూ.ఐదు వేల కోట్లు కేటాయించామని, దీని పర్యవేక్షణకు నిష్ణాతులైన సిటిఒ స్థాయి వైస్‌ప్రెసిడెంట్ లాంటి వారిని నియమించామని తెలిపారు.

గ్రామీణ ప్రాంతాల్లో 35 లక్షల కుటుంబాలకు పోస్టల్ పథకాలు అందించేందుకు త్వరలో సర్వే చేపడుతామని చెప్పారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ, ఆంధ్రప్రదేశ్ సర్కిల్ చీఫ్ పోస్ట్‌మాస్టర్ జనరల్ కె.ప్రకాష్, విజయవాడ రీజియన్ పోస్ట్‌మాస్టర్ జనరల్ డి యస్‌విఆర్ మూర్తి, నరసరావుపేట పోస్టల్ సూపరింటెండెంట్ పి.వెంకటస్వామి, సత్తెనపల్లి ఆర్‌డిఒ జి.రమకాంతరెడ్డి, టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న కేంద్ర సహాయ మంత్రి చంద్రశేఖర్

వచ్చే ఐదేళ్లలో స్టార్టప్‌లు రెట్టింపు

- 2030 నాటికి 2.4 లక్షలకు చేరొచ్చు
- లాంగ్‌హౌస్ రిపోర్ట్

న్యూఢిల్లీ : వచ్చే ఐదేళ్లలో భారత్‌లో స్టార్టప్‌ల సంఖ్య రెట్టింపు కావొచ్చని ఎగ్జిక్యూటివ్ సర్చ్ సంస్థ లాంగ్‌హౌస్ అంచనా వేసింది. 2030 నాటికి స్టార్టప్‌ల సంఖ్య 2.4 లక్షలకు చేరొచ్చని తెలిపింది. 2023లో స్టార్టప్‌ల సంఖ్య 1.2 లక్షలుగా ఉందని.. భారతదేశ స్టార్టప్ పర్యావరణ వ్యవస్థ వేగంగా విస్తరించేందుకు సిద్ధంగా ఉందని వెల్లడించింది. లాంగ్‌హౌస్ రిపోర్ట్ ప్రకారం.. స్టార్టప్‌ల పెరుగుదలతో యూనికార్న్‌లు లేదా 1 బిలియన్ డాలర్లు (రూ.8600 కోట్లు) విలువ కలిగిన సంస్థలు పెరగొచ్చు. 2030 చివరి నాటికి యూనికార్న్‌ల సంఖ్య 280కి చేరొచ్చు. ప్రస్తుతం వీటి సంఖ్య 120గా ఉంది. స్టార్టప్‌ల విస్తరణ ఉపాధిని భారీగా పెంచనుంది. స్టార్టప్‌లు కీలక రంగాలలో ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ కల్పనకు దోహదం చేయనున్నాయి.

ఐదు కోట్ల ఉద్యోగాలు..

వచ్చే 2030 నాటికి స్టార్టప్‌ల్లో మొత్తంగా ఐదు కోట్ల ఉద్యోగాలు సృష్టించబడే అవకాశాలున్నాయని లాంగ్‌హౌస్ నివేదిక తెలిపింది. వీటిలో 40 నుంచి 50 లక్షలు వైట్ కాలర్ ఉద్యోగాలు ఉండొచ్చు. మరో కోటి ఉద్యోగాలు గిగ్ ఎకానమీ నుండి వస్తాయి. పరిశ్రమలలో 3.5 కోట్ల నుంచి 4 కోట్ల పరోక్ష ఉద్యోగాలు ఉండొచ్చని అంచనా. "ఇప్పటికే ఉన్న స్టార్టప్‌ల్లో కంటే కొత్త సంస్థల్లోనే ఎక్కువ ఉద్యోగాల సృష్టి చోటు చేసుకోవచ్చు. దేశంలో ప్రస్తుతం 120 యూనికార్న్‌లుండగా.. 2030 నాటికి 280కి చేరొచ్చు. ముఖ్యంగా ఎఐ, సాస్, క్లీన్ టెక్, ఫిన్‌టెక్ రంగాల్లో ఎక్కువ ఉపాధి అవకాశాలు ఉండొచ్చు." అని లాంగ్‌హౌస్ సీనియర్ పార్ట్‌నర్ రోహిత్ శ్రీవాస్తవ పేర్కొన్నారు.

కలిసస్తోన్న అనుభవం..

2020 నుంచి 2024 మధ్య యునికార్న్ వ్యవస్థాపకులలో దాదాపు 40 శాతం మందికి 10 నుండి 15 సంవత్సరాల ముందు పని అనుభవం ఉంది. ఇది 2008 నుండి 2013 కాలంలో 26 శాతంగా ఉంది. యునికార్న్ వ్యవస్థాపకులలో 55 శాతం మంది తమ వెంచర్‌లను ప్రారంభించే ముందు ఏదో ఒక సంస్థలో నాయకత్వ పాత్రలను కలిగి ఉన్నారు. 20 సంవత్సరాలకు పైగా అనుభవం ఉన్న యునికార్న్ వ్యవస్థాపకుల వాటా ఇటీవలి సంవత్సరాలలో 30 శాతానికి చేరుకుంది. ఇది మరింత అనుభవ వ్యాపారవేత్తల వైపు మళ్లడాన్ని సూచిస్తుంది. కాగా.. ఇటీవల స్టార్టప్‌లకు తగ్గుతోన్న నిధుల నేపథ్యంలో ఆ సంస్థలు ఆర్థికంగా ఎలా మద్దతును అందుకోగలవో వేచి చూడాలి.

చేతబడి నెపంతో గిరిజనుడి హత్య

- పెట్రోల్ పోసి సజీవ దహనం

ప్రజాశక్తి - అరకులోయ రూరల్ (అల్లూరి జిల్లా)

చేతబడి నెపంతో ఓ గిరిజనుడిని దారుణంగా కర్రలు, రాళ్లతో కొట్టి, ఆపై పెట్రోల్ పోసి సజీవ దహనం చేసిన ఘటన అరకులోయ మండలం లోతేరు పంచాయతీ డుంబ్రిగుడ గ్రామంలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. మృతుని కుటుంబీకుల కథనం ప్రకారం.. అడారి దొంబు (55) చేతబడి చేస్తున్నాడంటూ అదే గ్రామానికి చెందిన వారు శుక్రవారం రాత్రి దాడి చేశారు. అనంతరం పెట్రోల్ పోసి నిప్పంటించారు. దీంతో అడారి దొంబు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ విషయాన్ని తెలుసుకుని అరకులోయ పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు. నలుగురు నిందితులు వారి ఎదుట లొంగిపోయారు.

లింగాపురంలో వ్యక్తి దారుణ హత్య

- వేట కొడవళ్లతో నరికి చంపిన వైనం

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్ (నంద్యాల)

నంద్యాల సుధాకర్ రెడ్డి (ఫైల్)

నంద్యాల జిల్లా బండి ఆత్మకూరు మండలం లింగాపురం గ్రామానికి చెందిన నంద్యాల సుధాకర్ రెడ్డి (52) దారుణ హత్యకు గురయ్యాడు. అదే గ్రామానికి చెందిన గుర్రాల రామస్వామి, అతని ఇద్దరు కుమారులు శివ, తిరుపాలుతో పాటు మరో ముగ్గురు కలిసి వేటకొడవళ్లతో దారుణంగా నరికి హత్య చేశారు. జిల్లా ఎఎస్‌పి మందాజావలి ఆల్ఫోన్స్ తెలిపిన వివరాల మేరకు... మండలంలోని జిసి పాలెం-నారాయణపురం గ్రామాల మధ్య ఉన్న పొలం చూసేందుకు శనివారం ఉదయం సుధాకర్‌రెడ్డి తన మోటార్ సైకిల్‌పై భార్యతో కలిసి వెళ్లారు. తిరిగి వచ్చే క్రమంలో జిసి పాలెం సమీపాన కొత్తచెరువు వద్ద అప్పటికే కాపుకాసిన గుర్రాల రామస్వామి, అతని ఇద్దరు కుమారులతో పాటు మరో ముగ్గురు వేట కొడవళ్లతో, గొడ్డళ్లతో సుధాకర్ రెడ్డిపై దాడి చేశారు. తీవ్రగాయాలతో సుధాకర్‌రెడ్డి అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. గతంలో వీరిరువురి మధ్య నెలకొన్న భూ వివాదం నేపథ్యంలో ఈ హత్య జరిగినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టామని ఎఎస్‌పి తెలిపారు.

సునీల్ ఫిర్యాదుతో ఐదుగురిపై కేసు నమోదు

ప్రజాశక్తి-పులివెందుల టౌన్

మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితుడు వై.సునీల్ యాదవ్ పులివెందుల పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఐదుగురిపై కేసు నమోదు చేశారు. ఇటీవల విడుదలైన 'హత్య' సినిమాలో తనను, తన తల్లిని కించపరిచే విధంగా సన్నివేశాలు చిత్రీకరించారని, ఆ సినిమా నిలుపుదల చేయాలని, తనకు ప్రాణహాని ఉందని ఈ నెల 19న వైఎస్‌ఆర్ కడప జిల్లా ఎస్‌పి ఇ.జి.అశోక్ కుమార్‌ను కలసి సునీల్ యాదవ్ ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే.

'హత్య' సినిమాలో ఉన్న సన్నివేశాలను ఉద్దేశపూర్వకంగా పులివెందుల వైసిపి నాయకులు, కార్యకర్తలు వాట్సాప్ గ్రూప్‌లలో వైరల్ చేస్తున్నారని పులివెందుల పోలీసులకు శనివారం మరోమారు సునీల్ యాదవ్ ఫిర్యాదు చేశారు. 'వైఎస్ అవినాష్ యూత్' గ్రూప్‌లో 'హత్య' సినిమాలోని సన్నివేశాలను వైసిపి కార్యకర్త పవన్‌కుమార్ పదే, పదే అన్ని వాట్సాప్ గ్రూపుల్లో వైరల్ చేస్తున్నారని సునీల్ యాదవ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పులివెందుల పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. పవన్‌కుమార్, కడప వైసిపి సోషల్ మీడియా వాట్సాప్ గ్రూప్‌పైన, హత్య సినిమా డైరెక్టర్, నిర్మాత, రచయితపై బిఎన్‌ఎస్ ఐటి యాక్ట్ 67 సెక్షన్ కింద పోలీసులు కేసు నమోదు చేశారు. వీరితో పాటు మరికొంత మందిపై కేసులు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. రాత్రి సమయాల్లో కొంతమంది వ్యక్తులు తన ఇంటి వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్నారని సునీల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం చోటుచేసుకున్న సంఘటనలను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి సునీల్‌కు మరింత రక్షణ కల్పించేందుకు పోలీసు అధికారులు చర్యలు తీసుకోనున్నారు. 'హత్య' సినిమాలోని సన్నివేశాలను వైరల్ చేసిన సంఘటనలతో కేసులు నమోదు కావడంతో పులివెందులలో సంచలనం రేకెత్తిస్తోంది.

పోలీసుల అదుపులో పవన్ కుమార్

పులివెందుల డిఎస్‌పి కార్యాలయంలో వైసిపి కార్యకర్త పవన్‌కుమార్‌ను డిఎస్‌పి మురళీనాయక్ విచారించారు. పోస్టులు పెట్టడం వెనక ఎవరి ప్రమేయం ఉందని పదేపదే పోలీసులు అడిగినట్లు తెలుస్తోంది. లేదు, తెలియదు అన్న సమాధానం తప్ప మరి ఏమి చెప్పలేదని సమాచారం. విచారణ నిమిత్తం కడప సైబర్ బ్రాంచ్‌కు పవన్‌ను తరలించినట్లు తెలుస్తోంది.

రూ.550 కోట్ల ఐపిఒకు ఎస్‌ఎస్‌ఎఫ్ ప్లాస్టిక్స్

ముంబయి : ఎస్‌ఎస్‌ఎఫ్ ప్లాస్టిక్స్ రూ.550 కోట్ల ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపిఒ) కోసం సెబీకి ముసాయిదా పత్రాలను దాఖలు చేసింది. ప్రతిపాదిత ఐపిఒ కింద రూ.300 కోట్లు విలువ చేసే షేర్లను తాజాగా జారీ చేయనుండగా, ప్రమోటర్లు, ప్రమోటర్ గ్రూప్ సంస్థలు రూ.250 కోట్ల విలువ చేసే షేర్లను ఆఫర్ ఫర్ సేల్ (ఒఎఫ్ఎస్) మార్గంలో విక్రయించనున్నాయి. ప్రస్తుతం ప్రమోటర్లు, ప్రమోటర్ గ్రూప్ సంస్థలకు కంపెనీలో 100 శాతం వాటాలు ఉన్నాయి. బాటిల్స్, కంటైనర్స్, ఇంజినీరింగ్ ప్లాస్టిక్ కాంపోనెంట్లు మొదలైన వాటి డిజైనింగ్ నుంచి డెలివరీ వరకు వివిధ ప్యాకేజింగ్ సొల్యూషన్స్‌ను ఎస్‌ఎస్‌ఎఫ్ ప్లాస్టిక్స్ అందిస్తోంది.

బంధన్ ఎఎంసి నుంచి 'వేదార్థ' వేదిక

న్యూఢిల్లీ : బంధన్ ఎఎంసి కొత్తగా ప్రత్యామ్నాయ పెట్టుబడి వేదిక 'వేదార్థ'ను ప్రారంభించింది. ఈ వేదికలో బంధన్ ఎఎంసిల ఎఐఎఫ్, పిఎంఎస్‌లోని ఈక్విటీ, స్థిర ఆదాయ పరిష్కారాల ఉత్పత్తులను పొందుపర్చుతున్నట్లు ఆ సంస్థ పేర్కొంది. దీనికి హెడ్‌గా మినాల్ సింగ్ వ్యవహారిస్తారని తెలిపింది.

1.5 లక్షల పైగా రూఫ్‌టాప్ సోలార్‌ల ఏర్పాటు

- టాటా పవర్ ఏర్పాటు

న్యూఢిల్లీ : ఇప్పటి వరకు తమ సంస్థ 1.5 లక్షల పైగా 1.5 లక్షల పైగా రూఫ్‌టాప్ సోలార్‌లను ఏర్పాటు చేసిందని టాటా పవర్ తెలిపింది. వీటి సామర్థ్యం 3గిగావాట్‌గా ఉందని.. దీంతో తాము నూతన మైలురాయిని చేరామని పేర్కొంది. 10 ఏళ్లుగా ఈ సేవల్లో ఉన్న తమ సంస్థ 700 పైగా నగరాలకు విస్తరించిందని వెల్లడించింది. 25 ఏళ్ల వారంటీ గల అత్యంత నాణ్యమైన మాడ్యూల్స్‌తో కస్టమర్లకు తోడ్పాటునందిస్తున్నామని తెలిపింది.

జొమాటో కొత్త పేరు ఎటర్నల్ లిమిటెడ్

న్యూఢిల్లీ : ప్రముఖ ఫుడ్ డెలివరీ సంస్థ జొమాటో తన పేరును 'ఎటర్నల్ లిమిటెడ్'గా మార్చే ప్రతిపాదనకు కార్పొరేట్ వ్యవహారాల శాఖ ఆమోదముద్ర వేసింది. ఇది మార్చి 20 నుంచి అమల్లోకి వస్తుందని ఆ కంపెనీ శనివారం వెల్లడించింది. అయితే తమ ఫుడ్ డెలివరీ వ్యాపార విభాగం మాత్రం జొమాటోగానే కొనసాగుతుందని తెలిపింది. కార్పొరేట్ సంస్థ పేరు, స్టాక్ పేరు మాత్రం ఎటర్నల్‌గా మారుతాయని పేర్కొంది. తన ప్రధానమైన జొమాటో, బ్లింకిట్, డిస్ట్రిక్ట్, హైపర్‌ప్యూర్ సంస్థలకు ఎటర్నర్ మాతృసంస్థగా ఉంటుందని వెల్లడించింది.

ట్విట్టర్ పాత లోగో పిట్ట వేలం

వాషింగ్టన్ : ఎలన్ మస్క్‌కు చెందిన దిగ్గజ సోషల్ మీడియా వేదిక ట్విటర్ (ప్రస్తుతం ఎక్స్) పాత లోగో బ్లూ బర్డ్‌ను వేలం వేశారు. దీన్ని ఆర్ఆర్ ఆక్షన్ వేలం వేయగా 35వేల డాలర్లకు (దాదాపు రూ.30లక్షలు)కు అమ్ముడుపోయింది. ట్విట్టర్‌ను 2022లో ఎలన్‌మస్క్ కొనుగోలు చేసిన తర్వాత ఆ సంస్థ పేరును, లోగోను ఎక్స్‌గా మార్చారు. ఒకప్పుడు శాన్‌ఫ్రాన్సిస్కోలోని హెడ్‌క్వార్టర్ వద్ద దర్శనమిచ్చిన 12 అడుగుల పొడుగు, 9 అడుగుల వెడల్పు, 254 కిలోల బ్లూ బర్డ్ గుర్తు దాదాపు రూ.30 లక్షలకు వేలంలో విక్రయించినట్లు ఆర్ఆర్ ఆక్షన్ తెలిపింది. కాగా.. దీన్ని ఎవరు దక్కించుకున్న విషయాన్ని ఆ సంస్థ వెల్లడించలేదు.

సామ్‌సంగ్ నుంచి ఎఐ గెలాక్సీ బుక్5 సిరీస్

న్యూఢిల్లీ : ప్రముఖ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల కంపెనీ సామ్‌సంగ్ కొత్తగా గెలాక్సీ బుక్5 సిరీస్‌ను విడుదల చేసినట్లు ప్రకటించింది. అత్యాధునిక పనితీరు, ఎఐ ఫీచర్లతో వీటిని రూపొందించినట్లు పేర్కొంది. ఇంటెల్ కోర్ అల్ట్రాతో లభించే వీటి ప్రారంభ ధరను రూ.1,14,900గా నిర్ణయించినట్లు వెల్లడించింది. ఇంతక్రితం గెలాక్సీ బుక్4 సిరీస్ మోడల్‌తో పోల్చితే రూ.15వేలు తక్కువని తెలిపింది.

సంపాదకీయం

భయం నుంచే కోపం!

కోపం, క్రోధం, ఆగ్రహం... భయం-అన్నీ ఒక్కటే. కోపం తాటాకు మంటలా క్షణికం అయితే, క్రోధం చింతనిప్పులా తీవ్రతరం... దీర్ఘకాలికం అని చెబుతారు. మనిషన్న తర్వాత కోపం సహజం. కానీ, అది క్రోధంగా మారకూడదు. ఈ క్రోధం ఎదుటివారిని ఎంతవరకూ కాలుస్తుందో తెలియదు కానీ, తనను మాత్రం తక్షణం కాలుస్తుంది. విచక్షణ కోల్పోయేలా చేస్తుంది. ఓ సింహం తన కంటబడిన కోతిని వెంటాడుతుంది. అది ప్రాణ భీతితో ఎత్తైన చెట్టు ఎక్కింది. కోతి తప్పించుకుందన్న అక్కసు, ఆక్రోశంతో ఊగిపోయిన సింహం...పట్టలేని క్రోధంతో ఆ చెట్టును కూల్చేస్తుంది. అది కాస్తా తనమీదే పడటంతో... ఆ చెట్టుకింద పడి సింహం చచ్చిపోతుంది. అందుకే 'తన కోపమే తన శత్రువు' అంటారు. 'విచక్షణా జ్యోతి...కోపమనే సుడిగాలికి కొండెక్కుతుంది' అన్న అమెరికన్ తత్వవేత్త రాబర్ట్ ఇంగర్ సాల్ మాట అక్షర సత్యం. ఎర్రగా కాలిన నిప్పు కణికలను ఎవరిపైనైనా విసరాలనుకుంటే...ముందు మన చెయ్యి కాలుతుందన్న విషయం మర్చిపోకూడదు. కోపం భయం మధ్య సంబంధం చాలా సంక్లిష్టమైనది...సహజమైనది. అది లింగవివక్షనూ వదిలిపెట్టలేదు. తత్వవేత్త మార్తా నస్బామ్ 'యాంగర్ అండ్ ఫర్గివ్‌నెస్'లో రాసినట్లుగా... 'మగ' అనే లేబుల్ వేయబడిన శిశువు ఏడుపు సాధారణంగా కోపంగా వున్నట్లు అర్థం చేసుకుంటారు. కానీ ఏడుస్తున్న ఆడపిల్ల 'భయం'తో ఏడుస్తున్నట్లుగా పరిగణించబడుతుంది. ఇక్కడ ఏడుస్తున్న చర్య ఒక్కటే. వివరణ మాత్రం లింగపరమైనది. కోపంగా వున్న స్త్రీ ఉన్మాదంగా వుంటుంది. ఆమెలో ఏదో తప్పు వుంది. అదే కోపంగా వున్న పురుషుడు వీరుడు. ఈ వివక్ష సమాజ దృక్కోణంలోనే కాదు, కోపం వ్యక్తీకరణలోనూ వేళ్లూనుకుంది.

కోపం, పగ, ద్వేషం...వంటి వాటిని బలమైన అంశాలుగా సినిమాల్లో, కథలు, పురాణాల్లో చూస్తాం. అన్యాయాన్ని సరిచేయడం, న్యాయాన్ని పరిరక్షించడం ఒక భాగం. అయితే, పగ తీర్చుకోవడం అనేది ధైర్యానికి సూచిక అనుకుంటారుగానీ, వాస్తవానికది భయానికి ప్రతీక. తన సోదరికి జరిగిన అవమానానికి ప్రతీకారం తీర్చుకోవాలన్న రావణుడి ప్రయత్నం లంక నాశనానికి కారణమైంది. 'ప్రతి మనిషిలోనూ 160 రకాల భయాలుంటాయి' అంటాడు మనస్తత్వ శాస్త్ర పితామహుడు సిగ్మండ్ ఫ్రాయిడ్. ఏదోక విషయంలో అతిగా భయపడేవాళ్లే ఎక్కువ కోప్పడతారన్నది నిరూపితమైన అంశం. ఔరంగజేబు అప్పుడెప్పుడో ఏదో చేశాడని, ఇప్పుడు పగ తీర్చుకోవాలనుకోవడం, ఆతని సమాధి తవ్వేయాలనుకోవడం అంటే... భయం వల్ల కాక మరేమిటి? దేశ జనాభాలో మైనారిటీగా వున్న ముస్లిం, మైనారిటీల పట్ల అంత భయం ఎందుకు? చేతగానితనాన్ని, అసమర్థతని కప్పిపుచ్చుకోడానికి ప్రజల దృష్టి మళ్లించడానికి భయంతో చేస్తున్న ఎదురుదాడి తప్ప మరోటి కాదు.

నెల్సన్ మండేలా తన జీవితమంతా నిర్బంధంలోనే గడిపారు. ఆయన బయటికి వచ్చిన తర్వాత దీనికి కారణమైన వారిపై తప్పుడు కేసులు పెట్టి, పగ తీర్చుకునే ప్రయత్నం చేయలేదు. దానికి ప్రత్యామ్నాయంగా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడం, దాని బలోపేతం చేయడంపై దృష్టి పెట్టారు. అందువల్లే ఆయన ప్రపంచ ప్రఖ్యాతి పొందారు. నోబెల్ శాంతి పురస్కారం అందుకున్నారు. గాంధీ హిందూ మతానికి ఏదో ద్రోహం చేశాడన్న పేరుతో గాడ్సే ఆయన్ని కాల్చి చంపాడు. నిజానికి మత ఘర్షణల చిచ్చు నుంచి భారతదేశాన్ని కాపాడినందుకు ఆయనంటే వాళ్లకి భయం. కోపం, పగ, ద్వేషం నుంచి మానవత్వ విలువలు పెరగవు. కోపం మానవత్వాన్ని హరిస్తుంది. విచక్షణ మందగిస్తుంది. అప్పుడిక మనిషి పశుప్రాయుడే. ఇదొక ఆటవిక లక్షణం మాత్రమే. ఈ తరహా జంతు లక్షణాలను గొప్పగా చిత్రీకరించుకొని సినిమాల్లోనే కాకుండా జీవితంలో కూడా ఆ కోపం ప్రదర్శించకపోతే నువ్వేదో చేతగాని వాడనుకుంటారేమోనన్న భయం. కోపం యొక్క గుండె తరచుగా ప్రతీకారాన్ని కోరుకుంటుంది' అంటారు నస్బామ్. ఈ మానవ బలహీనతను తమ రాజకీయ ప్రయోజనాలకు రెచ్చగొట్టి వాడుకోజూసే వారిలో మానవత్వం వుంటుందా? వారిని నాగరికులుగా పరిగణించగలమా?

మహనీయుల మాట

మనిషిని మనిషీ, దేశాన్ని ఇంకో దేశం దోచే విధానం అంతం కావాలి. సామ్రాజ్యవాదం పేర చలాయిస్తున్న పెత్తనాన్ని అంతం చేయనిదే.... మానవ జాతి అనుభవిస్తున్న బాధలు, దోపిడీ నివారించబడవు. దాన్ని అంతం చేయకుండా యుద్ధాలు వద్దనీ శాంతి కావాలనీ చెప్పే కబుర్లు ఒట్టి నయవంచనే.

- షహీద్ భగత్‌సింగ్

జననం : 28.9.1907
మరణం : 23.3.1931

అవాస్తవ వివాదం-ఓట్ల రాజకీయం

ప్రస్తుతం

> **సంఘపరివార్ మొదటి నుంచి ఔరంగజేబ్‌ను తమ మత రాజకీయాలకు ఇంధనంగా వాడుకుంటున్నది. ఈ దేశం రాముడిదే గానీ ఔరంగజేబ్‌ది కాదు అని మాజీ కేంద్రమంత్రి రవిశంకర్ ప్రసాద్ వంటి వారు ప్రకటించారు. అసలు లౌకిక వాదులందరూ 'ఔరంగజేబ్ కే ఔలాద్' (సంతతి) అనేది వారికి బాగా అలవాటైన, ఇష్టమైన దూషణ. విద్వేష రాజకీయాలకు ఎప్పుడూ ఒక బొమ్మ కావాలి. ఒక కథనం కావాలి. టిప్పు సుల్తాన్ నుంచి బాబర్, ఔరంగజేబ్‌ల వరకూ ఆగర్భ శత్రువులుగా చిత్రించడం హిందుత్వ రాజకీయాస్త్రం మాత్రమే. దానికి చరిత్రలో కచ్చితమైన ఆధారాలేమీ లేవు. మతవాదులు చెబుతున్నట్టు భారత దేశంలో ముస్లిం లేదా ఇస్లాం చరిత్ర అంతా ఒకటి కాదు. ఆఫ్ఘన్, టర్క్, పర్షియా పాయలుంటాయి. ఇస్లామిక్ చరిత్ర అంటూ ఏక ఖండంగా ఏమీ వుండదు. వున్నది కూడా భారతీయ సంప్రదాయ పద్ధతి మేళవించబడి వుంటుంది.**

తెలకపల్లి రవి

ఛత్రపతి శంభాజీ నగర్ జిల్లాగా పేరు మారిన ఔరంగాబాద్ నుంచి ప్రసిద్ధమైన ఎల్లోరా గుహలకు వెళ్లే దారి మధ్యలో కాస్త సమయం వెచ్చిస్తే కనిపిస్తుంది ఖుల్దాబాద్. పిల్లల బొమ్మల దుకాణాలను దాటుకుని నడిస్తే సూఫీ సాధువు సయ్యద్ జియానుద్దీన్ షేర్జీ దర్గా. ఆ దర్గాలో వుంటుంది 17వ శతాబ్దంలో భారతీయులను పాలించిన చక్రవర్తి ఔరంగజేబ్ సమాధి. హంగామా ఏమీ వుండదు. తండ్రి షాజహాన్ తన అందాల ప్రేమిక జ్ఞాపకార్థం మనోహరమైన తాజ్‌మహల్ నిర్మించాడు గానీ ఔరంగజేబ్ తన సమాధి చాలా సాదాసీదాగా ఆకాశానికి తెరచి వుండేలా కట్టించాలని కోరుకున్నాడట. కాస్త మట్టి తడిపి ఒక మొక్క నాటమన్నాడు. ఆ తర్వాత కాలంలో లార్డ్ కర్జన్ అక్కడ పాలరాయి వేయించి జాలీ పెట్టించాడు. ఇప్పుడు అక్కడ బారికేడ్లు పెట్టి పహారా పెంచారు. యాత్రికులు వచ్చి చూడటం, పూలను వుంచడం జరుగుతూనే వుంది. శివాజీ కుమారుడైన శంభాజీ రాజా వంశ వారసుడుగా చెప్పుకునే బిజెపి ఎం.పి ఉదయన్ రాజే భోంస్లే ఇప్పుడు సమాధిని ధ్వంసం చేయాలంటున్నాడు గాని నిజానికి ఏముందని ధ్వంసం చేస్తారని చార్మీ హరికిషన్ టైమ్స్ ఆఫ్ ఇండియాలో ప్రశ్నించారు. మోడీ మూడోసారి పాలనలో ఈ దేశ ప్రజలకు నాగపూర్‌లో హింసాకాండ ఆశ్చర్యంగా అనిపించకపోవచ్చు. రకరకాల రాజకీయ నేతలూ వ్యాఖ్యాతలు ఇలాంటివి చర్చ చేయడం బిజెపికే లాభమని సిద్ధాంతం చెప్పొచ్చు. గాంధీ హత్యపై పాఠం ఇప్పుడేం అవసరమని విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఇటీవల లోక్‌సభలోనే చెప్పారు. కానీ నాలుగు వందల ఏళ్లనాటి ఔరంగజేబ్‌పై మాత్రం ఉద్రేకాలు పెంచుకోవాలి మరి!

నాగపూర్ కేంద్రంగానే!

కర్ఫ్యూ దాకా వెళ్లిన నాగపూర్‌లో మళ్లీ పరిస్థితి అదుపులోకి వచ్చింది. ఔరంగజేబ్‌కు ఇప్పుడు ప్రాధాన్యత లేదు అని ఆరెస్సెస్ నాయకులొకరు బెంగళూరులో చేసిన వ్యాఖ్యను మీడియా ప్రముఖంగా ఇచ్చింది. అంటే తగు సమయంలో తీసుకుందామని ఆయన మాటల సంకేతం. 'చావా' సినిమా భావోద్వేగాలు రగిలించడంతో ప్రజలు ఔరంగజేబ్‌పై రెచ్చిపోయారని ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ శాసనసభలో సూటిగానే చెప్పేశారు. ఫడ్నవిస్ నాగపూర్ పశ్చిమ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీది నాగపూర్ లోక్‌సభ నియోజక వర్గమే. ప్రస్తుతం అల్లర్లు చెలరేగిన చోటు ఆరెస్సెస్ జాతీయ కేంద్ర కార్యాలయమైన హెగ్డేవార్ భవన్‌కు దగ్గర్లోనే వుంటుంది. "శంభాజీ మహారాజ్‌ను ఔరంగజేబ్ హింసించిన తీరును ఆ చిత్రం చాలా వివరంగా దృశ్యీకరించడం ప్రజాగ్రహాన్ని రగిలించిందని" ముఖ్యమంత్రి పేర్కొన్నారు. దీని వెనక లోతైన పథకం వున్నట్టు కనిపిస్తుంది. ప్రజలు శాంతిభద్రతలను తమ చేతుల్లోకి తీసుకోకూడదు' అని ప్రకటించారు. సమతుల్యత లేకుండా ఒక వర్గాన్ని రెచ్చగొట్టడమే ధ్యేయంగా కాశ్మీర్ ఫైల్స్, కేరళ ఫైల్స్, రజాకార్ వంటి చిత్రాలు పనిగట్టుకుని నెత్తినెత్తుకున్నదెవరు? మొత్తం మంత్రి వర్గం కట్టగట్టుకుని వెళ్లి 'చావా' సినిమాను చూసి విపరీతమైన ప్రచారం కల్పించింది. రూ.500 కోట్లు వసూలు చేసిన ఈ సినిమా ఎంతగా జనాన్ని ఉద్రేకపరచిందంటే గుర్రంపై ఒక వ్యక్తి హరహర మహదేవ్ అని అరుస్తూ థియేటర్‌లోకి దూసుకుపోయిన వీడియో వైరల్‌గా ప్రచారమైంది. ప్రేక్షకులు చాలా థియేటర్లలో రకరకాలైన విధ్వంసక చర్యలకు పాల్పడిన వార్తలు మహారాష్ట్ర మీడియలో ప్రసారమైనాయి. ప్రతి మరాఠీ వ్యక్తి ఈ కథ తెలుసుకోవాలి గనక తన పదేళ్ల కుమారుడిని ప్రత్యేకంగా తీసుకొచ్చినట్టు ఆ జిల్లాలోని ఒక డ్రైవర్ మీడియా వాళ్లతో చెప్పాడు.

ఈ డ్రైవర్ చెప్పింది బాగానే వుంది గానీ ఏది గతం? ఏది ప్రస్తుతం? ప్రఖ్యాత చరిత్రకారిణి రొమిలా థాపర్ తాను రాసిన 750 పుటల గ్రంథానికి 'మన ముందున్న గతం' (ద పాస్ట్ బిఫోర్ అజ్) అని పేరు పెట్టారు. ముందున్న అనే పదానికి ఇక్కడ రెండు అర్థాలు తీసుకోవాలి. గడచిపోయిన అనీ, ఇప్పుడు ముందుకు తెస్తున్న అని. గతాన్ని ఎలా చూస్తాము, అందులోంచి ఏది తీసుకుని ఎలా చెబుతామన్నది ప్రస్తుత పాలక వర్గాల ప్రయోజనాలపై ఆధారపడి వుంటుంది. ఔరంగజేబ్ క్రూర పాలకుడేగాక దేవాలయాలకు నిధులిచ్చినట్టు కూడా చరిత్ర ఆధారాలు చెబుతున్నాయనీ, ఈ చిత్రంలో ఔరంగజేబ్‌ను పాక్షికంగా చిత్రించారనీ విమర్శించినందుకు సమాజ్‌వాది పార్టీ ఎంఎల్ఎ అబూ అజ్మీపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఔరంగజేబ్‌కు అనుకూలంగా మాట్లాడేవారెవరినీ సహించేది లేదని ముఖ్యమంత్రి, ఇతర మంత్రులు సభలో ప్రకటించారు. అతని సమాధిని తొలగించాలని భోంస్లే చేస్తున్న వాదనలోని సెంటిమెంటుతో తామూ ఏకీభవిస్తామని కూడా ఫడ్నవిస్ చెప్పేశారు. కాకపోతే ఆ సమాధి పురావస్తు శాఖ (ఎఎస్ఐ) అధీనంలో వుంది గనక చట్ట ప్రకారమే వ్యవహరించాల్సి వుంటుందని సన్నాయి నొక్కులు నొక్కారు.

> **నిజానికి బిజెపి మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలోనే ఔరంగజేబ్‌ను రంగంలోకి తెచ్చింది. కానీ విజయం సాధించిన తరవాత దానికి సమస్యలు మరింత తీవ్రంగా ఎదురవుతున్నాయి. మహారాష్ట్రలో ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాలలో రైతుల ఆత్మహత్యలు, తీవ్ర ఆర్థిక సమస్యల నుంచి దృష్టి మరలించడం కోసం పాలక కూటమి కావాలనే ఈ వందల ఏళ్లనాటి సమాధి వివాదాన్ని ప్రోత్సహించిందని హిందూ పత్రిక సంపాదకీయంలో స్పష్టంగా విమర్శించింది. అసెంబ్లీ ఎన్నికలలోనే బిజెపి నేతలు ఔరంగాబాద్‌ను ఎన్నికల సమస్యగా చేసి ఓట్లు పొందారని గుర్తు చేసింది.**

నష్టపోతున్నది ఎవరు?

ఈ అల్లర్ల సందర్భంగా పవిత్రమైన చద్దర్ తగలబెట్టిన ఘటనతో తమకేమీ సంబంధం లేదని విహెచ్‌పి ఖండిస్తున్నది. కానీ పోలీసులు మాత్రం తమ దగ్గర వీడియో పుటేజి వుందంటున్నారు. స్థానికులు కూడా చద్దర్ దగ్ధం చేయడం చూశామంటున్నారు. కానీ ఖురాన్ సూక్తులు గల చద్దర్ కాల్చేశారనడం నిజం కాదని ముఖ్యమంత్రి ప్రకటించారు. ఔరంగజేబ్ దిష్టిబొమ్మలు తగలబెట్టుకుంటే మాకేమీ అభ్యంతరం లేదు. ఖురాన్ సూక్తులతో కూడిన చద్దర్‌ను టార్గెట్ చేయడమే తప్పు అని స్థానిక ముస్లిం నాయకులు ఖండిస్తున్నారు. అదే వాస్తవానికి ఆ వర్గాలలో కూడా ఆగ్రహం పెరగడానికి కారణమైంది. ఖుల్దాబాద్‌లో మొదటి నుంచి అన్ని మతాల వారూ ఎలాంటి తేడాలు లేకుండా కలసి మెలసి జీవిస్తున్నారని చక్రవర్తి సమాధి సంరక్షణ చూసే నిస్సార్ అహ్మద్ మీడియాకు చెప్పారు. మత కలహాలు రగిలించేందుకు కొందరు దుండగులు ప్రయత్నించడం వల్లనే ఇదంతా జరుగుతున్నది. ఈ అల్లర్లలో ఎప్పుడూ పేదవాళ్లనూ ఉద్యోగాల్లేని యువకులను ముందుకు నెడుతుంటారు. చిచ్చు పెట్టేది ఒకరైతే గాయపడేవారు, నష్టపోయేవారు మాత్రం ఈ కుర్రాళ్లే అని ఆయన ఆవేదన చెందారు. పవిత్ర రంజాన్ మాసంలోనే ఇలా జరగడమే మరీ బాధ కలిగిస్తుందని వాపోయాడు. మొఘలుల చరిత్రను పూర్తిగా తుడిచేయాలని ఎవరైనా అనుకుంటే వారు భారత దేశ చరిత్రనే తిరగరాయవలసి వుంటుంది. అది చాలా ప్రమాదకరమైన పని అని కూడా వ్యాఖ్యానించారు. ఈ సామాన్యుడి మాటలటుంచి గొప్ప చరిత్రకారులను అడిగినా గతం గురించి నిరాధారమైన ద్వేషంతో ప్రజల మధ్య మతం మంటలు పెట్టడం సరికాదంటారు.

చరిత్రలో వున్నదేంటి?

సంఘపరివార్ మొదటి నుంచి ఔరంగజేబ్‌ను తమ మత రాజకీయాలకు ఇంధనంగా వాడుకుంటున్నది. ఈ దేశం రాముడిదే గానీ ఔరంగజేబ్‌ది కాదు అని మాజీ కేంద్రమంత్రి రవిశంకర్ ప్రసాద్ వంటి వారు ప్రకటించారు. అసలు లౌకిక వాదులందరూ 'ఔరంగజేబ్ కే ఔలాద్' (సంతతి) అనేది వారికి బాగా అలవాటైన, ఇష్టమైన దూషణ. విద్వేష రాజకీయాకు ఎప్పుడూ ఒక బొమ్మ కావాలి. ఒక కథనం కావాలి. టిప్పు సుల్తాన్ నుంచి బాబర్, ఔరంగజేబ్‌ల వరకూ ఆగర్భ శత్రువులుగా చిత్రించడం హిందుత్వ రాజకీయాస్త్రం మాత్రమే. దానికి చరిత్రలో కచ్చితమైన ఆధారాలేమీ లేవు. మతవాదులు చెబుతున్నట్టు భారత దేశంలో ముస్లిం లేదా ఇస్లాం చరిత్ర అంతా ఒకటి కాదు. ఆఫ్ఘన్, టర్క్, పర్షియా పాయలుంటాయి. ఇస్లామిక్ చరిత్ర అంటూ ఏక ఖండంగా ఏమీ వుండదు. వున్నది కూడా భారతీయ సంప్రదాయ పద్ధతి మేళవించబడి వుంటుంది.

13వ శతాబ్దంలో గియాజుద్దీన్ బాల్బన్ (1255-65) కాలానికి సంబంధించి డిల్లీలో బయిటపడిన ఒక హిందూ భక్తుడి శాసనం చూస్తే సుల్తాన్ బాల్బన్ పాలనలో విష్ణుమూర్తి హాయిగా పవళించాడని చెబుతున్నది. హర్యానాలో బయిటపడిన నారాయణ రాతి శాసనం మహ్మద్ బిన్ తుగ్లక్‌ను భూమండలం మీద పాలకులలో రత్నం లాంటి వాడని కీర్తిస్తున్నది. 1369 కాశ్మీర్ శాసనం ఒకటైతే రాజు షహాబుద్దీన్‌ను క్షత్రియ వారసుడుగా పాండవ గృహ నివాసిగా ప్రశంసిస్తున్నది. అసలు రాజులు ఎవరైనా దైవ నిర్ణయం ప్రకారమే పాలిస్తారని కూడా ఆనాటి అనేక గ్రంథాలు, శాసనాలు చెబుతున్నాయి. రాజుల మధ్య రాజ్యాల మధ్య యుద్ధాలు, రాజ్యం అణచివేత వున్నట్టే ముస్లింల పాలనలోనూ జరిగింది. కొందరిలో అది ఎక్కువగా వుండొచ్చు గానీ బ్రిటిష్ వారు హిందూ యుగం, ముస్లిం యుగం అని విభజించిన తర్వాతనే రెండు మతాల మధ్య విడిగా చూసే ధోరణి పెరిగింది. 1808లో మృత్యుంజయ విద్యాలంకార రాసిన 'రాజావళి' అక్బర్‌ను పొగుడుతూ-ఔరంగజేబ్ దేవాలయాలను నాశనం చేయడంతో పాటు పోషించడమూ జరిగిందని చెబుతుంది. కానీ 1878లో వచ్చిన భోళానాథ చక్రవర్తి భారతేశ్వర్ ఇతిహాసలో సుదీర్ఘమైన ముస్లిం పాలన వల్లనే హిందూ సమాజం పతనమై విలువలు క్షీణించిపోయిందని ఆ తర్వాత యవనులు (ఇంగ్లీషువారు) రాకతో పతనం మరీ తీవ్రమైందని రాస్తాడు. ఈ క్రమంలోనే వందేళ్ల కిందట ఆరెస్సెస్ పుట్టాక వారి మత రాజకీయాల కోసం ఔరంగజేబ్‌ను ప్రత్యేకంగా ఎంచుకున్నారు. ఆయన జిజియా పన్ను (జుట్టుపై) వేయడం గురించి చెబుతుంటారు. కానీ అధికారం చేపట్టాక ఇరవై ఏళ్ల తర్వాత ఆయన ఈ పన్ను విధించడం జరగలేదనీ మత ద్వేషమే కారణమైతే రెండు దశాబ్దాలు ఎందుకు నిరీక్షిస్తూ వుండిపోయాడని చరిత్రకారులు ప్రశ్నిస్తున్నారు. కొన్ని విషయాల్లో ఔరంగజేబు ఇతరుల కంటే మేలని కొందరు చెబుతున్నారు గానీ అదీ అవసరం లేని వాదనే, ఏదైనా గతమే.

ఎన్నికల నాటి పాచికే

నిజానికి బిజెపి మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలోనే ఔరంగజేబ్‌ను రంగంలోకి తెచ్చింది. కానీ విజయం సాధించిన తరవాత దానికి సమస్యలు మరింత తీవ్రంగా ఎదురవుతున్నాయి. మహారాష్ట్రలో ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాలలో రైతుల ఆత్మహత్యలు, తీవ్ర ఆర్థిక సమస్యల నుంచి దృష్టి మరలించడం కోసం పాలక కూటమి కావాలనే ఈ వందల ఏళ్లనాటి సమాధి వివాదాన్ని ప్రోత్సహించిందని హిందూ పత్రిక సంపాదకీయంలో స్పష్టంగా విమర్శించింది. అసెంబ్లీ ఎన్నికలలోనే బిజెపి నేతలు ఔరంగాబాద్‌ను ఎన్నికల సమస్యగా చేసి ఓట్లు పొందారని గుర్తు చేసింది. గుడి పడ్వా (సంవత్సరాది) తొలిరోజు ఉత్సవం కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మార్చి 30న నాగపూర్ వస్తున్నారు. అక్కడ తొలిసారి ఒక ప్రధాని హెగ్డేవార్, గోల్వార్కర్ స్మృతి మందిర్‌ను సందర్శించనున్నారు. ఈ ఘర్షణలు ఆయన రాకకు ఆహ్వానం పలకడానికేనా అని సందేహం కలుగుతుంది. రానున్న రెండేళ్లలో బీహార్, యుపి, గుజరాత్‌లతో సహా కీలక రాష్ట్రాల ఎన్నికలు జరగనున్నాయి. ఔరంగజేబ్ వారసులు ఇప్పుడు రిక్షాలు తొక్కుకు బతుకుతున్నారని యు.పి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ లోక్‌సభ ఎన్నికల సమయంలోనే ఎగతాళి చేశారు. ఇక నేరుగా తమ శాసనసభ ఎన్నికలే వచ్చాక ఆయనలాంటి వారు మరెన్ని వివాదాలు ముందుకు తెస్తారో? చాలామంది దీన్ని మరో అయోధ్య వివాదంలా చూస్తున్నారంటే కారణమదే. త్వరలో రాబోయే ఎ.పి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సినిమా హరిహర వీరమల్లు కూడా ఔరంగజేబ్‌పై కాషాయ తరహా పోరాటమేనట! ★

భారతీయ విద్యార్థులు అమెరికాకు భారమా? బలమా?

విశ్లేషణ

ఎం.వి.ఎస్.శర్మ

> **గతేడాది అమెరికాలో ఉన్న విదేశీ విద్యార్థుల సంఖ్య 11,26,690. వీరంతా 200కు పైగా దేశాల నుండి వచ్చినవారు. వీరిలో 3,31,602 మంది భారతీయ విద్యార్థులే. అంటే నాలుగో వంతుకు పైబడి ఉన్నారు. మొత్తం విదేశీ విద్యార్థుల నుండి గతేడాది అమెరికా వసూలు చేసిన సొమ్ము 43.8 బిలియన్ల డాలర్లు (రూ.3,76,680 కోట్లు). ఇందులో భారతీయ విద్యార్థుల నుండి సుమారు లక్ష కోట్ల రూపాయలు వసూలు చేసి వుండాలి. అమెరికాలో సగటు వేతనం ఏడాదికి 48,000 డాలర్లు. ఒక విదేశీ విద్యార్థి సగటున చేస్తున్న ఖర్చు 40,000 డాలర్లు. అంటే భారతీయ విద్యార్థులు అమెరికాలో చదువుకోవడం అమెరికాకు భారం కాదు సరిగదా, ఆ దేశానికి చాలా లాభసాటి వ్యవహారం అన్నమాట. పైగా ఇంతమంది అక్కడ చదువుతున్నందువల్ల అమెరికాలో 3,78,000 ఉద్యోగాలు సృష్టించబడ్డాయని టైమ్స్ ఆఫ్ ఇండియా వ్యాఖ్యానించింది.**

అమెరికాలో ఉన్నత చదువులు చదవాలనుకోవడం చాలామంది భారతీయ విద్యార్థుల కల. విద్యార్థుల తల్లిదండ్రులకూ అది కలే. దానిని నిజం చేసుకోడానికి పిల్లల్ని చిన్నప్పటి నుంచీ ఖర్చుకు వెనుకాడకుండా ఖరీదైన స్కూళ్లలో చేర్పిస్తారు. వారి దృష్టి చదువు నుండి పక్కకు మళ్ళకుండా చూసుకుంటారు. అబ్బాయి లేదా అమ్మాయి అమెరికాలో చదవడానికి సీటు సంపాదించి, వీసా తెచ్చుకుని విమానం ఎక్కగానే హమ్మయ్య అని ఊపిరి పీల్చుకుంటారు.

మరి మన భారతీయ విద్యార్థుల పట్ల అమెరికన్ ప్రభుత్వ వైఖరి ఎలా ఉంది? ముఖ్యంగా ట్రంప్ రెండోసారి అధ్యక్షుడయ్యాక భారతీయులు, ఇతర ఆసియా దేశస్తులు అమెరికాకు గుదిబండగా తయారయ్యారంటూ ట్రంప్ ప్రకటిస్తున్నాడు. అమెరికాలో పనుల కోసం చట్టవిరుద్ధంగా ప్రవేశించినవారిని వెనక్కి పంపడం, అందునా, కాళ్ళకు, చేతులకు సంకెళ్ళు వేసి అత్యంత అవమానకరంగా వ్యవహరించడం, దాని పట్ల మోడీ ప్రభుత్వం నోరు మెదపలేని అశక్తతను ప్రదర్శించడం-ఇదంతా అందరికీ తెలిసినదే. అనుమతులు లేకుండా వెళ్ళారు గనుక వెనక్కి వారిని తిప్పి పంపవద్దని మనం అనలేం. కనీస మానవత్వ విలువల్ని అయినా పాటించలేదని, అంతర్జాతీయ మర్యాదలను గౌరవించలేదని మాత్రం విమర్శించగలం.

కాని అన్ని అనుమతులతో అక్కడికి చదువు కోసం, రిసెర్చి కోసం వెళ్ళిన విద్యార్థుల విషయంలో సైతం ట్రంప్ ప్రభుత్వం చాలా దుర్మార్గంగా, వివక్షాపూరితంగా ప్రవర్తిస్తోంది. కొలంబియా యూనివర్సిటీలో రిసెర్చి కోసం చేరిన రంజని శ్రీనివాసన్ అమెరికన్ అధికారుల నిర్బంధాన్ని తప్పించుకుని కెనడాకు పారిపోవలసిన పరిస్థితి ఎందుకొచ్చింది? ఆమె చేసిన నేరం ఏమిటి? అమెరికన్ చట్టాలను వేటిని ఆమె ఉల్లంఘించింది? కేవలం పాలస్తీనా అనుకూల నిరసన ప్రదర్శనలను బలపరచడమే రంజని చేసిన నేరం. అదేమీ చట్ట విరుద్ధం కాదే? కాని అమెరికన్ ప్రభుత్వం ఆమె వీసాను రద్దు చేసి నిర్బంధించి వెనక్కి పంపాలని నిర్ణయించింది.

రెండు రోజులు గడిచాయో లేదో బాదర్‌ఖాన్ సూరి అనే మరొక భారతీయ విద్యార్థి హమాస్‌కు అనుకూలంగా ప్రచారం చేస్తున్నాడంటూ నిర్బంధించారు. అతడికి ఏ నేర చరిత్రా లేదు. ఫలానా నేరం చేశాడన్న ఆరోపణ కూడా ఏదీ లేదు. కాని నిర్బంధించారు. బహుశా అతడి భార్య పాలస్తీనా పౌరురాలు కావడమే కారణం అయివుండొచ్చునని కొన్ని పత్రికలు వ్యాఖ్యానించాయి. అంటే అమెరికా వెళ్ళి అక్కడ ఇతర దేశాల నుండి వచ్చినవారిలో ఎవరినైనా జీవిత భాగస్వామిగా చేసుకోవడం కూడా నేరమేనా? పాలస్తీనా దేశాన్ని నాశనం చేయడానికి ఇజ్రాయిల్‌కి సహాయం చేయడమేగాక, అన్ని సందర్భాలలోనూ ఇజ్రాయిల్ చేస్తున్న దారుణమైన నేరాలను సమర్థించడమే గాక ఇప్పుడు ప్రపంచంలో ఎక్కడ ఉన్నా పాలస్తీనా దేశస్తులైతే వారు నేరస్తులన్న భావనతో వ్యవహరించడం, వారిని పెళ్ళాడినవారు కూడా నేరస్తులేనని పరిగణించడం ఎంత ఘోరం!

ఇదేదో ట్రంప్ ఒక్కరికే పట్టుకున్న మానసిక జాడ్యం కాదు. అమెరికన్ పాలకులందరికీ ప్రకోపిస్తున్న వికారం. చేజారిపోతున్న ప్రపంచాధిపత్యాన్ని ఎలాగైనా నిలబెట్టుకోవాలన్న యావ. ఏక ధృవ ప్రపంచం అంటూ అమెరికా చెలాయించిన దాదాగిరికి కాలం చెల్లిపోతోంది. డాలర్ ఆధిపత్యం తీవ్ర సవాళ్ళను ఎదుర్కొంటోంది. అత్యధిక రుణగ్రస్త దేశంగా అమెరికా మిగిలిపోయే ప్రమాదం దాపురించింది. ఈ దశలో తమ ఓటర్లకు ఏదో విధంగా భరోసా కల్పించడానికి ట్రంప్ 'అమెరికాను మళ్ళీ గొప్ప రాజ్యంగా చేద్దాం' అన్న నినాదాన్ని ఇచ్చాడు. ఆ నినాదమే అమెరికా ఆధిపత్యం చేజారిపోతోందని ఒప్పుకుంటోంది. అయితే ఇక్కడ చూడాల్సింది దాని వెనుక అమెరికన్ పాలకులకు పట్టుకున్న భయాన్ని. ఆ భయాన్ని కప్పిపుచ్చుడానికి ఎవరు తేరగా దొరికితే వారిని బలిపశువుల్ని చేసి అమెరికన్ పౌరుల ముందు తమ బింకాన్ని ప్రదర్శిస్తున్నారు. అమెరికా ఆంతరంగిక భద్రతా కార్యదర్శి (అంటే మన హోం మంత్రి పదవి లాంటిది), "అమెరికాకు వీసా పొందడం, ఇక్కడ చదువుకోవడం, ఇక్కడ జీవించడం ఒక గొప్ప ప్రత్యేక సదుపాయం" అంటూ 'ఎక్స్'లో పోస్టు పెట్టాడు.

మన దేశంలో కూడా చాలా మందికి ఇటువంటి అభిప్రాయమే ఉన్నట్టుంది. అక్కడ చదువుకోడానికి అనుమతి లభించడం అంటే మనకి ఏదో పెద్ద ఉపకారం జరిగినట్టు భావిస్తున్నారు. కాని వాస్తవం వేరుగా ఉంది. గతేడాది అమెరికాలో ఉన్న విదేశీ విద్యార్థుల సంఖ్య 11,26,690. వీరంతా 200కు పైగా దేశాల నుండి వచ్చినవారు. వీరిలో 3,31,602 మంది భారతీయ విద్యార్థులే. అంటే నాలుగో వంతుకు పైబడి ఉన్నారు. మొత్తం విదేశీ విద్యార్థుల నుండి గతేడాది అమెరికా వసూలు చేసిన సొమ్ము 43.8 బిలియన్ల డాలర్లు (రూ.3,76,680 కోట్లు!). ఇందులో భారతీయ విద్యార్థుల నుండి సుమారు లక్ష కోట్ల రూపాయలు వసూలు చేసి వుండాలి. అమెరికాలో సగటు వేతనం ఏడాదికి 48,000 డాలర్లు. ఒక విదేశీ విద్యార్థి సగటున చేస్తున్న ఖర్చు 40,000 డాలర్లు. అంటే భారతీయ విద్యార్థులు అమెరికాలో చదువుకోవడం అమెరికాకు భారం కాదు సరిగదా, ఆ దేశానికి చాలా లాభసాటి వ్యవహారం అన్నమాట. పైగా ఇంతమంది అక్కడ చదువుతున్నందువల్ల అమెరికాలో 3,78,000 ఉద్యోగాలు సృష్టించబడ్డాయని టైమ్స్ ఆఫ్ ఇండియా వ్యాఖ్యానించింది.



అంతే కాదు. సైన్సు, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మెడిసిన్ కోర్సులు (స్టెమ్ కోర్సులు) చదివే విద్యార్థులు అమెరికాలో చాలా తక్కువ మంది ఉన్నారు. అందువలన అక్కడ ఈ రంగాలలో ఉద్యోగాలు చేయడానికి కూడా విదేశీ విద్యార్థులు అవసరమే. భారతీయ విద్యార్థులు చదువు ముగించుకుని అక్కడే స్థిరపడిన కారణంగానే సిలికాన్ వ్యాలీ వైభవాన్ని సాధించగలిగింది. ఇటువంటి ఉదాహరణలు చాలానే ఉన్నాయి. అంటే భారతీయ విద్యార్థులకు అమెరికా ప్రత్యేకంగా ఒరగబెట్టినది ఏమీ లేదు. మనవాళ్ళే అమెరికాకు ఎంతో ఉపయోగపడుతున్నారు. అటువంటప్పుడు మన మోడీ ప్రభుత్వం ఎంత బలంగా వ్యవహరించాలి? మన వాళ్ళకి అవమానాలు ఎదురౌతూంటే ఎంత గట్టిగా స్పందించాలి?

మానవ హక్కుల రక్షణకు, ప్రజాస్వామ్యానికి, స్వేచ్ఛకు ట్రంప్ ఎంత వ్యతిరేకమో, ఇక్కడ మోడీ కూడా అంతే వ్యతిరేకం. పాలస్తీనా విషయంలోనూ మోడీది ట్రంప్ బాటే. అందుకే అక్కడా, ఇక్కడా భారతీయుల్ని భయభ్రాంతుల్ని చేసి నోరెత్తకుండా ఉండేలా చూడాలని వారిద్దరూ భావిస్తున్నారు.

అమెరికా నుండి ఎన్నారైలు పంపే విదేశీ మారక ద్రవ్యం మోడీ ప్రభుత్వానికి కావాలి. కాని అక్కడ ఉంటున్న భారతీయుల హక్కులకు భంగం కలిగితే మాత్రం నోరు మెదపరు. అమెరికన్ ఏలికలకు అంతగా లొంగిపోయి మన దేశ ఆత్మగౌరవాన్ని తాకట్టు పెడుతున్న మోడీ ప్రభుత్వం మన రాష్ట్ర పాలకుల దృష్టిలో మాత్రం చాలా గొప్పది! ట్రంప్ ముందు మోడీ చేతులు జోడిస్తే, మోడీ ముందు మన రాష్ట్ర ప్రధాన నేతలందరూ మోకరిల్లుతారు.

ఇక ఇప్పుడు నోరు విప్పి బలంగా ప్రజాస్వామ్య విలువలను, దేశ ఆత్మగౌరవాన్ని కాపాడుకోడానికి నడుం బిగించాల్సింది సాధారణ ప్రజానీకమే. వారికి ఎప్పుడూ వామపక్షాలు, అభ్యుదయ వాదులు అండగా ఉంటారు. సో, మూవ్ ఆన్! ★

బూత్‌స్థాయి సమస్యలపై 31 వరకూ పార్టీలతో ఇసి భేటీ

న్యూఢిల్లీ : నాలుగు వేలకు పైగా ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారులు తమ తమ అసెంబ్లీ స్థానాల్లో పెండింగ్‌లో ఉన్న పోలింగ్ బూత్ స్థాయిలోని సమస్యలను పరిష్కరించడానికి అఖిల పక్ష సమావేశాలను ఈ నెల 31 వరకూ ఏర్పాటు చేస్తున్నారని భారత ఎన్నికల సంఘం శనివారం వెల్లడించింది. బూత్ స్థాయిలో సమస్యలను పరిష్కరించడానికి రాజకీయ పార్టీలతో బహుళ స్థాయిలో సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపింది. నాలుగు వేలకు పైగా ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారులతో పాటు 788 జిల్లా ఎన్నికల అధికారులు, 36 రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారులు కూడా జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో సమావేశాలను నిర్వహించాలని ఇసి ఆదేశించింది.

DOCUMENT LOST

Registered Document No.3175 /1957 related to Sy. No.14/7 admeasuring 0.45 A.C. Land site, Registered at S.R.O Avanigadda, Krishna Dt is lost at my house premises H.No.11-300, 11th ward, Nagayalanka. Same is reported to police station, Nagayalanka on **17.03.2025**. If found please Land over to Nagayalanka Police Station

MANDAVA INDIRA DEVI
18.03.2025
Nagayalanka

IN THE COURT OF THE ADDITIONAL SENIOR CIVIL JUDGE AT RAMANAGARA
O.S. No. 402/2024

BETWEEN: Sri. Kantharaj T.G, S/o. T.R. Govindappa, Aged about 47 years, Residing at No. 68/1, 10th Main, 5th Cross, Jnanajyothinagar, Malathehalli, Bengaluru-560056 ... **PLAINTIFF**

AND: Sri. C.H. Sandeep @ Chittajallu Sandeep, Aged about 40 years, S/o. Sri. Venkatesh Rao, @ Sai Venkateshwara Rao, R/at No. 20/110, Gandhinagar, Near Zilla parishad, Chilakalapudi (Rural), Krishna, Andhra Pradesh-561002. Also at No.100/42, 13th Main, 1st Floor, Opposite Urban Kala Studio, Muneshwara Block, Bengaluru-560085 ... **DEFENDANT**

Whereas, the above named Plaintiff has filed the above suit against you before this Hon'ble Court for specific performance of contract by virtue of sale agreement dated 12/08/2021 and other consequential reliefs in respect of schedule property mentioned below. Hence, you are hereby called upon to appear before this Hon'ble Court in person or through your advocate on **19-04-2025** at 11.00am failing which you will be placed exparte and the case will be determined in your absence.

SCHEDULE PROPERTY

All the piece and parcel of the site bearing No.62 and khatha No. 101/62, formed in Sy.No. 77/70m, measuring East to West 40 feet, North to South 30 feet, totally measuring 1200 sq.ft. situtated at Seshagirihalli Village, Machanayakanahalli Grama panchayathi, Bidadi Hobli, Ramanagara Taluk and District and bounded on: **East by :** Plot No. 69, **West by:** 30 feet Road, **North by :** Plot No. 61, **South by :** Plot No. 63

Given under my hand and seal of the Court on 21-03-2025.

By order of the court, Sheristedar, Civil Judge (Sr.Dvn) & CJM Court at Ramanagara.

Smt. LAKSHMI, Advocate
No. 1115/1, Triveni Main Road,
Yeshwanthpura, Bengaluru-560022.
Mobile: 9845938465

వైద్య మిత్రల మెడపై కత్తి

- బీమా కంపెనీలకు ఆరోగ్యశ్రీ అప్పగించే కుట్ర
- ఆరోగ్య మిత్రల సర్వీసుకు ఎసరు



ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

వైద్య మిత్రల మెడపై కూటమి ప్రభుత్వం కత్తి పెట్టింది. ఆరోగ్యశ్రీ పథకాన్ని బీమా పరిధిలోకి తీసుకొచ్చేందుకు రంగం సిద్ధం చేస్తోంది. తాజా విధానంతో సర్వీసుకు ఎసరు పెట్టేలా వ్యవహరిస్తోంది. గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆప్కాస్‌ను రద్దు చేసే దిశగా అడుగులు వేస్తోంది. ఏప్రిల్ నుంచి కొత్త విధానం అమలులోకి రానుందనే ప్రచారం జోరందుకుంది. దీంతో వైద్య మిత్రలలో ఆందోళన నెలకొంది. జిల్లాలో ఈ పథకం ద్వారా 90 ఆస్పత్రులలో రోగులకు సేవలందిస్తున్నాయి. వాటిలో ప్రభుత్వ ఆస్పత్రులు 36 కాగా, ప్రైవేట్ ఆస్పత్రులు 39, ఇహెచ్‌ఎస్ 15 ఆస్పత్రులు ఉన్నాయి. జిల్లా కో ఆర్డినేటర్ మినహా సుమారు 60 మంది వివిధ దశలలో సేవలందిస్తున్నారు. వీరిలో 60 శాతం మంది 15 ఏళ్లకు పైగా సేవలు అందిస్తున్నారు. వైద్య సేవకులను బీమా కంపెనీల చేతిలో పెడితే వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని సర్వీసు నష్టపోతామని వైద్య మిత్రలు వాపోతున్నారు. గత ప్రభుత్వంలో ఆరోగ్యశ్రీ విభాగంలో పని చేసిన ఉద్యోగులను ఆప్కాస్ (ఎపి కార్పొరేషన్ ఫర్ ఔట్ సోర్సింగ్ సర్వీసెస్) కిందకు చేర్చారు. వారికి సిఎఫ్ఎంఎస్ ఐడి ద్వారా ప్రతి నెలా 5వ తేదీ లోపు జీతాలు ఇచ్చారు. ఇఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కూడా కల్పించారు. సిఎఫ్ఎంఎస్ వేతనం తీసుకోవడంతో తమ ఉద్యోగాలకు భద్రత ఉంటుందన్న ఆశతో ఇన్నాళ్లుగా ఉద్యోగాలు చేసుకుంటు న్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత డాక్టర్ ఎన్‌టిఆర్ వైద్య సేవను ప్రైవేటు బీమా కంపెనీలకు అప్పగించే కుట్ర జరుగుతుండటంతో ఉద్యోగ భద్రతపై వైద్య మిత్రలు ఆందోళనకు గురవుతున్నారు. రోగు లు వైద్య శాలల్లో చేరినప్పటి నుంచి తిరిగి క్షేమంగా ఇంటికి చేరుకునే వరకూ వైద్య మిత్రలు పర్యవేక్షిస్తుంటారు. పేద రోగులకు అవసరమైన సమాచారాన్ని అందిస్తూ సేవలు అందిస్తుంటారు. వీరితో పాటు ఉద్యోగులు, జర్నలిస్టుల హెల్త్ కార్డులు, ఆరోగ్య రక్ష స్కీమ్‌కు సంబంధించి వివరాలు తెలియజేస్తుంటారు. ఇలా అన్ని విభాగాల్లో 15 ఏళ్లకు పైగా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు వయసు కూడా చాలా మందికి 50 ఏళ్లు దాటింది. ఆరోగ్యశ్రీ ప్రైవేటు చేతిల్లోకి వెళితే ఎవరిని ఉంచుతారో ఎవరిని తొలగిస్తారోననే ఆందోళన వ్యక్తమవుతోంది.

తమను కాంట్రాక్టు ఉద్యోగులుగా గుర్తించి, ఉద్యోగ భద్రత కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఫీల్డ్ సిబ్బందికి అంతర్గత ప్రమోషన్లు కల్పించాలని, ప్రభుత్వ ఉద్యోగాలకు వెయిటేజీ ఇవ్వాలని, చనిపోయిన సిబ్బందికి రూ.15 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, గ్రాట్యుటీ రూ.10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.

దశలవారీగా ఆందోళనలు

జిఒ నెం.28 రద్దు చేయాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ దశలవారీ ఆందోళనలు చేపడుతున్నాం. ఈ నెల 10, 17, 24 తేదీలలో సేవలు నిలిపివేసి జిల్లా కో ఆర్డినేటర్ కార్యాలయం ఎదుట శాంతి యుతంగా నిరసన చేపట్టనున్నాం. అనేక ఒడిదుడుకుల మధ్య ఏళ్ల తరబడి పని చేస్తున్నారు. ఆరోగ్య శ్రీ పథకాన్ని బీమా కంపెనీలలో చేరుస్తారని చెబుతున్నారు. ప్రభుత్వం వైద్య మిత్రలకు న్యాయం చేయాలి. జీత భత్యాలు పెంచాలి. జిఒ నెం.28ను రద్దు చేయాలి. కాంట్రాక్టులోకి తీసుకోవాలి.

- ఎం.శాంతి, ఎపి వైద్య మిత్ర ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు.

తాత్కాలిక వలసదారులపై ట్రంప్ కొరడా..

- 5 లక్షల మందికి హోదా రద్దు

మియామీ: అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వలసదారుల పట్ల దారుణంగా వ్యవహరిస్తున్నారు. తాజాగా దేశవ్యాప్తంగా ఉన్న ఐదు లక్షల మందికిపైగా తాత్కాలిక వలసదారులకు తాత్కాలిక తాత్కాలిక నివాసహోదాను రద్దు చేస్తున్నట్లు డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌లాండ్ సెక్యూరిటీ సంచలన ప్రకటన చేసింది. క్యూబా, హైతీ, నికరాగ్వా, వెనెజువెలా దేశాలకు చెందిన లక్షలాది మంది వలసదారులకు చట్టపరమైన రక్షణను రద్దు చేస్తున్నట్లు వెల్లడించింది. నెల రోజుల్లో వారిని దేశం నుంచి బహిష్కరించనున్నట్లు తెలిపింది. 2022 అక్టోబరు తర్వాత ఆ నాలుగు దేశాల నుంచి అమెరికాకు వలస వచ్చిన దాదాపు 5,32,000 మందికి ఈ ఉత్తర్వులు వర్తించనున్నాయి.మానవత పెరోల్ కార్యక్రమం కింద అమెరికాకు వచ్చిన వారిపై ఈ కొత్త విధానం ప్రభావం చూపనుంది. వీరంతా ఇతరుల ఆర్థిక సహకారంతో అమెరికాకు వచ్చారని, రెండేళ్ల పాటు యుఎస్‌లో నివసించడానికి, పని చేయడానికి తాత్కాలిక అనుమతులు పొందారని హోమ్‌లాండ్ సెక్యూరిటీ సెక్రటరీ క్రిస్టీ నోయెమ్ వెల్లడించారు. వీరు ఏప్రిల్ 24న లేదా ఫెడరల్ రిజిస్టర్‌లో నోటీసులు ప్రచురించిన 30 రోజుల తర్వాత అగ్రరాజ్యంలో ఉండేందుకు లభించిన లీగల్ స్టేటస్‌ను కోల్పోనున్నారని తెలిపారు.

మానవతా పెరోల్ అనేది అమెరికాలో సుదీర్ఘకాలంగా ఉన్న వెసులుబాటు. యుద్ధం లేదా రాజకీయ అస్థిరత ఉన్న దేశాల ప్రజలు అమెరికాకు వచ్చి తాత్కాలికంగా నివాసం ఉండేందుకు వీలుగా అధ్యక్షుడు ఈ లీగల్ స్టేటస్‌ను కల్పిస్తారు. గతేడాది అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో ట్రంప్ దీని గురించి పలుమార్లు ప్రస్తావించారు. అక్రమ వలసదారులను బహిష్కరించడంతో పాటు కొందరు వలసదారులకు ఉన్న చట్టబద్ధమైన మార్గాలను కూడా ముగిస్తామని అప్పట్లో తెలిపారు. అంతక్రితం ఉన్న నిబంధనల ప్రకారం.. ఇలా మానవతా పెరోల్ కింద అమెరికాకు వచ్చే వారు రెండేళ్ల పాటు చట్టబద్ధంగా దేశంలో ఉపాధి పొందొచ్చు. ఆ గడువు ముగిసిన తర్వాత మరింత ఎక్కువ కాలం ఉండేందుకు వీలుగా శరణార్థిగా లేదా వీసా కోసం దరఖాస్తు చేసుకునే సౌలభ్యం ఉండేది. ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ దరఖాస్తుల ప్రక్రియను నిలిపివేశారు. దీన్ని సవాల్ చేస్తూ పలు ఫెడరల్ కోర్టుల్లో పిటిషన్లు దాఖలయ్యాయి.

పబ్లిసిటీ కోసమే 'మేక్ ఇన్ ఇండియా' : ఖర్గే

న్యూఢిల్లీ : 'మేక్ ఇన్ ఇండియా' పథకం కేవలం పబ్లిసిటీ కోసమేనని మోడీ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. భారత్‌ని ప్రపంచ తయారీ కేంద్రంగా మారుస్తామన్న హామీ బిజెపి ఇప్పటికీ నెరవేర్చలేదని ఆయన ఆరోపించారు. '2014లో భారత్‌ని గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా తయారుచేస్తానని 10 హామీలిచ్చింది. వాటిల్లో బిజెపి ఏవీ నెరవేర్చలేదు. బిజెపి మేక్ ఇన్ ఇండియా అనే స్కీమ్‌ని డెలివరీ కంటే ప్రచారానికే ప్రాధాన్యతనిస్తుందనడానికి ఒక క్లాసిక్ ఉదాహరణ' అని ఖర్గే ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.

మోడీ హయాంలోనే భారత్ తయారీ రంగంలో ఉపాధి, తయారీ వాటా మరింత దిగజారిందని ఖర్గే విమర్శించారు. పిఎస్‌యులు అమ్ముడవుతున్నాయి. ఎంఎస్‌ఎంఇలు ఇబ్బందులెదుర్కొంటున్నాయి. అధికార యంత్రాంగంలో అడ్డంకులు నిత్యకృత్యంగా మారాయి. భారతీయ ఎంటర్‌ప్రెన్యూర్స్ విదేశాలకు వెళ్లి అక్కడ కంపెనీలు ఏర్పాటు చేస్తున్నారు. దీంతో ఎగుమతులు పతనమవుతున్నాయి అని ఖర్గే ఆరోపించారు. గుర్తించిన 14 ప్రభుత్వ రంగాల్ని ప్రయివేటీకరణ చేసిన తర్వాత 12 రంగాలు ముందుకు సాగడంలో విఫలమైన తర్వాత కూడా.. 1.97 లక్షల కోట్ల విలువైన పిఎల్ఐ (పోస్టల్ లైఫ్ ఇన్సురెన్స్)ని ప్రయివేటీకరణకే ప్రభుత్వం మొగ్గుచూపుతుందా? దీనికి సంబంధించి ఫేజ్ 1 ముగించిందా? గత 50 ఏళ్లలో లేనంతగా భారత్ ఎగుమతుల వాటా ఇప్పుడెందుకు కనిష్టస్థాయికి పడిపోయింది? అని ఖర్గే మోడీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన పలు మీడియా నివేదికలను కూడా పోస్టుకు జత చేశారు.

విమానాలు సమయానికి రావా?

- ఎయిర్ ఇండియాపై సుప్రియా సూలే అసహనం

న్యూఢిల్లీ : దేశీయ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా సేవలపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విమానంలో తనకు విరిగిపోయిన సీటును కేటాయించారంటూ కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ ఎయిర్ ఇండియాపై ఇటీవల ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఎన్‌సిపి (శరద్ పవార్) ఎంపీ సుప్రియా సూలే సైతం దేశీయ విమానయాన సంస్థపై తన అసహనం వ్యక్తం చేశారు. ఎయిర్ ఇండియా విమానాలు సమయానికి రావటంలేదని, గంటకు పైగా వేచి ఉండాల్సి వచ్చిందంటూ అసహనం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. "ఎయిర్ ఇండియా విమానాలు నిరంతరం ఆలస్యమవుతున్నాయి. ఇది ఏమాత్రమూ ఆమోదయోగ్యం కాదు. మేం ప్రీమియం ఛార్జీలు చెల్లిస్తాము.. అయినప్పటికీ విమానాలు సమయానికి రావు. ఆలస్యం కారణంగా పిల్లలు, సీనియర్ సిటిజన్స్, నిపుణులు ఇలా ఎంతో మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నేను ఎయిర్ ఇండియా సంస్థకు విమానంలో ప్రయాణించాను. దీని కోసం గంట 19 నిమిషాలు వేచి చూడాల్సి వచ్చింది. ఇలాంటి జాప్యాలు పునరావృతం కాకుండా ఆయా సంస్థలు బాధ్యతగా వ్యవహరించాలి. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలి. విమానయాన సంస్థలు జవాబుదారీతనంతో వ్యవహరించేలా కేంద్ర పౌర విమానాయాన శాఖ మంత్రి చర్యలు తీసుకోవాలి" అని ఆమె ఎక్స్ పోస్ట్‌లో రాసుకొచ్చారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతున్నది. బిజెపి నేత జైవీర్ షెర్గిల్ సైతం ఎయిర్ ఇండియా సేవలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎయిర్ ఇండియాకు 'చెత్త ఎయిర్‌లైన్స్' విభాగంలో ఆస్కార్ అవార్డు ఇవ్వాలంటూ వ్యాఖ్యానించారు. సంస్థ అన్ని రికార్డులనూ బద్దలు కొట్టిందని వ్యాఖ్యానించటం గమనార్హం.

ప్రతీకార సుంకాలతో.... ఫార్మా పరిశ్రమకు దెబ్బే

- మన సరఫరాలలో అధిక భాగం జనరిక్ మందులే
- సుంకాలతో వాటి తయారీదారులకు మరింత నష్టం
- దిగుమతి సుంకాలు రద్దు చేయాలని కోరుతున్న ఔషధ కంపెనీలు
- అమెరికా ఆరోగ్య వ్యవస్థకూ ఇబ్బందేనంటున్న నిపుణులు

న్యూఢిల్లీ : భారతీయ ఔషధాలపై ప్రతీకార సుంకాలు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన హెచ్చరికల నేపథ్యంలో దేశంలోని మందుల తయారీదారులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. ప్రస్తుతం మన దేశం నుండి అమెరికాకు ఏటా తొమ్మిది బిలియన్ డాలర్ల విలువ కలిగిన ఔషధాలు, వ్యాక్సిన్లు ఎగుమతి అవుతున్నాయి. అమెరికా ప్రతీకార సుంకాలు విధిస్తే తమపై పడే ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు అనుసరించాల్సిన వ్యాపార వ్యూహాలపై ఔషధ తయారీ సంస్థలు సమీక్షలు జరుపుతున్నాయి. అమెరికాకు మందులు ఎగుమతి చేయడం ద్వారా తమ ఆదాయాలకు భారీగా గండి పడుతుందని దేశీయ ఫార్మా సంస్థలు అభిప్రాయపడుతున్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా నుండి దిగుమతి అవుతున్న మందులపై సుంకాలను పూర్తిగా ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. తద్వారా ప్రతీకార చర్యల నుండి తప్పించుకోవచ్చునని భావిస్తున్నాయి.

వచ్చే ఆదాయం స్వల్పమే

భారత్ నుండి దిగుమతి అవుతున్న ఔషధాలపై ప్రస్తుతం అమెరికా ఎలాంటి సుంకాలు విధించడం లేదు. అయితే అక్కడి నుండి దిగుమతి అవుతున్న అనేక మందులపై కేంద్రం 10 శాతం సుంకం వేస్తోంది. ఉదాహరణకు కొన్ని బ్లడ్ క్యాన్సర్ల చికిత్సకు వాడే టెస్లిస్టామాబ్ ఇంజక్షన్ వంటివి. అమెరికా నుండి ఏటా 800 మిలియన్ డాలర్ల విలువ కలిగిన ఫార్మా ఉత్పత్తులను భారత్ దిగుమతి చేసుకుంటోందని అంచనా. ఈ ఔషధాలపై సుంకాల రూపంలో ప్రభుత్వానికి వస్తున్న ఆదాయం యాభై మిలియన్ డాలర్ల లోపే ఉంటోంది. దీనికి భిన్నంగా 2023-24లో అమెరికాకు మన దేశం నుండి 9.7 బిలియన్ డాలర్ల విలువ కలిగిన ఔషధాలు, ఫార్మాస్యూటికల్ ఎగుమతులు జరిగాయి.

జనరిక్ ఎగుమతులే అధికం

అమెరికాకు ఎగుమతి అవుతున్న ఔషధాలలో ఎక్కువ భాగం జనరిక్ మందులే. ఇవి చౌకగా లభిస్తాయి. జనరిక్ మందుల కోసమే అమెరికా ఎక్కువగా మన దేశంపై ఆధారపడుతోంది. ఒకవేళ అమెరికా కనుక ప్రతీకార సుంకాలు విధిస్తే చౌకగా మందులు తయారు చేస్తున్న భారతీయ ఫార్మా కంపెనీలు తీవ్రంగా నష్టపోతాయి. అంతేకాదు...అమెరికా ఆరోగ్య వ్యవస్థపై కూడా బాగా ప్రభావం పడుతుంది. ఖర్చులు పెరిగి ద్రవ్యోల్బణానికి దారితీయవచ్చు. అమెరికా నుండి దిగుమతి అవుతున్న మందులపై భారత్ సుంకాన్ని రద్దు చేస్తే తమకు ఎంతగానో ప్రయోజనం చేకూరుతుందని, ఒత్తిడి తగ్గుతుందని ఇండియన్ ఫార్మాస్యూటికల్ అలయన్స్ (ఐపీఏ) సెక్రటరీ జనరల్ సుదర్శన్ జైన్ తెలిపారు. దేశంలోని 23 ప్రముఖ ఫార్మా కంపెనీలు ఐపీఏలో సభ్యులుగా ఉన్నాయి.

ప్రపంచంలో జనరిక్ మందులు సరఫరా చేసే దేశాలలో భారత్‌దే అగ్రస్థానం. ప్రపంచ సరఫరాలలో మన వాటా 20 శాతంగా ఉంది. ప్రభుత్వ సమాచారం ప్రకారం 2023-24లో దేశం నుండి 27.85 బిలియన్ డాలర్ల విలువ కలిగిన ఫార్మా ఎగుమతులు జరిగాయి. పేద, ధనిక అనే తారతమ్యం లేకుండా ప్రపంచంలోని సుమారు 200 దేశాలకు మందులు ఎగుమతి అవుతున్నాయి. కొన్ని భారతీయ ఫార్మా కంపెనీలు తమ ఔషధ ఉత్పత్తులలో యాభై శాతం వరకూ అమెరికాకే ఎగుమతి చేస్తున్నాయి. అంటే ఆ కంపెనీలకు అమెరికా ముఖ్యమైన మార్కెట్‌గా నిలుస్తోందన్న మాట. బెల్జియం, దక్షిణాఫ్రికా, బ్రిటన్, బ్రెజిల్ దేశాలు కూడా భారత్ నుండి గణనీయ పరిమాణంలోనే మందులను దిగుమతి చేసుకుంటున్నాయి. మన దేశం నుండి అమెరికాకు సరఫరా అవుతున్న మందులలో 70-80 శాతం తక్కువ విలువ కలిగిన జనరిక్ మందులే. హైదరాబాద్‌కు చెందిన గ్రాన్యూల్స్ ఇండియా కంపెనీ తక్కువ ధరకు లభించే పారాసిటమాల్, ఇబుప్రోఫెన్, మెట్‌ఫార్మిన్ వంటి మందులను సరఫరా చేస్తుంది. దీని వార్షిక సరఫరాలలో 65 శాతానికి పైగా అమెరికాకే జరుగుతుంటాయి. గ్లాండ్ ఫార్మా (54 శాతం), అరబిందో (48 శాతం), జైడస్ (47 శాతం), డాక్టర్ రెడ్డీస్ (47 శాతం), సన్ ఫార్మా (32 శాతం) కూడా అధిక పరిమాణంలోనే అమెరికాకు మందులు ఎగుమతి చేస్తున్నాయి.

మూలిగే నక్కపై తాటికాయ పడితే ?

దేశంలోని సుమారు 300 కంపెనీలు అమెరికాకు మందులు ఎగుమతి చేస్తున్నాయి. ఒకవేళ అమెరికా ప్రతీకార చర్యలకు దిగితే ఈ కంపెనీల ఆర్థిక పరిస్థితి తలకిందులు అయ్యే అవకాశం ఉంది. జనరిక్ మందుల విక్రయం వల్ల 10-15 శాతం మార్జిన్ మాత్రమే ఉంటుందని, అదనపు సుంకాలు విధిస్తే మూలిగే నక్కపై తాటికాయ పడినట్లు అవి మరింత తగ్గుతుందని ఉత్పత్తిదారులు ఆందోళన చెందుతున్నారు. మంచి లాభాలు తెచ్చి పెట్టే మందులు తయారు చేస్తున్న సన్ ఫార్మా, లుపిన్, సిప్లా వంటి కంపెనీలు కొంత మేర తట్టుకోగలుగుతాయి. ఎందుకంటే వాటి లాభాల మార్జిన్ 30-35 శాతం వరకూ ఉంటుంది.

అగ్రరాజ్యానికీ నష్టమే

ట్రంప్ ప్రతీకార చర్యలకు దిగితే మన దేశమే కాదు...అమెరికా కూడా నష్టపోతుంది. ఎందుకంటే మన ఔషధ కంపెనీలు తక్కువ ధరకు, నాణ్యమైన మందులను అమెరికాకు ఎగుమతి చేస్తున్నాయి. అమెరికా రోగులు వాడుతున్న జనరిక్ మందులలో మన కంపెనీల వాటా 47 శాతం. అంటే మన జనరిక్ మందుల వినియోగంతో అమెరికాలో వైద్య ఖర్చులు బాగా తగ్గిపోతున్నాయి. 2022లో భారతీయ కంపెనీలు సరఫరా చేసిన మందుల కారణంగా అమెరికా ఆరోగ్య వ్యవస్థకు 219 బిలియన్ డాలర్లు ఆదా అయ్యాయి. 2013-22 మధ్య కాలంలో అమెరికాకు ఒనగూడిన ఆర్థిక ప్రయోజనం 1.3 ట్రిలియన్ డాలర్లు. ముఖ్యంగా హైపర్‌టెన్షన్, డయాబెటిస్, మానసిక సమస్యలు, కాలేయం, నరాలు, అల్సర్ వంటి వ్యాధులతో బాధపడుతున్న అమెరికన్లకు భారతీయ కంపెనీల మందులే దిక్కవుతున్నాయి.

ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY (APCRDA)
Lenin Center, Governorpeta, Vijayawada-520002 (AP)

E-PROCUREMENT SHORT TENDER NOTICE

NIT No.114/MAU61-ADMN0IS(INAN)/3/2025-IS, Dated: 21-03-2025.

Name of Work: APCRDA -"Renewal and Upgrade of Sophos XG 430 Firewalls (02 no's) to Sophos XGS 4300 Firewalls (02 No's) present in APCRDA Head Office, Vijayawada with 3 Years Full Guard Enhanced Support Subscription, ECV:Rs.19,95,170/-

The bid can be downloaded on AP e-procurement portal from 23.03.2025 to 01.04.2025 up to 14.00 Hrs. Due date for submission of Bid is 01.04.2025 up to 15.00 Hrs, Technical bid opening 01.04.2025 @16.00 Hrs. For further details Please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in.

Sd/- Commissioner, **APCRDA,** Vijayawada

పంజాబ్ నేషనల్ బ్యాంక్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
... విశ్వాసానికి మరో పేరు !

CIRCLE SASTRA CENTRE
డి.నెం.9-35, కావూరి టవర్స్, 1వ అంతస్తు, కామయ్య తోపు సెంటర్, కానూరు, విజయవాడ - 520007, ఆంధ్రప్రదేశ్. E Mail: cs8332@pnb.co.in

డిమాండ్ నోటీసు (చర/స్థిరాస్తుల కొరకు)

ఈ దిగువ తెలిపిన ఋణగ్రహీతకు ఈ నోటీసు జారీ చేయబడినది : వారు బ్యాంకు నుండి పొందిన ఋణములను మరియు వడ్డీలను చెల్లించుటలో విఫలమైనందున సదరు ఖాతా నిరర్ధక ఖాతా (NPA)గా వర్గీకరించబడినది. కావున మీరు చివరిగా తెలిపిన చిరునామాకు సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం నోటీసు జారీచేయబడినది. కానీ అది బట్వాడా కాకుండా తిరిగి వచ్చినది. కావున ఈ బహిరంగ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది.

I) **ఋణగ్రహీత యొక్క పేరు మరియు చిరునామా: శ్రీమతి లగుడు మౌనిక,** భర్త : లగుడు రాజేష్, నివాసం : డి.నెం. 3-624/2, జామాయిల్ తోట, ఉండవల్లి, తాడేపల్లి-522501. **వేరొక చిరునామా: శ్రీమతి లగుడు మౌనిక,** భర్త : లగుడు రాజేష్, నివాసం : డి.నెం.13-441/1, కెఎల్ రావు కాలనీ, లోటస్ హోటల్ ఎదురుగా, తాడేపల్లి-522501. **వేరొక చిరునామా: శ్రీమతి లగుడు మౌనిక,** భర్త : లగుడు రాజేష్, నివాసం : డి.నెం. 11-2-12, జెండా చెట్టు సెంటర్, హిందూ హైస్కూల్ దగ్గర, వన్ టౌన్, విజయవాడ - [illegible]

II) లోన్ ఖాతా మరియు అకౌంట్ నెం: 2209300000055 TLPHL, బ్రాంచ్ : తాడేపల్లి (220920)

III) చెల్లించవలసిన బాకీ మొత్తము: తేదీ. 16-03-2025 నాటికి రూ. 18,25,747.98 [illegible]

IV) డిమాండ్ నోటీసు తేదీ : 19-03-2025. ఎన్‌పిఎ తేదీ : 01-03-2025

[illegible]

తేదీ : 19-03-2025
ప్రదేశం : విజయవాడ
సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్

డిసిబి బ్యాంక్ లిమిటెడ్
జ్యోతి మజెస్టిక్, బంజారా హిల్స్, హైదరాబాద్-తెలంగాణ-500034
డిసిబి బ్యాంక్

స్వాధీనతా ప్రకటన

దిగువ సంతకందారు **డిసిబి బ్యాంక్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (54 ఆఫ్ 2002) క్రింద సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు జారీచేసి, సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోపు దిగువ ఇచ్చిన పట్టికలోని నోటీసులో పేర్కొనబడిన బాకీ మొత్తాలు మరియు దానిపై వడ్డీని తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలు (రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలను) కోరుతూ దిగువ తేదీలపై డిమాండ్ నోటీసును జారీచేశారు.

రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతలు మొత్తాలను తిరిగిచెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ రూల్స్, 2002లోని సెక్షన్ 14(1) తో చదవగల రూల్ 8తో కూడా చదవగల చట్టంలోని సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని దిగువ వివరించిన ఆస్తిని దిగువ పేర్కొన్న తేదిన స్వాధీనం చేసుకొన్నారు.

ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతలు మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తి (స్థిరాస్తి వివరణ)తో ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని & ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుటకు **డిసిబి బ్యాంక్ లిమిటెడ్** వారికి సంబంధిత మొత్తం బకాయిలను చెల్లించుటకు లోబడి ఉంటుంది.

సెక్యూర్డు ఆస్తుల విమోచనానికి అందుబాటులోవున్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ (4) నియమాల క్రింద రుణగ్రహీత శ్రద్ధను కోరుతున్నారు.

1	లాంఛనప్రాయ స్వాధీనతా తేదీ: 18 మార్చి, 2025
డిమాండ్ నోటీసు తేదీ	23-07-2024
రుణగ్రహీత(లు) మరియు (సహ-రుణగ్రహీత(ల) పేరు	శ్రీ అగస్తి ఆదివిష్ణు, శ్రీ. అగస్తి వెంకటేశ్వర రావు, శ్రీ.అగస్తి సత్యనారాయణ మరియు శ్రీమతి అగస్తి హేమలత
రుణ ఖాతా నెంబరు	DAHLKAI00440674
పూర్తి బకాయి ఉన్న మొత్తం	23 జూలై, 2024 నాటికి రూ.19,10,220.91/- (రూపాయలు పంతొమ్మిది లక్షల పదివేల రెండువందల ఇరవై & తొంభై ఒక్క పైసా మాత్రమే)
స్థిరాస్తులకు సంబంధించిన వివరణ	కృష్ణా జిల్లా, గుడివాడ మండలం, లింగవరం గ్రామంలోని డోర్ నెం.1-34 కలిగిన ఆర్‌సిసి రూఫ్డ్ గ్రౌండ్ ఫ్లోర్‌తోపాటు ఆర్ఎస్ నెం. 163/2 మరియు 163/3లోని 600 చ.గ.ల విస్తీర్ణంలోని 535 చ.గ.ల విస్తీర్ణపు ఆస్తి మొత్తం భాగం. కింది సరిహద్దులు: తూర్పు: మలిరెడ్డి రాఘవరెడ్డి మరియు మలిరెడ్డి లక్ష్మి రెడ్డి సైటు, దక్షిణం: కొండపల్లి నాగ మణి సైటు, పడమర:రాజా బజార్, ఉత్తరం: మలిరెడ్డి చలమారెడ్డి మరియు నరసారెడ్డి సైటు (సెక్యూర్డ్ అసెట్స్).
2	లాంఛనప్రాయ స్వాధీనతా తేదీ: 18 మార్చి, 2025
డిమాండ్ నోటీసు తేదీ	03-12-2024
రుణగ్రహీత(లు) మరియు (సహ-రుణగ్రహీత(ల) పేరు	శ్రీ గంటా రఘు మరియు శ్రీమతి గంటా లక్ష్మి
రుణ ఖాతా నెంబరు	DRBLGUN00491107
పూర్తి బకాయి ఉన్న మొత్తం	డిసెంబర్ 3, 2024 నాటికి రూ.10,38,499.64/- (రూపాయలు పది లక్షల ముప్పై ఎనిమిది వేల నాలుగు వందల తొంభై తొమ్మిది & అరవై నాలుగు పైసలు మాత్రమే)
స్థిరాస్తులకు సంబంధించిన వివరణ	జిల్లా గుంటూరులోని పాత అసెస్‌మెంట్ నెం.41161, న్యూ అసెస్‌మెంట్ నెం.41161/01, డోర్ నెం.29-9-39, న్యూ డోర్ నెం. 97-3-137 కలిగిన 96.81 చ.గ.ల విస్తీర్ణపు టి.ఎస్ నెం.199 కలిగిన ఆస్తి మొత్తం భాగం. సరిహద్దులు: తూర్పు వైపు: భూపాలరెడ్డి ఆస్తి, దక్షిణం వైపున: ప్రస్తుత ఆస్తి యొక్క ఉమ్మడి గోడ మరియు పసుపులేటి సాంబమ్మ డి.నెం.27-9-40 ఆస్తి, పడమర వైపు: రోడ్డు, ఉత్తరం వైపు: గోలి జానకిదేవి ఆస్తి డి.నెం.27-9-38. (సెక్యూర్డ్ అసెట్స్)
3	లాంఛనప్రాయ స్వాధీనతా తేది: 18 మార్చి, 2025
డిమాండ్ నోటీసు తేదీ	03-12-2024
రుణగ్రహీత(లు) మరియు (సహ-రుణగ్రహీత(ల) పేరు	శ్రీ. తోటకూర ఆదినారాయణ, శ్రీమతి తోటకూర కళ్యాణి మరియు శ్రీ తోటకూర మణికంఠ
రుణ ఖాతా నెంబరు	DRBLVIA00564004
పూర్తి బకాయి ఉన్న మొత్తం	03 డిసెంబర్, 2024 నాటికి రూ.18,35,636/- (రూపాయలు పద్దెనిమిది లక్షల ముప్పైఐదు వేల ఆరువందల ముప్పై ఆరు మాత్రమే)
స్థిరాస్తులకు సంబంధించిన వివరణ	నందిగామ నగర్ పంచాయతీ, కృష్ణ జిల్లా, విజయవాడ లో నిర్మిస్తున్న శ్రీ ఆంజనేయ అపార్ట్‌మెంట్‌లోని గ్రౌండ్ ఫ్లోర్‌లోని 981 చ.గ.ల విస్తీర్ణపు ఫ్లాట్ నెం.జి-5 మొత్తం భాగం. సరిహద్దులు: తూర్పు వైపు: ఒపెన్ టు స్కై, దక్షిణం వైపు: ఫ్లాట్ నెం.జి-6, పడమర వైపు: ఉమ్మడి కారిడార్, ఉత్తరం వైపు: ఫ్లాట్ నెం.జి-4. (సెక్యూర్డ్ అసెట్స్).
4	లాంఛనప్రాయ స్వాధీనతా తేది: 19 మార్చి, 2025
డిమాండ్ నోటీసు తేదీ	23-11-2024
రుణగ్రహీత(లు) మరియు (సహ-రుణగ్రహీత(ల) పేరు	శ్రీ జ్యోతిరమేష్ మురళీబాబు చెన్నంశెట్టి మరియు శ్రీమతి రత్నజ్యోతి చెన్నంశెట్టి
రుణ ఖాతా నెంబరు	DBLAKAI00428611 / DBLAKAI00450588
పూర్తి బకాయి ఉన్న మొత్తం	23 నవంబర్, 2024 నాటికి రూ.9,03,408.30/- (రూపాయలు తొమ్మిది లక్షల మూడు వేల నాలుగు వందల ఎనిమిది & ముప్పై పైసలు మాత్రమే)
స్థిరాస్తులకు సంబంధించిన వివరణ	కోరుకొల్లు గ్రామం, కలిదిండి మండలం, కృష్ణా జిల్లాలోని ఆర్ఎస్ నెం.168 లోగల ఎక 13.13 సెంట్ల విస్తీర్ణంలోని 242 చ.గ.ల విస్తీర్ణపు ఆస్తి మొత్తం భాగం. దిగువ సరిహద్దులు: తూర్పు: చన్నంశెట్టి వెంకయ్య స్థలం, దక్షిణం: పాపకాయల సుబ్బరావు స్థలం, పడమర: పేపకాయల సుబ్బరావు స్థలం కొంత వరకు మరియు చెన్నంశెట్టి సత్యనారాయణ సైటు కొంత వరకు, ఉత్తరం: చెన్నంశెట్టి జ్యోతిరమేష్ మూరళీ బాబు. (సెక్యూర్డ్ అసెట్స్)
5	లాంఛనప్రాయ స్వాధీనతా తేది: 19 మార్చి, 2025
డిమాండ్ నోటీసు తేదీ	04-10-2024
రుణగ్రహీత(లు) మరియు (సహ-రుణగ్రహీత(ల) పేరు	శ్రీ. నాగబాబు నున్నా, శ్రీమతి బుసమ్మ నున్నా, శ్రీమతి పద్మ నున్నా మరియు శ్రీ వెంకటేశ్వరరావు నున్నా
రుణ ఖాతా నెంబరు	DBLAKAI00427340
పూర్తి బకాయి ఉన్న మొత్తం	అక్టోబర్ 4, 2024 నాటికి రూ.3,89,243.11/- (రూపాయలు మూడులక్షల ఎనభై తొమ్మిది వేల రెండు వందల నలభై మూడు & పదకొండు పైసలు మాత్రమే)
స్థిరాస్తులకు సంబంధించిన వివరణ	గ్రామం: తామరకొల్లు, జిల్లా: కృష్ణలోని ఆర్.ఎస్.నెం.39/2 లోగల ఆస్తి మొత్తం భాగం. సరిహద్దులు: తూర్పు వైపు: నున్నా వెంకటేశ్వర రావు స్థలం, దక్షిణం వైపు: నున్నా వీరస్వామి స్థలం, పడమర వైపు: కొరుకొల్లు మెయిన్ రోడ్డు, ఉత్తరం వైపు: నున్నా వెంకటేశ్వర రావు స్థలం. (సెక్యూర్డ్ అసెట్స్)
6	లాంఛనప్రాయ స్వాధీనతా తేదీ: 19 మార్చి, 2025
డిమాండ్ నోటీసు తేదీ	15-05-2024
రుణగ్రహీత(లు) మరియు (సహ-రుణగ్రహీత(ల) పేరు	శ్రీ హాజీబాషా మహమ్మద్, శ్రీమతి ప్యారిబేగం ముహమ్మద్ మరియు శ్రీ ఇబ్రహీం మొహమ్మద్
రుణ ఖాతా నెంబరు	DBLAGAG00436539
పూర్తి బకాయి ఉన్న మొత్తం	మే 15, 2024 నాటికి రూ.4,75,550.97/- (రూపాయలు నాలుగు లక్షల డెబ్బై ఐదు వేల ఐదు వందల యాభై & తొంభై ఏడు పైసలు మాత్రమే)
స్థిరాస్తులకు సంబంధించిన వివరణ	గుడివాడ సబ్-రిజిస్ట్రీ, గుడివాడ మునిసిపాలిటీ, ఆర్ఎస్ నెం.88/4ఎ, డోర్ నెం.4/57&4/57-1, మరియు అసెస్‌మెంట్ నెం.1068 019052 కలిగిన 46.5 చ.గ.లు 46.3/4 చ.గ.ల విస్తీర్ణపు ఆస్తి మొత్తం భాగం. సరిహద్దులు: డోర్ నెం.4/57: తూర్పు: అల్లాడ వెంకటేశ్వరరావు స్థలం మరియు ఇల్లు, దక్షిణం: శ్రీమతి ప్యారీ బేగంకు అమ్మబడిన స్థలం మరియు బిల్డింగ్ భాగం, పడమర: మున్సిపల్ బజార్, ఉత్తరం: మున్సిపల్ బజార్, సరిహద్దులు: డోర్ నెం.4/57-1: తూర్పు: అల్లాడ వెంకటేశ్వరరావు స్థలం మరియు ఇల్లు, దక్షిణం: కరణం రాధా కృష్ణ మూర్తి స్థలం మరియు ఇల్లు, పడమర: మున్సిపల్ బజార్, ఉత్తరం: స్థలం మరియు ఎండీ ఇబ్రహీంకు అమ్మబడిన డాబా భాగం.(సెక్యూర్డ్ ఆస్తులు)
7	లాంఛనప్రాయ స్వాధీనతా తేదీ: 19 మార్చి, 2025
డిమాండ్ నోటీసు తేదీ	28-10-2024
రుణగ్రహీత(లు) మరియు (సహ-రుణగ్రహీత(ల) పేరు	శ్రీ పాండురంగారావు గోరిపార్తి మరియు శ్రీమతి వెంకటలక్ష్మి గోరిపార్తి
రుణ ఖాతా నెంబరు	DBLAGAG00438275
పూర్తి బకాయి ఉన్న మొత్తం	28 అక్టోబర్ ,2024 నాటికి రూ.3,24,255.63/- (రూపాయలు మూడు లక్షల ఇరవై నాలుగు వేల రెండు వందల యాభై ఐదు & అరవై మూడు పైసలు మాత్రమే)
స్థిరాస్తులకు సంబంధించిన వివరణ	తమిరిస, నందివాడ మండలం, కృష్ణా జిల్లాలోని డోర్ నెం.2/65, ఆర్ఎస్ నెం.477/1ఎ లోని సైట్ యొక్క 157 చ.గ.ల విస్తీర్ణపు ఆస్తి మొత్తం భాగం. ఈ క్రింది సరిహద్దులు: తూర్పు: కరేటి చిన నాంచారయ్య స్థలం, దక్షిణం: అన్నాల ఆది నారాయణ స్థలం, పడమర: గొర్రిపాటి మోహనరావు స్థలం, ఉత్తరం: డోర్ నెం.2/65 గల ఆర్‌సిసి బిల్డింగ్‌తోపాటు బజార్. (సెక్యూర్డ్ అసెట్స్)

తేది: 22.03.2025
ప్రదేశం: విజయవాడ
డిసిబి బ్యాంక్ లిమిటెడ్ తరపున అధీకృత అధికారి

Andhra Pradesh State Government Employees Mutually Aided Cooperative House Building Society Limited
(Regd. NO.AMC/KNA/DCO/2016/122), D.No.54-16-3/3; Plot No.48, Road No.3, Loyola Gardens, Vijayawada - 520 008

DEMAND NOTICE
(see bye-law No.8 of the Society - Second notice)

Demand Notice No.Ketanakonda/13/2025, **Dated:22.03.2025**

This demand notice is here by issued to all the plot holders/ plot owners/ members of Ketanakonda layout project of the said Society with a demand to pay the additional developmental charges of the layout works of the said layout to meet expenditure and to settle all pending issues relating to layout project including to settle all the civil court cases relating to layout project and Society. The demand notices to individuals have already been issued to the members/plot owners/ plot holders and dispatched to all the concerned through register post. The General body of the Society has approved to collect @ **Rs.1200/- (One thousand two hundred only) per Square yard** from the members/ plot holders/plot owners of the Ketanakonda layout project to their respective plots in three (3) equal installments @400/- per Square yard to meet. Accordingly, the demand notices have already been sent to all plot holders and members relating to Ketanakonda layout through Register post through the following reference.:

(1) Demand notice No.KETANAKONDA/8/2025, Date: 03.03.2025
(2) Demand notice No.KETANAKONDA/9/2025, Date: 03.03.2025
(3) Demand notice No.KETANAKONDA/10/2025, Date: 05.03.2025
(4) Demand notice No.KETANAKONDA/11/2025, Date: 05.03.2025
(5) Demand notice No.KETANAKONDA/12/2025, Date: 05.03.2025
***

The demand notice (short notice) has been published in Prajashakthi, Visaalaandhra telugu daily news papers on 12.03.2025 for information of the Plot owners and members of Ketanakonda Layout. But, most of the members and plot owners have not responded to the demand notices and hence, this second notice (remainder) is here by issued duly following Bye-law No.8 of the said Society for information to all the members/ plots holders/ Plot owners of the Ketanakonda layout project with a request to pay the demand amount as following:

(i) 1st Installment @400/- (Four hundred only) per Square yard shall be paid to Society bank account on or before **05th day of April 2025** (with penalty)

(ii) 2nd Installment @400/- (Four hundred only) per Square yard shall be paid to Society bank account on or before **20th day of April 2025.**

(iii) 3rd Installment @400/- (Four hundred only) per Square yard shall be paid to Society bank account on or before **20th day of May 2025.**

(OR)

To pay the total amount @1100/- (eleven hundred only) per Square yard in one time in lumpsum in a single payment on or before **05th day of April 2025** (with a discount of Rs.100/- per square yard against Rs.1200/-) and to get NOC and NO Due Certificates against respective plot instantly or within seven working days from the Society.

It is further to note that this demand notice is issued as second notice (remainder) duly following Bye-law No.8 of the Said Society. The individual notices are under dispatch to all plot holders, members of Ketanakonda layout of the said Society through Register post.

For further information please contact Society register office at Vijayawada in person or to contact Sri. Aluru Rama rao, Vice President of the Society over phone No.9154900158

Sd/- PRESIDENT

మదనపల్లెలో మోస్తరు వర్షం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మదనపల్లెలో శనివారం మధ్యాహ్నాం నుంచి ఓ మోస్తరు వర్షం కురిసింది. ఉదయం నుంచి ఎండలు దంచికొట్టగా మధ్యాహ్నాం 12 గంటల తర్వాత అనూహ్యంగా వాతావరణంలో మార్పు వచ్చింది. వాతావరణం చల్లబడి, మబ్బులు కమ్మి చిరుజల్లులతో మొదలై ఓ మోస్తరు వర్షం కురిసింది. నెల రోజులుగా భానుడి భగభగలు, పెరిగిన ఉష్ణోగ్రతలు, తీవ్రమైన వడగాల్పులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇళ్లలోంచి బయటకు రావాలంటేనే భయపడ్డారు. మోస్తరు వర్షంతో వాతావరణం చల్లబడి ప్రజలకు కాస్త ఉపశమనం కలిగింది. పిడుగులు, వడగల్లు పడే ప్రమాదం ఉందని, జాగ్రత్తగా ఉండాలంటూ వాతావరణ, తుపాను హెచ్చరికల శాఖ ప్రజలను అప్రమత్తం చేస్తూ మెసేజ్ రూపంలో హెచ్చరిస్తున్నారు. చాలా రోజుల తర్వాత కొద్దిపాటి వర్షం కురవడంతో పట్టణ ప్రజలు వరి, టమోటా పంటలు సాగు చేసిన రైతులు హర్షం వ్యక్తం చేశారు.

సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

గంట్యాడ : ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను మంత్రి కొండపల్లి శ్రీనివాస్ శనివారం గంట్యాడలో అందజేశారు. నియోజకవర్గ పరిధిలో 8 మందికి మంజూరైన రూ.9.72 లక్షల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ అనారోగ్యంతో ఇబ్బందులు పడుతూ సహాయం కోసం ఎదురుచూస్తున్న అనేకమందికి ముఖ్యమంత్రి సహాయనిధి ఆసరాగా మారిందన్నారు.

1200 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం

ప్రజాశక్తి - వీరఘట్టం

వీరఘట్టం మండలంలోని గోర గిరిజన గ్రామ సమీపంలో ఎస్సై జి.కళాధర్ ఆధ్వర్యంలో శనివారం సారా తయారీ కేంద్రంపై దాడులు నిర్వహించగా, 1200 లీటర్ల బెల్లం ఊటలు ధ్వంసం చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు. ఎక్కడైనా సారా తయారుచేసినా, విక్రయాలు జరిపినా వారిపై కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయనతో పాటు సిబ్బంది ఉన్నారు.

సీతంపేట : మండలంలోని కుసిమిగూడ కొండపై 3వేల లీటర్లు బెల్లం ఊటలను నేలమట్టం చేసినట్లు ఎస్‌ఐ వై.అమ్మనరావు తెలిపారు. సారా నిర్మూలనకు అందరూ సహకరించాలని కోరారు. సారా రవాణా చేసినా, విక్రయించినా చర్యలు తప్పవని హెచ్చరించారు.

కామెంట్రీ ప్యానెల్‌లో ఇర్ఫాన్‌కు దక్కని చోటు

ముంబయి: ఇర్ఫాన్ పఠాన్‌ను ఐపిఎల్ కామెంట్రీ ప్యానెల్ నుంచి బిసిసిఐ పక్కన పెట్టినట్లు సమాచారం. కామెంట్రీ చెప్పే సమయంలో ఇర్ఫాన్ కావాలనే కొంతమంది ఆటగాళ్లపై వ్యాఖ్యలు చేస్తున్నట్లు ఫిర్యాదులు చేస్తున్నాడంటూ కొన్ని పత్రికలు కథనాలు వెలువడ్డాయి. ఐపిఎల్ ప్రారంభానికి ముందు అధికారిక కామెంట్రీ ప్యానెల్‌ను శుక్రవారం విడుదల చేశారు. ఇందులో ఇర్ఫాన్ పఠాన్ పేరు లేదు. గతంలో పలు ఐపిఎల్ సీజన్లలో అతడు కామెంటేటర్‌గా వ్యవహరించిన సంగతి తెలిసిందే. అతడిపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలోనే ప్యానెల్ నుంచి తొలగించినట్లు అందులో పేర్కొన్నాయి. "గత రెండేళ్లుగా అతడు కొంతమంది ఆటగాళ్లపై వ్యక్తిగత ఎజెండాతో వ్యాఖ్యలు చేస్తున్నాడు. ఆ వైఖరి సరైనది కాదు. అతడి తీరుపై కొంతమంది భారత క్రికెటర్ల నుంచి ఫిర్యాదులు కూడా అందాయి" అని బిసిసిఐ నిర్వాహకులు వెల్లడించారు. గతంలో సంజయ్ మంజ్రేకర్, హర్ష భోగ్లే వంటి వారిపైనా బిసిసిఐ ఇదే తరహా చర్యలు తీసుకుంది.

కెప్టెన్సీకి హీథర్ నైట్ గుడ్‌బై

- ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు ఆమోదం



లండన్: ఇంగ్లండ్ మహిళల జట్టు కెప్టెన్ హీథర్ నైట్ సంచలన నిర్ణయం తీసుకుంది. కెప్టెన్సీ నుంచి గుడ్‌బై చెబుతున్నట్లు ప్రకటించింది. ఈ విషయాన్ని ఇంగ్లండ్ వేల్స్ క్రికెట్ బోర్డు(ఇసిబి) ధ్రువీకరించింది. "ఇంగ్లండ్ మహిళల జట్టు కెప్టెన్సీ పదవి నుంచి హీథర్ నైట్ వైదొలిగింది. 9ఏళ్ల పాటు కెప్టెన్ సేవలు అందించినందుకు థాంక్యూ నైట్" అని ఇసిబి ఎక్స్‌లో పేర్కొంది. 2016లో కెప్టెన్‌గా ఎంపికైన హీథర్ నైట్.. 199 మ్యాచ్‌ల్లో ఇంగ్లండ్ మహిళలజట్టుకు ముందుండి నడిపించింది. ఆమె సారథ్యంలోనే 2017 వన్డే ప్రపంచకప్‌ను ఇంగ్లండ్ గెలుచుకుంది. అంతేకాకుండా ఇంగ్లండ్ జట్టును ఐసిసి టోర్నమెంట్లలో ఫైనల్‌కు కూడా చేర్చింది. హీథర్ నైట్ ఇంగ్లండ్‌ను 134 మ్యాచ్‌ల్లో విజయాలను అందించింది. ఆమె వరుసగా రికార్డు స్థాయిలో ఎనిమిది వన్డే సిరీస్‌లను ఇంగ్లండ్‌కు అందించింది. గత ఏడాది యుఎఇ వేదికగా జరిగిన టి20 ప్రపంచకప్‌లో ఇంగ్లండ్ జట్టు గ్రూపు స్టేజిలోనే ఇంటిముఖం పట్టింది. ఆ తర్వాత యాషెస్ సిరీస్‌లో కూడా అదే తీరును ఇంగ్లండ్‌ను కనబరిచింది. ఈ క్రమంలోనే ఇంగ్లండ్ జట్టు పగ్గాల నుంచి ఆమె తప్పుకుంది. ఇంగ్లండ్ కొత్త కెప్టెన్‌గా నాట్ స్కీవర్ బ్రంట్ ఎంపికయ్యే ఛాన్స్ ఉంది.

అక్రమ కట్టడాలను కూలుస్తాం

- అది చేయొద్దు.. ఇది చేయొద్దంటూ మా చేతులు కట్టేయొద్దు
- మున్సిపల్ ఛైర్మన్ జెసి.ప్రభాకర్ రెడ్డి

ప్రజాశక్తి-తాడిపత్రి

తాడిపత్రిలో అక్రమంగా నిర్మించిన కట్టడాలని కూల్చివేస్తామని, ఇందులో ఎలాంటి సందేహం లేదని మున్సిపల్ ఛైర్మన్ జెసి.ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం ఉదయం తాడిపత్రి తహశీల్దార్ కార్యాలయానికి అనంతపురం ఆర్‌డిఒ కేశవనాయుడు వచ్చారన్న సమాచారంతో ప్రభాకర్‌రెడ్డి అక్కడికెళ్లారు. అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. తాడిపత్రి పట్టణంలో వైసిపి నాయకులు చేపట్టిన అక్రమ కట్టడాలపై ఆర్‌డిఒకు ఫిర్యాదు చేశారు. అనంతరం జెసి నివాసంలో ప్రభాకర్‌రెడ్డి విలేకరులతో మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, వైసిపి రాష్ట్ర నాయకుడు రమేష్ రెడ్డి, మైనారిటీ నాయకుడు ఫయాజ్ బాషా, గాంధీ కట్ట సమీపంలోని అంబటి రాఘవ రెడ్డి, పుట్లూరు రోడ్డులో ఆకుల నాగిరెడ్డి భవన నిర్మాణాలు మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్నాయని చెప్పారు. వాటన్నింటిని చట్ట ప్రకారం తొలగిస్తామని తెలియజేశారు. నిబంధనలను పాటిస్తూనే వీటిని తొలగిస్తామన్నారు. ఫయాజ్ బాషాకు పలుమార్లు మున్సిపల్ అధికారులు నోటీసులు ఇచ్చినా ఆయన నుంచి స్పందన లేదన్నారు. ఆయన స్పందించకపోవడంతోనే శుక్రవారం తాను ఫయాజ్ బాషా ఇంటి వద్దకు వెళ్లాల్సి వచ్చిందన్నారు. తాను అక్కడికి వెళ్లకపోతే పరిస్థితి మరోలా ఉండేదన్నారు. శుక్రవారం నాడు తాడిపత్రిలో జరిగిన ఘర్షణ పోలీసుల వైఫల్యంతోనే జరిగిందన్నారు. మున్సిపాల్టీలో నిబంధనలకు విరుద్ధంగా ఇష్టానుసారంగా నిర్మాణాలు చేబడితే అధికారులు చూస్తూ ఊరుకోరన్నారు. ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా తాడిపత్రిలో ఫ్యాక్షన్ చేస్తానన్న మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి ఎక్కిడికి వెళ్లారని ప్రశ్నించారు. కోమటికుంట్లలో 45 ఎకరాలు భూములు కొట్టేసిన చరిత్ర మాజీ ఎమ్మెల్యేది అన్నారు. ఆ వ్యవహారాన్ని బట్టబయలు చేస్తానన్నారు. సోమవారం నుంచి ఎవరెవరు అక్రమ నిర్మాణాలు చేపట్టారో వారందరి కట్టడాలను నిబంధనలు మేరకు కూల్చివేస్తామన్నారు.

మా చేతులు కట్టేయద్దు

ప్రతిపక్షంలో ఉండగా తాను, తన కుమారుడు ఎన్నో ఇబ్బందులు పడ్డాం.. ఇప్పుడు అధికారంలో ఉండి అది చేయకూడదు.. ఇది చేయకూడదు అంటూ పైనుంచి తమ చేతులు కట్టేయద్దంటూ ప్రభాకర్‌రెడ్డి అధిష్టానాన్ని కోరారు. ఇకపై ఎవరి మాట వినమన్నారు. తాను, తన కుమారుడు జైలు గోడల మధ్య గడిపిన జీవితం గుర్తుకు తెచ్చుకుంటే ఆ పరిస్థితి జీవితంలో ఎవరికీ రాకూడదని అనిపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు జరిగిన అన్యాయాన్ని గుర్తించి అది చేయకు.. ఇది చేయకు అని అధిష్టానం సూచించవద్దని తెలియజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వీటిని గమనించాలని విజ్ఞప్తి చేశారు.

వ్యవసాయ రంగానికి పెద్దపీట

- మంత్రి కొండపల్లి శ్రీనివాస్

ప్రజాశక్తి-బొండపల్లి

వ్యవసాయ రంగానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. మండలంలో గొట్లాం సచివాలయ ఆవరణలో శనివారం వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోనే అన్నదాతలను ఆదుకునేందుకు కోట్లాది రూపాయలు వ్యయంతో పనిముట్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేసిందని గుర్తుచేశారు. రైతుల ఆకాంక్షలను నెరవేర్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని చెప్పారు. జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పోలవరం ప్రాజెక్టును సకాలంలో పూర్తిచేసి, ఉత్తరాంధ్ర సృజల స్రవంతిని సహకారం చేస్తామన్నారు.

స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యం

- వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి- కోటబొమ్మాళి

నియోజకవర్గంలో ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యమని వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయడు అన్నారు. కోటబొమ్మాళి ఎన్‌టిఆర్ భవన్‌లో గ్రామీణ నీటిసరఫరా విభాగం అధికారులతో శనివారం సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం నియోజకవర్గంలోని నాలుగు మండలాల పరిధిలో 497 గ్రామాలకు కుళాయిల ద్వారా ఇంటింటికీ తాగునీరు అందిస్తామని హామీనిచ్చారు. అందులో భాగంగానే రూ.97 కోట్లు నిధులు ఉన్నాయని, త్వరితగతిన పనులు పూర్త చేయాలని సూచించారు. వాటి పనులు నిమిత్తం కాంట్రాక్టర్లకు టెండర్లకు పిలిచి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. నియోజకవర్గంలో తాగునీరు సరఫరా చేసే ట్యాంకులు ఉన్నాయని, వాటి పరిస్థితిపై నివేదిక ఇవ్వాలని మంత్రి కోరారు. దీనిపై అధికారులు 153 ట్యాంకులు ఉన్నాయని సమాధానం చెప్పారు. వాటికి మరమ్మత్తులు చేయాల్సి ఉంటే తక్షణమే చేయాలని సూచించారు. ప్రస్తుతం బాగానే ఉన్నాయని అధికారులు వివరించారు. వైసిపి ప్రభుత్వంలో జలజీవన్ మిషన్ పేరున పనులు చేపట్టారని, ప్రస్తుతం వాటి పరిస్థితిని ఏమిటని మంత్రి అధికారులను అడుగగా, బాగున్నాయని వివరించారు. గ్రామాల్లో అవసరం ఉన్నచోట తాగునీరు బోర్లు వేయాలని సూచించారు. సమావేశంలో గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు బాషా, రామకృష్ణ అన్నారు. అనంతరం ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజలనుంచి వినతులు స్వీకరించి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని హామీనిచ్చారు.

టిటిడి నిధులతో గంగమ్మ ఆలయాభివృద్ధి

ప్రజాశక్తి- తిరుపతి టౌన్

తిరుపతి శ్రీ తాతయ్యగుంట గంగమ్మ ఆలయానికి యాత్రికుల రాక పెరుగుతోందని, ఈ ఆలయాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు తెలిపారు. ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఛైర్మన్ శనివారం స్థానిక ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో ఛైర్మన్ మాట్లాడుతూ... తిరుపతి శ్రీ తాతయ్యగుంట గంగమ్మ తల్లి తిరుమల వేంటేశ్వరస్వామికి సోదరిగా చెబుతారన్నారు. శ్రీవారి దర్శనానికి విచ్చేసే యాత్రికులు అధిక సంఖ్యలో అమ్మవారి దర్శనానికి వస్తున్నందున, వారికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా టిటిడి అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ఆలయ పునర్నిర్మాణ పనులలో భాగంగా మొదటి విడతగా రూ.3.75 కోట్లతో అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. రెండో విడత అభివృద్ధి పనులకు రూ.3.90 కోట్లతో ప్రతిపాదనలు వచ్చినట్లు తెలిపారు. మే 6 నుండి 13వ తేదీ వరకు గంగమ్మ జాతర వైభవంగా నిర్వహించేందుకు టిటిడి అన్ని విధాలా సహకారం అందిస్తుందని తెలిపారు. అంతకుముందు ఛైర్మన్ తాతయ్యగుంట గంగమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు జీ. భానుప్రకాష్ రెడ్డి, ఎం. శాంతారాం, సీఈ సత్యనారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పేదలకు వరం సిఎం సహాయ నిధి

- రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి

ప్రజాశక్తి - ముసునూరు

అనారోగ్యపాలై ఆసుపత్రిలో చికిత్స చేయించుకోలేని పేదలకు సిఎం సహాయ నిధి ఒక వరం వంటిదని రాష్ట్ర గృహ నిర్మాణ, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు. ముసునూరు మండలంలోని గోపవరం గ్రామానికి చెందిన పులిచర్ల గంగాధరరావు కుమారుడు శ్రీనివాసరావునకు సిఎం సహాయ నిధి నుంచి మంజూనైన రూ.80,470 చెక్కును బాధితులకు పార్టీ మండలాధ్యక్షులు దేవినేని డలరామ్ ఆధ్వర్యంలో అందించారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారధి మాట్లాడుతూ ఆపదలో ఉన్న ఎన్నో కుటుంబాలకు సిఎం సహాయ నిధి ఆపద్బంధువు వలె ఆదుకుంటుందని తెలిపారు. మానవత దృక్పథంతో సిఎం చంద్రబాబు దరఖాస్తు చేసుకున్న ప్రతిఒక్కరికీ ఆర్థిక సహాయాన్ని మంజూరు చేస్తున్నారన్నారు. బాధితులు అవసరమైన సమయంలో సిఎం రిలీఫ్ ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

జాతీయ రహదారిపై సోలార్ కెమెరాలు

ప్రజాశక్తి- డెంకాడ

మూడు జిల్లాల రహదారులు కనిపించేటట్టు నేషనల్ హైవేలపై సోలార్ కెమెరాలను పోలీసులు శనివారం ఏర్పాటు చేశారు. డెంకాడ పోలీస్ స్టేషన్ పరిధిలో శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయనగరం మూడు జిల్లాల జాతీయ రహదారులు ఉండడంతో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న నేపథ్యంలో గత నెలలో జిల్లా ఎస్‌పి వకీల్ జిందాల్ మండల పరిధిలో ఉన్న నేషనల్ హైవే రహదారులను పరిశీలించి ప్రమాదాలు జరుగు స్థలాలను గుర్తించి అక్కడ బ్లాక్ స్పాట్లుగా ఏర్పాటు చేశారు. దీంతో ఆయా ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించడంతో స్థానిక ఎస్‌ఐ ఏ సన్యాసినాయుడు జాతీయ రహదారులపై సోలార్‌తో పనిచేసే ఐదు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ సన్యాసినాయుడు మాట్లాడుతూ ప్రమాదాల నియంత్రణకు డివైడర్స్ లైటింగ్ జిగ్ జాగ్ సర్వీస్ రోడ్లపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేస్తున్నామని, మూడు జిల్లాల రహదారులు కనిపించేలా ఐదు సోలార్ సిసి కెమెరాలు ఏర్పాటు చేశామని చెప్పారు. జాతీయ రహదారికి ఇరువైపులా ఉన్న గ్రామాల వద్ద పాదచారులు రహదారి దాటే క్రమంలో ప్రమాదలు ఎక్కువగా జరుగుతున్నాయని వీటిని నివారించేందుకు చెర్రీలు చేపట్టామన్నారు. ఈ ప్రాంతాల్లో సెంటర్ డివైడర్‌పై రైలింగ్ వేయించామన్నారు. లైటింగ్ సరిగా లేకపోవడంతో ఈ ప్రాంతాల్లో ప్రమాదాలు జరుగుతున్నాయని వాటిని గుర్తించి ఆ ప్రాంతంలో లైటింగ్ ఏర్పాటు చేశామన్నారు.

నూజివీడు ట్రిపుల్ ఐటీలో ఎటర్నాక్స్-25

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

ఆర్‌జియుకెటిలో నూజివీడు ట్రిపుల్ ఐటీలో ఎటర్నాక్స్-25 పేరిట పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని శనివారం ఘనంగా ప్రారంభించారు. రెండు రోజులపాటు నిర్వహించనున్న ఈ కార్యక్రమం నూతన ఆవిష్కరణలకు వేదికగా నిలవనుంది. పూర్వ విద్యార్థులు తమ మధురమైన కాలేజీ జ్ఞాపకాలను పునఃస్మరించుకుంటూ తమ అనుభవాలను పంచుకున్నారు. ముఖ్య అతిథులుగా నూజివీడు, శ్రీకాకుళం, ఒంగోలు డైరెక్టర్లు హాజరయ్యారు. శ్రీకాకుళం డైరెక్టర్ బాలాజీ పూర్వ విద్యార్థుల రీయూనియన్ కార్యక్రమంలో పాల్గొనడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఒంగోలు డైరెక్టర్ డాక్టర్ భాస్కర్ పటేల్ మాట్లాడుతూ నెట్‌వర్కింగ్ లేకుండా పూర్తిస్థాయిలో పని చేయడం సాధ్యపడదని సూచించారు. పూర్వ విద్యార్థులు తమ జూనియర్లతో ముడిపడి, వారికి మెంటర్స్‌గా మారాలని ఆయన కోరారు. నూజివీడు డైరెక్టర్ ఆచార్య అమరేంద్ర మాట్లాడుతూ పూర్వ విద్యార్థులే రాజీవ్ గాంధీ సాంకేతిక వైజ్ఞానిక విశ్వవిద్యాలయానికి బలమని తెలిపారు. భవిష్యత్తులో నూజివీడు క్యాంపస్ తరపున హైదరాబాద్, బెంగళూరు చాప్టర్లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

ఎన్ఇపికి అనుగుణంగా బిటెక్ సిలబస్

- జెఎన్‌టియూ విసి హెచ్.సుదర్శన్ రావు

ప్రజాశక్తి-అనంతపురం

2023 జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా నూతన సిలబస్ రూపకల్పన పూర్తి చేసినట్లు జెఎన్‌టియు ఉపకులపతి హెచ్.సుదర్శనరావు తెలిపారు. శనివారం స్థానిక జెఎన్‌టియు ఉపకులపతి కాన్ఫరెన్స్ హాలులో బోర్డ్ అఫ్ స్టడీస్‌పై సమీవేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న బిటెక్ సిలబస్‌ను 2023లో న్యూ ఎడ్యుకేషన్ పాలసీకి అనుగునంగా మార్పులు చేశామన్నారు. కావున బిటెక్ 3వ, 4వ సంవత్సరానికి కావాల్సిన పాఠ్యాంశాలను తయారు చేసేందుకు ఈ సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా క్వాంటం కంప్యూటింగ్‌లో మైనర్ చేయడానికి అనుమతి ఉంటుందన్నారు. 40 శాతం క్రెడిట్స్ ఆన్‌లైన్‌లో చదువుకోవడానికి అనుమతి ఇచ్చినట్లు తెలిపారు. దీంతోపాటు మ్యాండటరీగా ఐదురోజుల వర్క్‌షాపు, ప్రతి సెమిస్టర్‌లో ఎక్స్‌పర్ట్ లెక్చర్, క్రెడిట్ డిపాజిట్ కోసం ఆమోదం తెలిపినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఎస్.కృష్ణయ్య, ఓఎస్‌డి విసి ఎన్.దేవన్న, పిఆర్.భానుమూర్తి, డిఎపి ఎస్‌వి సత్యనారాయణ, బోర్డు ఆఫ్ స్టడీస్ ఛైర్‌పర్సన్లు, సభ్యులు పాల్గొన్నారు.

లంక మట్టి అక్రమ రవాణా!

పెనుగొండ : సిద్ధాంతం వశిష్ట గోదావరి మధ్యలో ఏర్పడిన సుమారు 70 ఎకరాల లంక భూములను తవ్వుకుని రవాణా చేసుకోవడానికి కాంట్రాక్టర్లు సన్నాహాలు చేసుకుంటున్నారు. ఈమేరకు సిద్ధాంతం పెరుగులంక భూములను తవ్వేందుకు శనివారం ఉదయం ప్రోక్లైనర్‌తో గోపాలపురం ఇసుక రేవు నుంచి లంక వరకు రవాణా మార్గం ఏర్పాటు చేశారు. సిద్ధాంతం గ్రామ రైతులు లంక మట్టిని తవ్వేందుకు సన్నాహాలు చేయడం అన్యాయమని రైతులు వాపోతున్నారని సిపిఎం సిద్ధాంతం గ్రామ శాఖ కార్యదర్శి కప్పల రత్నరాజు, జిల్లా నాయకులు కేతా గోపాలన్, సిపిఎం మండల కార్యదర్శి షేక్ పాదుషా తెలిపారు. నిరుపేదలైన రైతులకు పెరుగులంక భూములను పంచాలని ఇదివరకే సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన చేయడం జరిగిందన్నారు. దానికి భిన్నంగా అధికార పార్టీ ఎంఎల్‌ఎ ఆశీస్సులతో లంక మట్టి తవ్వకాలు చేపట్టడానికి రైతుల అనుమతి లేకుండా లంకల సొసైటీ ప్రెసిడెంట్‌తో కుమ్మక్కై తవ్వకాలకు సిద్ధమయ్యారని రైతులు చెప్పారన్నారు. గత ప్రభుత్వం అక్రమాలకు పాల్పడిందని చెబుతున్న అధికార కూటమి ప్రభుత్వం లంక భూములు అక్రమ తవ్వకాలకు పాల్పడడం ప్రజలందరూ ఖండించాలని అన్నారు. తక్షణం లంక భూములు తవ్వకాలను నిలుపుదల చేయాలని, ప్రోక్లైనర్‌ను స్వాధీనం చేసుకోవాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో తహశీల్దార్ బి.అనిత కుమారికి వినతిపత్రం సమర్పించారు. సిపిఎం జిల్లా నాయకుడు ఎస్.వెంకటేశ్వరరావు, మాదాసు నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

దిగ్గజ బాక్సర్ ఫోరెమాన్ కన్నుమూత



టెక్సాస్: దిగ్గజ అమెరికా బాక్సర్ జార్జ్ ఫోరెమాన్(76) కన్నుమూశారు. రెండుసార్లు ప్రపంచ హెవీ వెయిట్ బాక్సింగ్ చాంపియన్ జార్జ్ ఫోరెమాన్ శుక్రవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. జార్జ్ మరణానికి సంబంధించిన వివరాలు తెలియాల్సి ఉంది. బాక్సింగ్‌కు గుడ్‌బై చెప్పిన తర్వాత జార్జ్.. క్రైస్తవ మత బోధకుడిగా సేవలందించారు. అమెరికాలోని టెక్సాస్‌లో 1949లో జన్మించిన జార్జ్... యవ్వనంలో బాక్సింగ్ మీద దృష్టి సారించాడు. తొలి టైటిల్ వేటలో మహ్మద్ అలీ చేతిలో కంగుతిన్న జార్జ్ 19ఏళ్లకు తన శక్తిని ప్రపంచానికి చాటాడు. తన పంచ్ వపవర్ చూపిస్తూ.. 1968లో జరిగిన ఒలింపిక్స్‌లో స్వర్ణ పతకం గెలుపొందాడు. కెరియర్‌లో 76 మ్యాచుల్లో జార్జ్ విజేతగా నిలవగా.. వాటిలో ఏకంగా 68సార్లు నాకౌట్ చేయడం విశేషం. 28 ఏళ్లకే ఆటకు అల్విదా పలికి అందర్నీ ఆశ్చర్యపరిచిన ఈ స్టార్ బాక్సర్ హాల్ ఆఫ్ ఫేమ్‌లో చోటు దక్కించుకున్నాడు.

కోకో గింజలు కొనుగోలు చేయాలి

- 24, 25 తేదీల్లో ధర్నాలు, రాస్తారోకోలు
- కోకో రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు రామకృష్ణ, శ్రీనివాస్

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

కోకో గింజలు కొనుగోలు చేయాలని, అంతర్జాతీయ మార్కెట్ ప్రకారం ధర ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 24, 25 తేదీల్లో మండలాల్లో నిర్వహించే ధర్నాలు, రాస్తారోకోలో కోకో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోకో రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొల్లు రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి కె.శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మండలంలోని చొదిమెళ్లలో కోకో రైతుల సంఘం నాయకులు శనివారం పర్యటించి కోకో రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ధర్నాలు, రాస్తారోకో కార్యక్రమాలు జయప్రదం చేయాలని కోరుతూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బొల్లు రామకృష్ణ, కె.శ్రీనివాస్ మాట్లాడుతూ.. కోకో గింజల కొనుగోలు, ధర సమస్యలపై ఉద్యాన శాఖ రాష్ట్ర డైరెక్టర్ సమక్షంలో చర్చలు జరిగినా కోకో రైతులకు న్యాయం జరగలేదన్నారు. రోజురోజుకూ ధర తగ్గించి వేయడంతో కోకో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు అమలు చేయని నాణ్యతా ప్రమాణాలు ముందుకు తీసుకొచ్చి కోకో రైతులను కంపెనీలు మోసగించడం దారుణమని విమర్శించారు. అన్ సీజన్ కోకో గింజలు కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బందులకు గురి చేయడం తగదన్నారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని కోకో గింజల కొనుగోలు, ధర సమస్యలు పరిష్కరించాలని కోరారు. ధరల స్థిరీకరణ నిధి పథకం వర్తింపజేసి కోకో రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోకో రైతు సంఘం నాయకులు కోనేరు సతీష్ బాబు, పి.నాని, పి.సుధాకర్, పలువురు కోకో రైతులు పాల్గొన్నారు.

అమెరికా చట్టాలకు కట్టుబడి ఉండండి

- భారతీయ విద్యార్థులకు కేంద్రం సూచన

న్యూఢిల్లీ : అమెరికాలోని భారతీయ విద్యార్థులు అక్కడి చట్టాలకు కట్టుబడి ఉండాలని భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ శుక్రవారం సూచించింది. ఇటీవల ఇద్దరు భారతీయ విద్యార్థుల విషయంలో చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో ఈ సూచన జారీ చేసింది. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా అమెరికాలోని భారత ఎంబసీ, కాన్సులేట్ కార్యాలయాలు సాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నాయని వివరించింది. వీసాలు, వలస విధానాలపై నిర్ణయాలు పూర్తిగా ఆయా దేశాల విచక్షణాధికారానికి సంబంధించినవనీ, వాటిని పాటించాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని స్పష్టం చేసింది. వాషింగ్టన్ డీసీలోని జార్జ్‌టౌన్ యూనివర్సిటీలో పోస్ట్ డాక్టోరల్‌గా ఉన్న బదర్‌ఖాన్ సురి విశ్వవిద్యాలయంలో హమాస్‌కు మద్దతుగా ప్రచారం చేస్తున్నాడని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ అధికారులు ఆరోపించిన సంగతి తెలిసిందే. దీంతో అతడి వీసాను రద్దు చేయడమే గాక.. గత సోమవారం వర్జీనియాలోని నివాసం నుంచి అతడిని అదుపులోకి తీసుకున్నారు. అయితే తర్వాత అతడికి తాత్కాలిక ఉపశమనం లభించింది. తదుపరి ఉత్తర్వులు జారీ చేసేవరకు అతడి బహిష్కరణకు వీల్లేదని వర్జీనియా కోర్టు తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. అలాగే పాలస్తీనా అనుకూల నిరసనల్లో చురుగ్గా పాల్గొన్నందుకు భారతీయ విద్యార్థిని రంజనీ శ్రీనివాసన్ వీసా రద్దయిన విషయం విదితమే. తీవ్రవాద సంస్థ హమాస్‌కు మద్దతు తెలిపేలా ఆమె కార్యకలాపాలు ఉన్నాయని పేర్కొంటూ అమెరికా ఈ చర్య తీసుకుంది. వీసా ఈనెల 5న రద్దు కావడంతో ఆమె తనకు తానుగా అమెరికాను వీడారు. ఈ వరుస పరిణామాలపై కేంద్ర ప్రభుత్వం స్పందించింది. వారిద్దరూ సహాయం కోసం అమెరికాలోని భారత దౌత్య కార్యాలయాన్ని సంప్రదించలేదని విదేశాంగ శాఖ కార్యదర్శి రణధీర్ జైస్వాల్ వెల్లడించారు.

ఆన్‌లైన్ గేమింగ్ వెబ్‌సైట్స్‌పై కేంద్రం కొరడా

- 357 వెబ్‌సైట్స్ బ్లాక్..!

న్యూఢిల్లీ : ఆన్‌లైన్ గేమింగ్ వెబ్‌సైట్లపై కేంద్రం కొరడా ఝుళిపించింది. జీఎస్టీ ఇంటెలిజెన్స్ అధికారులు అక్రమ ఆఫ్‌షోర్ ఆన్‌లైన్ గేమింగ్ సంస్థల 357 వెబ్‌సైట్‌లను బ్లాక్ చేశారు. దాదాపు 2,400 బ్యాంక్ ఖాతాలను అటాచ్ చేశారు. ఆర్థిక మంత్రిత్వ శాఖ ఈ విషయాన్ని తెలిపింది. రూ.126 కోట్లను ఫ్రీజ్ చేసినట్టు పేర్కొన్నది. మనీ గేమింగ్ ప్లాట్‌ఫామ్స్‌తో అప్రమత్తంగా ఉండాలనీ, వాటిని ఎవరూ వినియోగించొద్దని డీజీజీఐ సూచించింది.

కొన్ని సంస్థలను నమోదు చేయకుండా, ఆదాయాన్ని దాచిపెడుతూ జిఎస్‌టి ఎగవేతలకు పాల్పడుతున్న చట్టవిరుద్ధమైన ఆన్‌లైన్ మనీ గేమింగ్ ప్లాట్‌ఫామ్స్‌పై చర్యలు తీసుకున్నామనీ, 357 వైబ్‌సైట్స్‌ని ఐటీశాఖ సమన్వయంతో బ్లాక్ చేసినట్టు మంత్రిత్వశాఖ పేర్కొన్నది. బెట్టింగ్, గ్యాంబ్లింగ్‌కు పాల్పడుతోన్న సుమారు 700 సంస్థలపై నిఘా వేసినట్టు వివరించింది.

దేశం వెలుపల ఈ తరహా సంస్థలు నడుపుతోన్న పలువురు భారతీయులపై డీజీజీఐ మరో ఆపరేషన్ చేపట్టి.. వారికి సంబంధించిన 166 ఖాతాలను బ్లాక్ చేసింది. ఈ సందర్భంగా ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నది. చాలామంది బాలీవుడ్ ప్రముఖులు, క్రికెటర్లు సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్స్ ఈ ప్లాట్‌ఫామ్స్‌కు ప్రచారం నిర్వహిస్తున్నట్టుగా గుర్తించినట్టు పేర్కొన్నది. ఈ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలనీ, ఆ ప్లాట్‌ఫామ్స్ వ్యక్తుల ఆర్థిక భద్రతను దెబ్బతీసే అవకాశం ఉన్నదనీ, దేశ భద్రతను దెబ్బతీసే కార్యకలాపాలకు అవి పరోక్షంగా మద్దతు ఇచ్చే అవకాశాలున్నాయని ఆర్థిక మంత్రిత్వ శాఖ వివరించింది.

బిజెపి నాయకుడి దారుణం

- భార్య, పిల్లలపైనే కాల్పులు
- కుమార్తె, కుమారుడు మృతి
- యూపిలోని సహరాన్‌పూర్‌లో ఘటన

లక్నో: ఉత్తరప్రదేశ్‌లో దారుణం చోటు చేసుకున్నది. భార్య, పిల్లలపైనే బిజెపి నేత కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో కుమార్తె, కుమారుడు మరణించారు. భార్య, మరో కుమారుడి పరిస్థితి విషమంగా ఉంది. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు ఆ బిజెపి నేతను అరెస్ట్ చేశారు. బిజెపి పాలిత రాష్ట్రం యూపీలోని సహరాన్‌పూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. సంగతేడ గ్రామానికి చెందిన బిజెపి కార్యవర్గ సభ్యుడు యోగేష్ రోహిల్లా శనివారం దారుణానికి పాల్పడ్డాడు. భార్య, ముగ్గురు పిల్లలపై గన్‌తో కాల్పులు జరిపాడు. కాగా, అనంతరం యోగేష్ రోహిల్లా పోలీసులకు ఫోన్ చేశాడు. భార్య, పిల్లలపై కాల్పులు జరిపినట్టు చెప్పాడు. దీంతో పోలీసులు అక్కడకు చేరుకున్నారు. కాల్పుల్లో ఒక కుమారుడు, 11 ఏళ్ల కుమార్తె మరణించినట్టు గుర్తించారు. భార్య, మరో కుమారుడ్ని సహారన్‌పూర్ జిల్లా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వారి పరిస్థితి విషమంగా ఉన్నట్టు పోలీస్ అధికారి తెలిపారు.

మరోవైపు సంఘటనా స్థలంలోనే ఉన్న బిజెపి నేత యోగేష్ రోహిల్లాను పోలీసులు అరెస్ట్ చేశారు. కాల్పులకు వినియోగించిన గన్‌ను స్వాధీనం చేసుకున్నారు. భార్యపై అనుమానంతో ఈ కాల్పులకు ఆయన పాల్పడినట్టు పోలీస్ అధికారి తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు వెల్లడించారు. ఈ కాల్పుల సంఘటనకు సంబంధించిన వీడియో క్లిప్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. నిందితుడిని కఠినంగా శిక్షించాలని మహిళా సంఘాలు యోగి సర్కారును డిమాండ్ చేశాయి.

దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర నష్టం

• న్యాయసమ్మతమైన, నిష్పాక్షికమైన డీలిమిటేషన్ కావాలి • పన్నుల్లో వాటాకూ ముప్పే • జెఎసి సమావేశంలో నేతలు

చెన్నై : జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన జరిపితే దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతాయని పలువురు ముఖ్యమంత్రులు, పలు పార్టీల నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. రాజకీయాలకు అతీతంగా దీనిని ముక్తకంఠంతో వ్యతిరేకించాలని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ కోరారు. నియోజకవర్గాలపై కేంద్రం చేస్తున్న ప్రకటనలు గందరగోళానికి ఆస్కారమిస్తున్నాయని చెప్పారు. వచ్చే సంవత్సరం లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుందని గుర్తు చేస్తూ భారత సమాఖ్య మూలాలను పరిరక్షించే దిశగా ఈ సమావేశం చరిత్రలో నిలిచిపోతుందని స్టాలిన్ అన్నారు. పార్లమెంటులో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గిపోతే వాటి రాజకీయ శక్తి కూడా క్షీణిస్తుందని చెప్పారు. జాతి దృష్టిని ఆకర్షించేందుకు అవసరమైన రాజకీయ బలం లేకపోవడం వల్లనే న్యాయాన్ని కోరుతున్న రాష్ట్రాల అభిప్రాయాలను బేఖాతరు చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రాలకు తగినంత రాజకీయ బలం లేకపోవడం వల్లనే కేంద్రం ఉదాసీనంగా వ్యవహరిస్తోందని, మణిపూర్‌లో గత రెండు సంవత్సరాలుగా కొనసాగుతున్న హింసాకాండే ఇందుకు ఉదాహరణ అని చెప్పారు. 'పార్లమెంటులో దక్షిణాది రాష్ట్రాలకు ప్రాతినిధ్యం తగ్గితే అనేక అనర్థాలు జరుగుతాయి. కేంద్రం నుండి మనకు న్యాయంగా రావాల్సిన నిధుల కోసం పోరాడాల్సి వస్తుంది. మన అంగీకారంతో నిమిత్తం లేకుండా ఆమోదించే చట్టాలు చేస్తారు. మనల్ని అర్థం చేసుకోలేని వారు తీసుకునే నిర్ణయాలు మన ప్రజలపై తీవ్ర ప్రభావం చూపుతాయి. విద్యార్థులు అవకాశాలు కోల్పోతారు. రైతులకు మద్దతు లభించదు. మన సంప్రదాయాలు, గుర్తింపు, అభివృద్ధి ప్రమాదంలో పడతాయి. సామాజిక న్యాయం దెబ్బతింటుంది. మహిళా సాధికారత ఎదురు దెబ్బలు తగులుతాయి. స్వదేశంలోనే రాజకీయంగా బలహీనులం అవుతాము. ఎన్నో, ఎన్నో నష్టపోతాం' అని అన్నారు. రాష్ట్రాలకు స్వయం ప్రతిపత్తి ఉన్నప్పుడే నిజమైన సమాఖ్య స్ఫూర్తి కొనసాగుతుందని స్టాలిన్ అన్నారు. 'గతంలో అనేక సందర్భాలలో ముప్పు ఎదురైనప్పుడు ప్రజాస్వామిక శక్తులు వాటిని నివారించాయి. ఇప్పుడు కూడా మనం అలాంటి సవాళ్లు, ముప్పునే ఎదుర్కొంటున్నాం' అని ఆయన హెచ్చరించారు. పునర్విభజన ప్రక్రియతో దక్షిణాది రాష్ట్రాలలో సీట్ల సంఖ్య తగ్గుతుందని ప్రధాని నరేంద్ర మోడీ అంగీకరించారని, అయినా దానిని కోరుకుంటున్నారని విమర్శించారు. రాష్ట్రాల హక్కులను బిజెపి ఎప్పుడూ హరిస్తూనే ఉంటుందని, తమ ఉద్దేశాలను నెరవేర్చుకునేందుకు ఇప్పుడు పునర్విభజనను ముందుకు తెస్తోందని అన్నారు. ఈ ముప్పును గుర్తించిన తమిళనాడు పునర్విభజనను వ్యతిరేకించడంలో అసాధారణ ఐక్యతను

సమావేశానికి హాజరైన స్టాలిన్, పినరయి విజయన్, రేవంత్‌రెడ్డి, భగవంత్‌మాన్, డికె శివకుమార్, కెటి రామారావు తదితరులు

చాటుతోందని, దేశ ప్రజాస్వామ్యాన్ని, ఫెడరలిజాన్ని రక్షించేందుకు ఇదే విధమైన ఐక్యతను చాటాలని జెఎసి నేతలను కోరారు. న్యాయసమ్మతమైన, నిష్పాక్షికమైన పునర్విభజన చేపట్టే వరకూ పోరాటాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. 'ఏది ఏమైనా సరే. ఈ సమావేశానికి హాజరైన రాష్ట్రాలన్నీ మన పార్లమెంటరీ ప్రాతినిధ్యం తగ్గిపోకుండా చూడాల్సిందే' అని స్పష్టం చేశారు. పునర్విభజనతో లోక్‌సభలో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గబోదని కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యను స్టాలిన్ ప్రస్తావిస్తూ ఆ హామీలో విశ్వసనీయత ఏముందని, పైగా రాజకీయ అస్పష్టతతో ఉందని అన్నారు. ఆయన ఓ బహిరంగసభలో ప్రకటన చేశారే తప్ప పార్లమెంటులో కాదని గుర్తు చేశారు.

జాతీయ జనాభా విధానాన్ని అమలు చేయడమే నేరమా? డీలిమిటేషన్ పన్నుల్లో వాటాకూ ముప్పే : పినరయి విజయన్

జెఎసి భేటీలో ప్రసంగించిన కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ కేంద్రంలో బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 'జనగణన తర్వాత పునర్విభజన చేపడితే ఉత్తరాది రాష్ట్రాలలో సీట్ల సంఖ్య గణనీయంగా పెరుగుతుంది. పార్లమెంటులో దక్షిణాది రాష్ట్రాలకు ప్రాతినిధ్యం బాగా తగ్గిపోతుంది. ఇది బిజెపికే ఉపయోగం. ఎందుకంటే ఉత్తరాదిన వారి ప్రభావం ఎక్కువ. కేవలం జనాభా ఆధారంగా పునర్విభజన జరిపితే కేరళ, ఇతర దక్షిణాది రాష్ట్రాలు బాగా నష్టపోతాయి. ఎందుకంటే చివరిసారిగా 1973లో పునర్విభజన చేపట్టినప్పటి నుండి మనం జనాభాను నియంత్రిస్తున్నాం' అని వివరించారు. 1976వ సంవత్సరపు జాతీయ జనాభా విధానాన్ని దక్షిణాది రాష్ట్రాలు సమర్థవంతంగా అమలు చేశాయని పినరయి తెలిపారు. ఆ లక్ష్యాన్ని సాధించి మరింత ముందుకు పోతున్నందుకు కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు దక్షిణాది రాష్ట్రాలను శిక్షిస్తోందని విమర్శించారు. 'ఇప్పుడు మీ జనాభా తక్కువగా ఉంది. కాబట్టి మీకు తక్కువ నిధులు, ప్రాతినిధ్యం సరిపోతాయి' అన్నట్లుగా వారి వైఖరి ఉన్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాగైనా పునర్విభజనను చేపట్టాలని నరేంద్ర మోడీ ప్రభుత్వం భావిస్తున్నట్లయితే అది జనాభా ప్రాతిపదికన కాకూడదని, దక్షిణాది రాష్ట్రాలు పార్లమెంటులో తమ దామాషా వాటా సీట్లను నిలుపుకునేలా చూడాలని సూచించారు. 'మన రాష్ట్రాలు నిష్పత్తి ఆధారంగా అదనపు సీట్లు పొందుతాయని కేంద్రం వాదిస్తోంది. ఈ నిష్పత్తి పంపిణీ అనేది ప్రస్తుత పార్లమెంట్ స్థానాల సంఖ్యను బట్టి జరుగుతుందా లేక జనసంఖ్యను బట్టి జరుగుతుందా అనే దానిపై కేంద్రం స్పష్టత ఇవ్వలేకపోతోంది' అని అన్నారు. జనాభా నియంత్రణ చర్యలను అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలను శిక్షించడానికి పునర్విభజనను ఓ మార్గంగా చూడరాదని పినరయి కోరారు. కేంద్రం నుండి రావాల్సిన పన్ను వాటాను తగ్గించడం ద్వారా దక్షిణాది రాష్ట్రాలను కేంద్రం ఇప్పటికే శిక్షిస్తోందని ఆయన అన్నారు.

'పదవ ఆర్థిక కమిషన్ ఉన్నప్పుడు కేరళ వాటా 3.875 శాతం. ఇప్పుడు 15వ ఆర్థిక కమిషన్‌లో అది నామమాత్రంగా 1.925 శాతానికి పడిపోయింది. జనాభా నియంత్రణ చర్యలను సమర్థవంతంగా అమలు చేయడం వల్ల ప్రజారోగ్యంపై ఖర్చు పెరిగింది. నిధులు బదిలీ చేసేటప్పుడు దీనిని ప్రత్యేకంగా పరిశీలించడం లేదు' అని చెప్పారు.

దక్షిణాది రాష్ట్రాల పార్లమెంటరీ ప్రాతినిధ్యం మరింత తగ్గిపోతే పన్నుల్లో వాటి వాటా కూడా మరింత క్షీణిస్తుందని పినరయి ఆందోళన వ్యక్తం చేశారు. 'మనం అసాధారణ పరిస్థితిని ఎదుర్కోవాల్సి ఉంటుంది. నిధులలో మనకు న్యాయసమ్మతంగా రావాల్సిన వాటా, దానిని డిమాండ్ చేయడం కోసం రాజకీయంగా మనం విప్పాల్సిన గళం... ఈ రెండూ తెలిపోతాయి' అని అన్నారు. కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, ఒడిశా, పశ్చిమ బెంగాల్, పంజాబ్ రాష్ట్రాలు సంఘటితంగా నిరసన తెలపాల్సిన అవసరం ఉన్నదని విజయన్ చెప్పారు.

దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యాన్ని 24 శాతం నుంచి 33 శాతానికి పెంచాలి : రేవంత్‌రెడ్డి

దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యాన్ని 24 శాతం నుంచి 33 శాతానికి పెంచాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఉన్న 543 సీట్లలో 130 సీట్లకే దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం పరిమితమని, అంతకంటే తగ్గితే భారతదేశ రాజకీయ రంగంలో ప్రేక్షకపాత్రకు పరిమితం కావాల్సి వస్తుందని అన్నారు. 'తెలంగాణ నుంచి పన్నుల రూపంలో కేంద్రానికి భారీగా చెల్లిస్తున్నా.. తక్కువ మొత్తంలో తిరిగి పొందుతున్నాం. రూపాయి చెల్లిస్తే.. తెలంగాణకు 42 పైసలు తిరిగొస్తున్నాయి. తమిళనాడుకు 26 పైసలు, కర్ణాటకకు 16 పైసలు, కేరళకు 49 పైసలు మాత్రమే లభిస్తున్నాయి. బీహార్ మాత్రం రూపాయికి రూ.6.06 పొందుతోంది. ఉత్తర ప్రదేశ్‌కు రూ.2.03, మధ్యప్రదేశ్‌కు రూ.1.73 మేర లభిస్తోంది" అని రేవంత్‌రెడ్డి వివరించారు. 1976లో లోక్‌సభ సీట్లు పెంచకుండానే డీలిమిటేషన్ చేపట్టారని, ప్రధాని మోడీ కూడా లోక్‌సభ సీట్లు పెంచకుండా దీనిని చేపట్టాలని అన్నారు. హైదరాబాద్‌లో సమావేశం, బహిరంగ సభ నిర్వహించేందుకు రేవంత్‌రెడ్డి సుముఖత వ్యక్తం చేయడంతో సమావేశం అందుకు తీర్మానించింది.

ఒరిస్సా మాజీ ముఖ్యమంత్రి, బిజెడి అధ్యక్షుడు నవీన్ పట్నాయక్ వీడియో కాన్ఫరెన్స్‌లో సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ లోక్‌సభలో సీట్ల సంఖ్యను నిర్ణయించడానికి జనాభా మాత్రమే ప్రామాణికం కాకూడదని అన్నారు. డీలిమిటేషన్ ప్రక్రియ ప్రారంభమయ్యే ముందు అన్ని పార్టీలతో వివరణాత్మక చర్చ జరగాలని డిమాండ్ చేశారు. జనాభా గణాంకాల ఆధారంగానే డీలిమిటేషన్ చేయడం వల్ల జాతీయ ప్రాధాన్యతలకు అనుగుణంగా జనాభా నియంత్రణకు కృషి చేసిన రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు.

కర్ణాటక డిప్యూటీ సిఎం డికె శివకుమార్ మాట్లాడుతూ దక్షిణ భారతదేశం ఎల్లప్పుడూ జనాభా లెక్కల నిబంధనలు, కుటుంబ నియంత్రణ విధానాలను సమర్థించిందని, దీనిని ప్రగతిశీల ప్రాంతంగా మార్చిందని పేర్కొన్నారు. ఆర్థికంగా, అక్షరాస్యతపరంగా స్థిరంగా ముందున్నామని, ఎల్లప్పుడూ తమ ప్రయోజనాలను మాత్రమే కాకుండా, జాతీయ ప్రయోజనాలను కూడా కాపాడుకున్నామని అన్నారు.

స్కాలర్ ప్రిని శివానందన్‌కు ఐద్వా సంఘీభావం

● 24న స్టూడెంట్స్ మార్చ్‌కు మద్దతు

న్యూఢిల్లీ : జాతీయ విద్యా విధానం అమలుకు వ్యతిరేకంగా గతేడాది ఏప్రిల్‌లో ప్రోగ్రెసివ్ స్టూడెంట్స్ ఫోరం నిర్వహించిన జాతీయ ర్యాలీలో పాల్గొన్నందుకు టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ (టిఐఎస్ఎస్) నుంచి దళిత పిహెచ్‌డి స్కాలర్ రాందాస్ ప్రిని శివానందన్‌కు రెండేళ్లపాటు సస్పెండ్ చేయడాన్ని ఐద్వా నిరసించింది. ఆమెకు సంపూర్ణ సంఘీభావం తెలిపింది. టిఐఎస్ఎస్ డెవలప్‌మెంట్ స్టడీస్ విభాగం స్కాలర్ ప్రిని శివానందన్ 'జాతి వ్యతిరేకి' అంటూ జారీ చేసిన సస్పెన్షన్ ఉత్తర్వు పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని, ప్రభుత్వ అన్యాయమైన విధానాలకు వ్యతిరేకంగా నిరసన తెలిపే ప్రజాస్వామ్య హక్కుపై దాడి అని ఐద్వా విమర్శించింది. ఈ సస్పెన్షన్‌కు వ్యతిరేకంగా బాంబే హైకోర్టులో శివానందన్ సవాల్ చేసినా దురదృష్టవశాత్తూ ఈ నెల 12న ఆ పిటిషన్‌ను కొట్టివేసిందని ఐద్వా తెలిపింది. టిఐఎస్ఎస్ చట్టవిరుద్ధ చర్యలకు కోర్టు మద్దతు ఇచ్చినట్లయిందని, ఇది అధ్యాపకులు, విద్యార్థుల నిరసన హక్కులను హరించడానికి ధైర్యమిస్తుందని ఆవేదన వ్యక్తం చేసింది. సుప్రీంకోర్టును ఆశ్రయించాలని శివానందన్ యోచిస్తున్నట్లు తెలిపింది. 'ప్రతి ఒక్కరికీ విద్య, ఉపాధి అందుబాటులోకి వచ్చేవరకూ అధ్యయనం, పోరాటం కొనసాగుతుంది' అన్న శివానందన్ వ్యాఖ్యలను ఐద్వా గుర్తు చేసింది. ఎన్ఇపి, బిజెపి - ఆర్ఎస్ఎస్ నియమించిన విద్యా సంస్థల అధిపతుల చట్టవిరుద్ధ చర్యలకు వ్యతిరేకంగా పోరాడుతున్న విద్యార్థులందరికీ ఐద్వా సంఘీభావం తెలిపింది. గత కొన్నేళ్లుగా వ్యక్తిగత వేధింపులు ఎదుర్కొంటున్నప్పటికీ శివానందన్ కొనసాగిస్తున్న పోరాటాన్ని ఐద్వా ప్రశంసించింది. ఈ నెల 24న నిర్వహిస్తున్న పార్లమెంట్‌కు యునైటెడ్ స్టూడెంట్స్ మార్చ్‌కు ఐద్వా హృదయపూర్వక మద్దతు ప్రకటించింది.

వలసదారులతో అమెరికా తీరుపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాం : కేంద్రం

న్యూఢిల్లీ : సరైన పత్రాలు లేని వలసదారుల్ని స్వదేశం పంపే సమయంలో వారిపై వ్యవహరించిన తీరుపై అమెరికా అధికారుల వద్ద భారత్ తన ఆందోళనను తీవ్రంగా వ్యక్తం చేసింది. ముఖ్యంగా మహిళలను సంకెళ్లతో బంధించడాన్ని గట్టిగా వ్యతిరేకించిందని కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ పార్లమెంట్‌లో వెల్లడించారు. ఈ నెల 21న లోక్‌సభలో అడిగిన ఒక ప్రశ్నకు మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. వలసదారులకు సంకెళ్లు వేయడాన్ని ఖండించడంతోపాటు, వారి మతపరమైన విశ్వాసాలను గౌరవించాలని తెలిపినట్లు సమాధానంలో వెల్లడించారు. ఈ ఘటనపై అమెరికా విదేశాంగ శాఖతో నిరంతర సంప్రదింపులు జరిపినట్లు చెప్పారు. లోక్‌సభలో కాంగ్రెస్ ఎంపి మనీష్ తివారీ ఈ ప్రశ్నను లేవనెత్తారు.

మంత్రి సమాధానం ఇస్తూ అమెరికా విదేశాంగ శాఖ వద్ద తమ అభ్యంతరాలను బలంగా వినిపించామని, సమాధానం ఇచ్చిందని తెలిపారు. 'వలసదారులెవర్నీ మతపరమైన తలపాగాలు తొలగించాలని ఆదేశించ లేదని, శాకాహార ఆహారం మినహా ప్రయాణ సమయంలో ఎటువంటి మతపరమైన అభ్యర్థనలు రాలేదని అమెరికా అధికారులు తెలిపినట్లు మంత్రి చెప్పారు. ఫిబ్రవరి 15, 16 తేదీల్లో భారత్‌కు వచ్చిన విమానాల్లో మహిళలు లేదా చిన్నారులను నిర్బంధించలేదని అమెరికా అధికారులు ధ్రువీకరించినట్లు తెలిపారు. వచ్చిన వలసదారుల్ని ఇంటర్వ్యూ చేసిన తరువాత కేంద్ర ఏజెన్సీలు కూడా దీనిని ధ్రువీకరించాయని మంత్రి స్పష్టం చేశారు. సరైన పత్రాలను లేని భారత్‌కు చెందిన వలసదారుల్ని ఈ ఏడాది ఫిబ్రవరి 5, 15, 16 తేదీల్లో అమెరికాలోని ట్రంప్ ప్రభుత్వం వెనక్కి పంపింది. అమృత్‌సర్‌లో ల్యాండ్ అయిన ఈ విమానాల్లో వలసదారులకు సంకెళ్లు వేసి, అమానవీయంగా వ్యవహరించడంపై తీవ్ర విమర్శలు వచ్చిన సంగతి తెలిసిందే.

అలహాబాద్ హైకోర్టు తీర్పుపై దేశవ్యాప్త ఆందోళనలు : ఐద్వా

న్యూఢిల్లీ : అత్యాచారానికి సంబంధించి అలహాబాద్ హైకోర్టు ఏకసభ్య ధర్మాసనం ఇటీవల ఇచ్చిన తీర్పును నిరసిస్తూ, ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం అప్పీలుకు వెళ్లాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళాసంఘం (ఐద్వా) పిలుపునిచ్చింది. ఈ మేరకు శనివారం ఐద్వా అధ్యక్షులు పికె శ్రీమతి, న్యాయ సలహాదారు కిర్తీ సింగ్, ప్రధాన కార్యదర్శి మరియం ధవలే శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ కేసు వివరాల ప్రకారం ఒంటరిగా వెళుతున్న 11 ఏళ్ల బాలికను బైక్‌పై ఇంటి వద్ద దింపుతామంటూ నిర్మానుష్య ప్రదేశంలోని కల్వర్ట్ కిందకు ఇద్దరు నిందితులు లాక్కెళ్లి, అత్యాచారానికి ప్రయత్నించారు. బాలిక గట్టిగా కేకలు వేయగా కుటుంబ సభ్యులు సంఘటనా ప్రాంతానికి చేరుకున్నారు. దేశవాళీ తుపాకితో వారిని భయపెట్టి నిందితులు అక్కడి నుంచి పారిపోయారు. ఈ ఘటనపై ఐపిసి, పోక్సో చట్టం కింద అత్యాచారం కేసు నమోదైంది. ట్రయల్ కోర్టు ఇద్దరు నిందితులకు సమన్లు జారీ చేయగా, నిందితులు హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు ఈ కేసు తీవ్రతను తగ్గిస్తూ బాలిక రొమ్ములు పట్టుకుని లాగడం, పైజామా తాడును తెంపడం వంటి చర్యలు అత్యాచారం కిందకు రావని, లైంగిక వేధింపులు, దుస్తులు చింపడం వంటి మైనర్ నేరం కిందకు వస్తుందని అలహాబాద్ హైకోర్టు తీర్పు ఇవ్వడం పట్ల ఐద్వా దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. మైనర్‌పై జరిపిన ఈ దారుణ చర్యలు కచ్చితంగా అత్యాచారం కిందకు వస్తాయని పేర్కొంది. హైకోర్టు జడ్జి నిందితుడికి వారెంటు కూడా జారీ చేయకపోవడాన్ని ఐద్వా ప్రముఖంగా ప్రస్తావించింది. ఈ తీర్పు పితృస్వామ్య పక్షపాతంతో కూడి ఉందని, ఒక అమాయక బాలికపై దారుణాలను తక్కువ చేసేదిగా ఉందని విమర్శించింది. హైకోర్టు తీర్పు ఈ కేసుపై మాత్రమే కాకుండా, ప్రస్తుతం విచారణలో ఉన్న ఇతర కేసులపైనా ప్రభావం చూపించే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ తీర్పుపై ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం అప్పీల్‌కు వెళ్లాలని డిమాండ్ చేసింది. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఈ తీర్పుపై అప్పీల్‌కు వెళ్లాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా ఉద్యమించాలని తమ శ్రేణులకు ఐద్వా పిలుపునిచ్చింది.

మతవిద్వేషాలను రెచ్చగొట్టేందుకే చరిత్ర వక్రీకరణ

- రచయిత, ప్రొఫెసర్ రామ్‌పునియాని విమర్శ
- చావా సినిమా అభూత కల్పన అంటూ వ్యాఖ్య

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

దేశంలో మతవిద్వేషాలను రెచ్చగొట్టేందుకే చరిత్రను వక్రీకరిస్తున్నారని ఐఐటి బాంబే రిటైర్డ్ ప్రొఫెసర్, రచయిత రామ్‌పునియాని విమర్శించారు. మహారాష్ట్రలో దేవేంద్ర ఫడ్నవీస్ సర్కారు ఔరంగజేబు సమాధిని తొలగించాలని చూస్తున్నదని అన్నారు. చావా సినిమా సైతం అభూతకల్పనలతో నిర్మించారని వ్యాఖ్యానించారు. శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో 'దేశమా.. సమాధులా.. ఏది ముఖ్యం' అనే అంశంపై వెబినార్ నిర్వహించారు. దీనికి ఎస్‌వికె కార్యదర్శి ఎస్.వినయకుమార్ సమన్వయకర్తగా వ్యవహరించారు. ఆంగ్ల ప్రసంగాన్ని తెలుగులోకి అనువదించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ రామ్‌పునియాని మాట్లాడుతూ... మహారాష్ట్ర ఎన్నికలకు ముందు నుంచే ఔరంగజేబు సమాధిని వివాదాస్పదం చేసేందుకు మతోన్మాద శక్తులు ప్రయత్నిస్తున్నాయని వ్యాఖ్యానించారు. చావా సినిమా 126 నిమిషాల నిడివితో తీశారనీ, అందులో ఔరంగజేబు, శంభాజీ మహారాజుకు సంబంధించి కాల్పనిక కథలతో చరిత్రను తప్పుగా సమాజానికి చేరేలా చేశారని అన్నారు. బాబ్రీ మసీద్ వివాదాన్ని మళ్లీ ఈసందర్భంగా తవ్వితీసే ప్రయత్నం చేశారని అన్నారు. ప్రజలను మతపరంగా రెచ్చగొట్టి రాజకీయపబ్బం గడుపుకోవాలనే ప్రయత్నాలను ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ఆఫ్ఘనిస్తాన్‌లో తాలిబాన్ అకృత్యాలను ఇక్కడ ప్రచారం చేసి మతమౌఢ్యాన్ని పెంచేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మైనార్టీలపై విరుచుకుపడుతూ భయభ్రాంతులకు గురిచేయడాన్ని తప్పుబట్టారు. మహారాష్ట్రలో అనేక సమస్యలు ఉన్నాయని, వాటిని పక్కనబెట్టి మతపరమైన అంశాలను ప్రచారంలోకి తెస్తున్నారని వివరించారు. వ్యవసాయంతోపాటు రైతుల ఇబ్బందుల పరిష్కారాన్ని వదిలేసి ఔరంగజేబు సమాధిని చర్చనీయాంశం చేస్తున్నారని చెప్పారు. సమస్యల పరిష్కారం నుంచి దృష్టి మళ్లించడానికే ఇలా చేస్తున్నారని విమర్శించారు. రాచరిక కాలంలో ముస్లిం, హిందూ రాజులు చేసిందే ఔరంగజేబు చేశారని అన్నారు. ఆయన కూడా తండ్రి, సోదరులను హతమార్చి అధికారంలోకి వచ్చారని చెప్పారు. ఈ పని హిందూ రాజు అశోకుడు సైతం చేశారని అభిప్రాయపడ్డారు. ప్రత్యేకంగా ముస్లిం రాజు అని చెప్పడంలోనే హిందువుల్లో వ్యతిరేకత పెంచే ఉద్దేశం జరుగుతున్నదన్నారు. ఔరంగజేబు మతమార్పిడులకు ఎన్నడూ పాల్పడలేదన్నారు. అశోకుడు బౌద్ధమతం పుచ్చుకున్న విషయాన్ని గుర్తు చేశారు. సంఘ వ్యతిరేక కార్యకలాపాలు జరుగుతున్నాయనే ఉద్దేశంతోనే రాజులు గుడులు, మజీద్‌లు కూలగొట్టేవారన్నారు. ఇది అందరూ చేశారన్నారు. అదే సందర్భంలో 100 దేవాలయాల నిర్మాణాలకు ఔరంగజేబు ఆర్థిక సాయం చేశారని వివరించారు. ప్రపంచంలోనే అత్యధిక జిడిపి 25 శాతం మేరకు ఔరంగజేబు పరిపాలన కాలంలో ఉండేదన్నారు. చరిత్రను దృష్టిలో పెట్టుకోవాలని సూచించారు. ఆయన దర్బార్‌లో 33 శాతం మంది హిందువులు ఉద్యోగులుగా పనిచేశారని చెప్పారు. రాజులందరికీ సామ్రాజ్య విస్తరణ ఉండేదని చెప్పారు. చరిత్రను వక్రీకరించొద్దన్నారు. హేతుబద్ధమైన చరిత్రను ప్రజలకు చెప్పాలని సూచించారు. శాస్త్రీయ అంశాలను ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం తాజా పరిస్థితుల్లో మరింత పెరిగిందని అభిప్రాయపడ్డారు.

వినోద్ కుమార్ శుక్లాకు జ్ఞానపీఠ్

న్యూఢిల్లీ : ప్రముఖ హిందీ కవి వినోద్ కుమార్ శుక్లాను ప్రతిష్టాత్మక 59వ జ్ఞాన్‌పీఠ్ అవార్డు వరించింది. దీంతో ఛత్తీస్‌గఢ్ నుంచి ఈ అవార్డును గెలుచుకున్న తొలి కవిగా 88 ఏళ్ల వినోద్ కుమార్ శుక్లా రికార్డులకెక్కారు. ఈ అవార్డును అందుకుంటున్న 12వ హిందీ కవిగా నిలిచారు. ఈ అవార్డు కింద రూ.11 లక్షల నగదు, సరస్వతి దేవీ కాంస్య విగ్రహం, ఒక ప్రశంసా పత్రం అందజేస్తారు. ప్రముఖ కథకురాలు, జ్ఞానపీఠ అవార్డు గ్రహీత ప్రతిభా రే నేతృత్వంలో జరిగిన అవార్డు ఎంపిక కమిటీ సమావేశంలో వినోద్ కుమార్ శుక్లా పేరును ఖరారు చేశారు. 'ఛత్తీస్‌గఢ్ నుండి ఈ అవార్డును అందుకున్న మొదటి రచయిత వినోద్ కుమార్ శుక్లా. హిందీ సాహిత్యం, సృజనాత్మకత, విలక్షణమైన రచనా శైలికి శుక్లా చేసిన అద్భుతమైన కృషికి గాను ఈ అవార్డు ప్రదానం చేస్తున్నారు' అని కమిటీ ఒక ప్రకటనలో తెలిపింది. 'దీవార్ మే ఏక్ ఖిర్కీ రహతీ థి' పుస్తకానికి 1999లో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డును శుక్లా అందుకున్నారు. 'నౌకర్ కి కమీజ్' (1979), 'సబ్ కుచ్ హోనా బచా రహేగా' (1992) వంటి రచనలు గుర్తింపు తెచ్చాయి. తనకు ఇలాంటి గుర్తింపు లభిస్తుందని ఎప్పుడూ ఊహించలేదంటూ శుక్లా ఆనందం వ్యక్తం చేశారు.



వర్క్ - లైఫ్ బ్యాలెన్స్ మా హక్కు

- కార్మిక చట్టాలను అమలు చేయాల్సిందే
- బెంగళూరులో ఐటి ఉద్యోగుల ఆందోళన

బెంగళూరు : ఆరోగ్యవంతమైన రీతిలో పని - జీవితం మధ్య సమతుల్యత (వర్క్-లైఫ్ బ్యాలెన్స్) వుండాలని, ఇది ప్రతి ఉద్యోగి హక్కు అని ఐటి ఉద్యోగులు నినదించారు. కార్మిక చట్టాలను అమలు చేయాలని, పనిగంటలను క్రమబద్ధీకరించాలని, రైట్ టు డిస్‌కనెక్ట్‌ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 9న ఐటి హబ్ అయిన బెంగళూరులో వందల సంఖ్యలో టెక్ వర్కర్లు నిరసనలు నిర్వహించారు. 'మేం ఇక బానిసలం కాదు.' అని వారు నినదించారు. కర్ణాటక రాష్ట్ర ఐటి, ఐటి అనుబంధ రంగాల ఉద్యోగుల యూనియన్ (కెఐటియు) ఆధ్వర్యాన బెంగళూరులోని ఫ్రీడమ్ పార్క్ వద్ద ఐటి ఉద్యోగులు అరుణ పతాకాలు చేబూని నిరసన చేపట్టారు. నారాయణమూర్తి చిత్రపటాన్ని దగ్ధం చేశారు. పోలీసులు వెంటనే రంగంలోకి దిగి వారి ప్రయత్నాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. జూనియర్లు, సీనియర్లు, పురుషులు, మహిళలనే తేడా లేకుండా వందలాదిగా ఐటి రంగ ఉద్యోగులు ఈ ఆందోళనలో పాల్గొన్నారు. తమ డిమాండ్ల పరిష్కారానికి ఇక పోరుబాటన సాగాలని వారు తీర్మానించారు. ఈ సందర్భంగా నాయకులు, ఉద్యోగులు తమ అభిప్రాయాలను పరస్పరం పంచుకున్నారు.

పోరుబాటకు సిద్ధం

వారానికి 70 గంటలు పని చేయాలని ఇన్ఫోసిస్ నారాయణమూర్తి పిలుపునిచ్చిన నేపథ్యంలో ఐటి రంగంలో పని విధానం పట్ల దేశవ్యాప్తంగా తీవ్రంగా చర్చ జరుగుతోంది. ఐటి ప్రముఖులు పలువురు పలు రకాలుగా దీనిపై తమ అభిప్రాయాలు వెలిబుచ్చుతున్నారు. ఐటి పరిశ్రమలకు కేంద్రంగా మారిన బెంగళూరులో ఐటి రంగ ఉద్యోగులందరూ ఒక తాటిపైకి వచ్చి తమ డిమాండ్ల పరిష్కారానికి పోరు బాట చేపట్టేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటివరకు కార్మిక చట్టాలకు ఐటి రంగం మినహాయింపుగా వుంది. రోజుకు 14గంటలు పనిచేయాలనే వాదన వినిపిస్తున్న నేపథ్యంలో తమకు కూడా కార్మిక చట్టాలు కావాలని ఉద్యోగులు కోరుతున్నారు.

ఇంటికి పనిని మోసుకెళ్తున్నాం

సాఫ్ట్‌వేర్ డెవలపర్‌గా పనిచేస్తున్న సాహిల్ మాట్లాడుతూ కాగితంపై తన పనిగంటలు తొమ్మిదిగా వుంటుందని, కానీ దాదాపు 12 గంటలు పనిచేస్తానని చెప్పారు. ఇంటికి వచ్చినా కూడా బాస్‌లు ఫోన్ చేస్తూనే వుంటారని, మరింత పని అప్పగిస్తూనే వుంటారని ఆవేదన వ్యక్తం చేశారు. ఓవర్‌టైమ్ పనిచేసినా దానికి చెల్లించేదేమీ వుండదన్నారు. ఇలాంటి పరిస్థితుల వల్ల సృజనాత్మకత సన్నగిల్లుతుందని అన్నారు. అయితే ఉద్యోగులను పిండేసి లాభాలు ఆర్జించుకోవడంపైనే ఐటి కంపెనీల దృష్టి వుంటోందని విమర్శించారు. నెల రోజుల పనిని 15రోజుల్లో చేయాలని అప్పగిస్తారని మరో ఉద్యోగి మహేష్ చెప్పారు. ఇంటికి పనిని మోసుకెళ్లడమే అవుతోందని ఆయన తెలిపారు.

తొలుత ఐటి ఉద్యోగుల ప్రదర్శనను ఉద్దేశించి కెఐటియు ప్రధాన కార్యదర్శి సుహాస్ అడిగ ప్రసంగించారు. కాంట్రాక్టులో సాధారణ నిబంధనల్లో 8 నుండి 9గంటలు పనిచేయాలని వుంటుందని, కానీ ఆ కాంట్రాక్టుల్లో ఎక్కడో కింద యాజమాన్యం నిర్ణయానుసారం పనిచేయాలని వుంటుందన్నారు. ఇటువంటి ఒప్పంద పద్ధతులను ఇండస్ట్రియల్ ఎంప్లాయిమెంట్ (స్టాండింగ్ ఆర్డర్స్) యాక్ట్ నిషేధిస్తోందని చెప్పారు. ఏకపక్షంగా యాజమాన్యం వారి నిర్ణయాలు మార్చుకోరాదని ఈ చట్టం స్పష్టంగా చెబుతోందన్నారు. కర్ణాటక ఐటి పరిశ్రమను ఈ చట్టం నుండి రాష్ట్ర ప్రభుత్వం మినహాయించిందన్నారు. కెఐటియు సలహా మండలి సభ్యుడు వసంతరాజ్ మాట్లాడుతూ 1995లో తాను ఐటి ఉద్యోగిగా వున్నప్పుడు ఐటి పరిశ్రమ ఇంకా బాల్య దశలో వుందని, కాబట్టి అదనపు శక్తి సామర్థ్యాలు అవసరమవుతాయని వాదనతో ఐటి రంగ బాస్‌లు ఈ మినహాయింపులు కోరారని చెప్పారు. 30ఏళ్లు గడిచినా కూడా వారు ఇంకా అదే వాదనకు కట్టుబడ్డారని విమర్శించారు. భారతదేశంలో 50శాతానికి పైగా ఐటి రంగ నిపుణులు సగటు రోజులకు పదిన్నర గంటలకు పైగా పనిచేస్తున్నారని గతేడాది ఉద్యోగుల ఆరోగ్య బీమా సంస్థ ఆన్స్యూరిటీ, కనారా చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (కెసిసిఐ) ఒక సంయుక్త నివేదికలో పేర్కొన్నాయి. దీనివల్ల అనేక అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేసింది.

కార్పొరేట్ బానిసలం కాదు...

పనికి, జీవితానికి మధ్య సమతుల్యత పాటించాలనే హక్కును అమలు చేయాలన్న యూనియన్ డిమాండ్‌కు జీవించే హక్కుతో దగ్గర సంబంధముందని మరో ఉద్యోగి రష్మి అన్నారు. తామేమీ కార్పొరేట్ బానిసలం కాదని కెఐటియు కమిటీ సభ్యులు రామ్ స్పష్టం చేశారు. బ్యాంకింగ్, రవాణా, ఆరోగ్య సంరక్షణ, ఇలా అన్ని కీలక రంగాలు ఐటిపై నిరంతరంగా ఆధారపడుతున్నాయని ప్రముఖ కార్మిక సంఘ నేత, కెఐటియు అధ్యక్షుడు విజెకె.నాయర్ చెప్పారు. టెక్ ఉద్యోగులందరూ సంఘటితమై, సమైక్య కార్యాచరణతో పోరుబాట సాగితే బడా కార్పొరేషన్లను, ప్రభుత్వాలపై ఒత్తిడి వస్తుందని, అప్పుడు డిమాండ్లు పరిష్కారమవుతాయన్నారు.

ఆందోళనలో పాల్గొన్న ఐటి ఉద్యోగులు

రెండు రోజుల్లో 'ఉపాధి' వేతనాలు విడుదల

(మొదటి పేజీ తరువాయి)

ప్రారంభించారు. కర్నూలు జిల్లాలో 8,500 ఫారం పాండ్లు నిర్మిస్తున్నట్లు అధికారులు తెలిపారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఉపాధి హామీ చట్టాన్ని రాజకీయ పథకంగా మార్చేశారని విమర్శించారు. తమ ప్రభుత్వం ఉపాధి, ఆర్థిక స్థిరత్వానికి ప్రాధాన్యమిస్తోందని తెలిపారు. కర్నూలు జిల్లాలో రూ.75 కోట్లతో 117 కిలోమీటర్ల సిసి రోడ్లు నిర్మించామని, రోడ్ల నిర్మాణంలో కర్నూలు జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉందని పేర్కొన్నారు. రాయలసీమను రత్నాలసీమగా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. మే నెలాఖరులోగా రాష్ట్ర వ్యాప్తంగా 1.55 లక్షల ఫారం పాండ్ల నిర్మాణం పూర్తి చేస్తామని పవన్ తెలిపారు. తద్వారా ఒక టిఎంసి నీటిని నిల్వ చేయవచ్చన్నారు.

కొణిదెల గ్రామాన్ని దత్తత తీసుకుంటా

నంద్యాల జిల్లా పగిడ్యాల మండలంలోని కొణిదెల గ్రామాన్ని దత్తత తీసుకుంటానని పవన్ కల్యాణ్ తెలిపారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు ఆ గ్రామాభివృద్ధికి తన సొంత ట్రస్ట్ నుండి రూ.50 లక్షల కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, ఎమ్మెల్యేలు గౌరు చరితారెడ్డి, గిత్త జయసూర్య, కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మరో 25 ఏళ్లు వద్దు

(మొదటి పేజీ తరువాయి)

పార్లమెంటులో సమన్వయ వ్యూహాలు రూపొందించుకొని పునర్విభజన ప్రతిపాదనను వ్యతిరేకిస్తుందని తెలిపింది. కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రస్తుత పార్లమెంట్ సమావేశాలలో ప్రధాని నరేంద్ర మోడీకి వినతిపత్రం సమర్పిస్తారు. జెఎసి సమావేశానికి హాజరైన రాజకీయ పార్టీలు తమ తమ శాసనసభలలో పునర్విభజన ప్రక్రియకు వ్యతిరేకంగా తీర్మానాలు చేసేందుకు కృషి చేస్తాయి. సమన్వయ ప్రయత్నాల ద్వారా ప్రజాభిప్రాయాన్ని సమీకరిస్తాయి. పునర్విభజన కోసం చేసే ఏ ప్రయత్నమైనా ఫెడరలిజం, ప్రజాస్వామ్య సూత్రాలకు కట్టుబడి ఉండేదిగా ఉండాలని తీర్మానంలో స్పష్టం చేశారు.

ముసాయిదా ప్రతిపాదనను డిఎంకె పార్లమెంటరీ పార్టీ నాయకురాలు కనిమొళి చదివి వినిపించారు. పునర్విభజన ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని, అందులో అన్ని రాష్ట్రాలు, రాష్ట్ర ప్రభుత్వాలు, సంబంధిత వ్యక్తులు భాగస్వాములు కావాలని ఆమె అన్నారు. ఈ సమావేశంలో కేరళ, తెలంగాణ, పంజాబ్ ముఖ్యమంత్రులు పినరయి విజయన్, ఎనుముల రేవంత్‌రెడ్డి, భగవత్ మాన్, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్, బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కెటి రామారావు, కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ కేరళ రాష్ట్ర కార్యదర్శి బినయ్ విశ్వం, బిజెడి, ఆప్ తదితర పార్టీల నేతలు పాల్గొన్నారు. తదుపరి సమావేశం హైదరాబాద్‌లో నిర్వహించేందుకు రేవంత్ రెడ్డి కోరగా, సమావేశం అంగీకరించింది.

మీకోసం

జిడ్డు పట్టిన పెనాన్ని బాగా వేడి చేసి నిమ్మ చెక్క నల్లగా అయ్యేంత వరకు రుద్దాలి. ఆ తరువాత నిమ్మకాయ రసం, ఉప్పుతో పెనాన్ని బాగా రుద్దితే జిడ్డు పోతుంది.

జీవన సౌరభం

తనకు నచ్చితే మూర్ఖుడు సైతం ఘనకార్యం సాధిస్తాడు. కానీ, వివేకి ప్రతి పనినీ తనకు నచ్చే రీతిలో మలచుకుంటాడు. ఏ పనీ అల్పమైనది కాదు.

పొగరుబోతు పాపయ్య

రామాపురంలో ఉన్న పాపయ్యకి గర్వం ఎక్కువ. పొగరుతో అందరినీ బెదిరించేవాడు. ఆ పద్ధతి మానుకొని, బాగుపడమని అమ్మానాన్న ఎంత చెప్పినా వినేవాడు కాదు. చివరకు అప్పులు చేసి ఆస్తులన్నీ అమ్ముకున్నాడు. రౌడీగా మారాడు. ఒకరోజు పక్కూరికి పయనమై వెళ్లాడు. దారి మధ్యలో బాగా ఆకలి వేసింది. జేబులో డబ్బులు లేవు. కన్పించిన దూరాన 'చికెన్ బిర్యానీ హోటల్' చూశాడు. హోటల్ యజమాని సత్తయ్య అమాయకుడు.

పాపయ్య హోటల్‌లోకి వెళ్లి చికెన్ బిర్యానీ ఆర్డర్ చేశాడు. కడుపునిండా తిన్నాడు. బిల్లు కట్టకుండా ఉండేందుకు బిర్యానీలో బొద్దింక ఉందని అబద్ధమాడాడు. ఈ విషయం అందరికీ తెలిస్తే హోటల్‌కు ఎవరూ రారని సత్తయ్య బతిమిలాడి పాపయ్యని పంపించేశాడు.

ఇంటికి వెళుతుండగా పెద్ద గాలి దుమారం లేచింది. రోడ్డు పక్క ఉన్న చెట్టు కొమ్మ విరిగి నడుస్తున్న పాపయ్య మీద పడింది. దెబ్బలు బాగా తగిలాయి. అప్పుడే హోటల్ మూసేసి వస్తున్న సత్తయ్య గాయాలతో పడి ఉన్న పాపయ్యని చూశాడు. వెంటనే తన బండిపై ఎక్కించుకొని హాస్పిటల్‌కి తీసుకెళ్లాడు.

అప్పుడు పాపయ్య సిగ్గుతో తలవొంచుకుని 'బొద్దింక పడిందని అబద్ధమాడాను. నా దగ్గర డబ్బులు లేవు. బిల్ ఎగ్గొట్టడానికే అలా చేశాను. నన్ను క్షమించు' అని సత్తయ్యతో అన్నాడు. అప్పుడు సత్తయ్య, 'ఆ విషయం నాకు తెలుసు. నువ్వు నా దగ్గరికి వచ్చి అసలు సంగతి చెప్పినా నేను నీకు ఉచితంగా భోజనం పెట్టేవాణ్ణి. ఎందుకంటే మీ అమ్మానాన్న నాకు బాగా తెలుసు. వాళ్లు ఎంతో మంచివారు. వాళ్ల దయ వల్లే నేను ఈ హోటల్ నడుపుతున్నాను. నువ్వు ఇలా తయారైనందుకు వాళ్లు బాధపడని రోజు లేదు. ఇకనైనా అబద్ధాలు ఆడడం, అప్పులు చేయడం మాని మంచి మనిషిగా ఉండు' అని చెప్పాడు. ఆ రోజు నుండి పాపయ్య మంచి మనిషిగా మారాడు.

– అన్నారం కుసుమాంజలి,
7వ. తరగతి,
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బక్రిచెప్యాల, సిద్దిపేట,
97048 65816.

నేను గీసిన బొమ్మ

తాళ్లూరి అంజలి,
2వ తరగతి,
మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,
చిల్లకల్లు మెయిన్, జగ్గయ్యపేట మండలం,
ఎన్టీఆర్ జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

రంగస్థల మాస్టారు

క్లాసు రూమ్‌లో పిల్లలకు పాఠాలు చెప్పే టీచర్లు ఇతర రంగాల్లో రాణించడం ఆషామాషీ కాదు. కొందరికే అది సాధ్యమవుతుంది. అలాంటి వారిలో ఒకరే శ్రీకాకుళం జిల్లా బుర్జా మండల జడ్పీ హైస్కూలు ఉపాధ్యాయులు బొడ్డేపల్లి శ్యామలరావు (చంద్రశేఖర్) మాస్టారు. బయాలజీ టీచర్‌గా విధులు నిర్వర్తిస్తున్న ఈ మాస్టారుకి నాటకాలు వేయడమంటే వల్లమాలిన అభిమానం. ఆ ప్రేమతోనే 25 ఏళ్లుగా ఈ రంగంలో విశేష ప్రతిభ చూపిస్తున్నారు. హార్మోనిస్టుగా, స్టేజీ ఆర్టిస్టుగా శ్యామలరావు పేరు చుట్టుపక్కల ఊళ్లల్లో అందరికీ తెలుసు. రాష్ట్రంలోనే కాక, పొరుగు రాష్ట్రాల్లో కూడా నాటకాలు వేసిన అనుభవం ఉంది. సుమారు 1800 నాటకాలు వేశారంటేనే ప్రేక్షకులు ఆయన్ని ఎంతలా ఆదరించారో అర్థం చేసుకోవచ్చు.

ప్రస్తుతం పాలకొండలో నివసిస్తున్న శ్యామలరావు కృష్ణారావు, చిన్నమ్మడు దంపతుల ఐదుగురు సంతానంలో చివరివారు. మాస్టారుకి నాటకరంగంపై ఆసక్తి ఎప్పటినుండి కలిగిందో ఆయన ఇలా వివరించారు. 'నేను పుట్టకముందు నుండే నాన్న, పెదనాన్న జోగారావు నాటకాలు వేసేవారు. వారిద్దరూ సొంతంగా ఓ ట్రూపు నిర్వహించేవారు. పౌరాణిక నాటకాలు వేయడంలో ఆ ట్రూపు మా చుట్టు పక్కల గ్రామాల్లో మంచి పేరు గడించింది. వాళ్ల దారిలో మొదట మా రెండో అన్నయ్య జనార్ధన్ నడిచారు. హార్మోనిస్ట్‌గా రాణించారు. నాకు కూడా అన్నయ్యలా సంగీతంపై ఇష్టం ఏర్పడింది. హార్మోనియం నేర్చుకున్నాను. అన్నయ్యతో కలిసి సాధన చేసేవాడ్ని' అని చిన్ననాటి జ్ఞాపకాలను శ్యామలరావు గుర్తుచేసుకున్నారు.

రంగస్థలంపై బాల్యం నుండే అభిమానం పెంచుకున్న శ్యామలరావు అంత సులువుగా ఈ రంగంలో ప్రవేశించలేదు. ఎందుకంటే 'చదువుని అశ్రద్ధ చేయొద్ద'ని తండ్రి కృష్ణారావు పిల్లలకి పదే పదే చెప్పేవారు. నాన్నపై ఉన్న గౌరవంతో శ్యామలరావు చిన్నప్పుడు స్టేజీపై ఎప్పుడూ నాటకాలు వేయలేదు. హార్మోనియం నేర్చుకున్నా, ప్రదర్శనలు ఇచ్చిందీ లేదు. అయితే ఒక పక్క తండ్రి కోరిక మేరకు ఉన్నత చదువు చదువుతూనే మరోపక్క నాటకాలపై తన అభిమానాన్ని మాత్రం ఎప్పుడూ వదులుకోలేదు.

బిఎస్‌సి డిఎడ్ పూర్తి చేసిన శ్యామలరావుకి 1997–98లో ఆముదాల వలస మండలం, గరిమెల్ల కొత్తవలస గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో ఎస్‌జిటీగా ఉద్యోగం వచ్చింది. నాన్న కోరుకున్నట్లుగా ఉన్నత ఉద్యోగం సాధించిన శ్యామలరావు అప్పటి నుండే తన క(ళ)లని నెరవేర్చుకోవడం మొదలుపెట్టారు. ఆ ప్రయాణాన్ని ఆయన ఇలా చెబుతున్నారు.

'టీచర్‌గా నా ప్రయాణం మొదలుపెట్టినప్పటి నుండే నాటకరంగంలో రాణించడం ప్రారంభించాను. మొదట హార్మోనిస్టుగా వెళ్లేవాడ్ని. ఆ తరువాత పౌరాణిక పాత్రలు వేయడం మొదలుపెట్టాను. నా ఆహార్యం, అభినయం, వాక్పటిమని ఎందరో మెచ్చుకునేవాళ్లు. అర్జునుడు హరిశ్చంద్రుని పాత్ర కొన్ని వందలసార్లు పోషించాను. ఒక గ్రామంలో నాటకం పూర్తికాకముందే మరొక గ్రామంలో నాటకం వేయమని అడిగేవారు. డేట్లు ఇవ్వమని, ఫలానా పాత్ర చేయమని ఎంతో ప్రోత్సహించేవారు. డైలాగులు చెబుతుంటే, మళ్లీ మళ్లీ అడిగి చెప్పించుకునేవారు. ఆ ఆదరణ, అభిమానం ఇప్పుడు తలచుకుంటున్నా ఎంతో సంతోషమేస్తుంది' అని మాస్టారు ఆనాటి రంగస్థల ముచ్చట్లు చెప్పారు.

పిల్లలకు పాఠాలు చెప్పే మాస్టారు నాటకాలు పట్టుకుని తిరుగుతుంటే ఎప్పుడూ, ఎక్కడా అభ్యంతరాలు రాలేదా అని అనుమానం వస్తుంది. దానికి సమాధానంగా శ్యామలరావు తనకెదురైన అనుభవాలను ఇలా పంచుకున్నారు. 'పిల్లలకు పాఠాలు చెప్పడం నా వృత్తి. ఎంతో బాధ్యతగా ఆ పని పూర్తి చేస్తాను. క్లాసు రూంలో పిల్లలతో సరదాగా ఉంటూనే పాఠాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టేలా చేయడం నాకలవాటు. నాటకాల్లో నటిస్తానని తెలిసినప్పుడు పిల్లలతో పాటు, వారి తల్లిదండ్రులు, టీచర్లు అందరూ నన్ను ప్రోత్సహించారు. సిలబస్ పూర్తవ్వని సమయంలో అదనపు క్లాసులు తీసుకున్నా ఎవరూ అభ్యంతరం చెప్పలేదు' అని తన ప్రయాణంలో సహకరించిన వాళ్లందరినీ ఆయన గుర్తుచేసుకున్నారు.

పాఠాలు చెబుతూ నాటకాలు వేయడం వీలయ్యే పనేనా! టైం ఎలా కుదురుతుంది? అందులోనూ ప్రదర్శనలు ఎక్కడంటే అక్కడికి వెళ్లాలి. రాత్రంతా మేల్కొని, తెల్లారే పాఠాలు చెప్పాలంటే ఆరోగ్యం దెబ్బతింటుంది కదా! అని చాలామంది అనుకుంటారు. వాటన్నింటికీ శ్యామలరావు మాస్టారు ఇలా సమాధానం చెబుతున్నారు. 'నాటకాలు ఎక్కువ సమయం రాత్రిపూట జరుగుతాయి. కాబట్టి క్లాసులు ముగించుకుని బ్యాగు సర్దుకుని నాటకం వేసే ప్రాంతానికి చేరుకునేవాడ్ని. రాత్రంతా మేల్కొని, తిరిగి ఊరికి వస్తుంటే నిద్రమత్తులో బైక్‌పై నుండి పడిపోయి యాక్సిడెంట్లు జరిగాయి. అయినా లెక్కచేయలేదు. విశ్రాంతి లేకుండా పనిచేయడం వల్ల గుండె ఆరోగ్యం దెబ్బతిని స్టంట్లు వేశారు. గట్టిగా మాట్లాడకూడదని చెప్పారు. అయినా నాటకాలు వేయడం మానలేదు. రంగస్థలం మీద వేషం వేసుకుని పద్యాలు చెబుతుంటే కరతాళ ధ్వనులతో ప్రేక్షకుల నుండి వచ్చే స్పందన నేను పడ్డ కష్టాన్నంతటినీ మాయం చేస్తుంది' అంటున్నారు మాస్టారు.

రంగస్థలంపై సమాజంలో ఉన్న ఆదరణపై ఆయన ఇలా చెప్పారు. 'నేను నాటకాలు వేయడం ప్రారంభించినప్పుడు ఏడాదికి 70 నుండి 80 నాటకాలు వేసేవాడ్ని. ఇప్పుడు ఆ సంఖ్య 25కి పడిపోయింది. కొన్ని గ్రామాల్లో ఆ సంస్కృతి ఇంకా ఉంది. కొన్ని ప్రాంతాల్లో మాత్రం పూర్తిగా తుడిచిపెట్టుకుపోయింది. ఆ కాలంలో నాటకాలు వినోదానికి ప్రత్యామ్నాయంగా ఉండేవి. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ఇది సోషల్‌మీడియా కాలం. అయినా అక్కడక్కడా నాటకాలకు ఆదరణ ఉంది' అంటున్నారు. ఒక్కో నాటకానికి రూ.5000 నుండి రూ.15 వేలు తీసుకునే శ్యామలరావు మాస్టారు నాటకంలో పాల్గొన్న సభ్యులందరికీ ఆ మొత్తాన్ని సమానంగా పంచేవారు. అంటే చాలా తక్కువ మొత్తానికే ప్రదర్శనలు ఇచ్చేవారు. కేవలం కళపై ఉన్న మక్కువే ఆయన్ని ఈ సుదీర్ఘ ప్రయాణం చేయించిందనొచ్చు.

రంగస్థలంపై మాస్టారు చేసిన విశేష కృషికి గాను యునైటెడ్ నేషన్ ఇంటర్నేషనల్ పీస్ కౌన్సిల్(నైజీరియా) ఆధ్వర్యంలో కోయంబత్తూర్ యూనివర్శిటీ 2024లో ఆయనకి గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. ఇంకా అనేక పౌరసన్మానాలు, ప్రశంసాపత్రాలు ఆయనకు దక్కాయి. ఈ విషయంపై ఆయన మాట్లాడుతూ 'వీటన్నింటి కంటే ప్రేక్షకుల నుండి వచ్చే స్పందనే నన్ను ఎంతో ఉత్సాహపరుస్తుంది. ఆనందపరుస్తుంది' అంటున్నారు. అందుకే ఎంతకాలమైనా శ్యామలరావు లాంటి కళాకారులు నిత్యం జనం నాల్కలపై నానుతూనే ఉంటారు. కీర్తి గడిస్తూనే ఉంటారు.

– జ్యోతిర్మయి

'వృషకర్మ' షూటింగ్‌లో నాగచైతన్య !

చందు మొండేటి దర్శకత్వంలో వచ్చిన 'తండేల్' బ్లాక్‌బస్టర్‌తో జోరుమీదున్న కథానాయకుడు నాగచైతన్య కొత్త సినిమా 'ఎన్‌జి 24' షూటింగ్‌లో బిజీ అయిపోయారు. విరూపాక్ష ఫేమ్ కార్తీక్ దండుతో కలిసి ఈ ప్రాజెక్టును చేస్తున్నారు. గత నాలుగు రోజులుగా ఈ సినిమా షూటింగ్ కొనసాగుతోంది. కథానాయిక మీనాక్షిచౌదరి. శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లు సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నాయి. ఈ ఏడాది ఆఖరులో ఈ సినిమా విడుదల చేయటానికి నిర్మాతలు ప్రణాళిక సిద్ధం చేశారు. ఈ సినిమాకు 'వృషకర్మ' అనే టైటిల్‌తోపాటుగా మరికొన్ని పరిశీలనలో ఉన్నాయి. అజనీష్ లోక్‌నాథ్ సంగీతం, శ్యామ్‌దత్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. త్వరలో ఈ సినిమా షూటింగ్ అటవీ, కొండ ప్రాంతాల్లో జరగనుంది.

వివక్ష ఉంది

సినిమా సెట్స్‌లో తనకు ఎదురైన వివక్ష గురించి కథానాయిక పూజాహెగ్డే మాట్లాడారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె ఇండస్ట్రీ గురించి ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. తోటి నటుల కారణంగా ఎప్పుడైనా ఇబ్బంది పడ్డారా? అన్న ప్రశ్నకు స్పందిస్తూ 'ఇది అన్ని పరిశ్రమల్లోనూ ఉంది. అయితే, ఒక్కో చోట ఒక్కోరకంగా ఉంటుంది. పరిస్థితులను బట్టి దాని స్థాయిలు మారిపోతూ ఉంటాయి. ఉదాహరణకు హీరో వ్యానిటీ వ్యాన్ మూవీ షూటింగ్ జరిగే సెట్‌కు పక్కనే నిలిపి ఉంచుతారు. మిగిలిన వాళ్లవి దూరంగా ఉంటాయి. మేము బరువైన కాస్ట్యూమ్స్, భారీ లెహంగాలు ధరించి సెట్ వరకూ నడుచుకుంటూ రావాలి. కొన్నిసార్లు అది చూడటానికి బాగున్నా, అంత బరువైన దుస్తులను ఈడ్చుకుంటూ వచ్చి, షాట్ అయ్యాక అలాగే వెళ్లాల్సి ఉంటుంది. ఇదొక రకమైన వివక్ష. ఇంకొన్ని సార్లు పోస్టర్‌లో మా పేరు కూడా ఉండదు. లవ్‌స్టోరీలో నటించినా ఎలాంటి గుర్తింపు ఇవ్వరు. సినిమా అనేది సమష్టి కృషి అన్న విషయం అందరూ గుర్తించాలి' అన్నారు. ఇంకా దశాబ్దాలుగా అగ్ర కథానాయకులుగా కొనసాగుతూ భారీ పారితోషికం అందుకుంటున్న వారితో కలిసి నటించినా, తనని తాను రెండో తరగతి పౌరురాలిగానే గుర్తించారని తెలిపారు. హీరోయిన్లు భారీ పారితోషికం అందుకుంటున్నారంటే ముందుగా సంతోషపడేది తానేనని చెప్పారు.

తెలుగు ప్రేక్షకులు ప్రత్యేకం

మోహన్‌లాల్ హీరోగా పృథ్వీరాజ్ సుకుమారన్ తెరకెక్కించిన చిత్రం 'ఎల్2 : ఎంపురాన్'. మార్చి 27న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానున్న నేపథ్యంలో తాజాగా హైదరాబాద్‌లో ప్రెస్‌మీట్ నిర్వహించారు. మోహన్‌లాల్, పృథ్వీరాజ్ దిల్‌రాజు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మోహన్‌లాల్ మాట్లాడుతూ 'తెలుగు చిత్ర పరిశ్రమ దేశంలోనే బెస్ట్ ఇండస్ట్రీ. నటీనటులను తెలుగు ఆడియన్స్ గౌరవించే విధానం బాగుంటుంది. నా 47 ఏళ్ల కెరీర్‌లో ఎంతోమంది తెలుగు నటీనటులతో పనిచేసే అవకాశం లభించింది. నాగేశ్వరరావుతో నటించే అవకాశం రావడం నా అదృష్టం. కేరళలో మేం అన్ని భాషల సినిమాలు చూస్తాం. ఇది సీక్వెల్ కాదు.. మేం ఈ సినిమా కథ అనుకున్నప్పుడే మూడు భాగాలు తీయాలని నిర్ణయించుకున్నాం. 'ఎల్2 : ఎంపురాన్' కోసం రెండు సంవత్సరాలు కష్టపడ్డాం. ఈ సినిమా 50 రోజుల కార్యక్రమాన్ని మీ అందరితో కలిసి సెలబ్రేట్ చేసుకోవడానికి నేను సిద్ధంగా ఉన్నా' అని అన్నారు. 'మన సినిమాలను రాజమౌళి, ప్రశాంత్ నీల్, సుకుమార్ గ్లోబల్ స్థాయికి తీసుకెళ్లారు. ఇప్పుడు ఆ వరసలో పృథ్వీరాజ్ సుకుమారన్ చేరారు' అని దిల్‌రాజు అన్నారు. ఈ సినిమాను తెలుగులో రిలీజ్ చేయనున్న దిల్‌రాజుకు పృథ్వీరాజ్ కృతజ్ఞతలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ 'దీని తెలుగు వెర్షన్ కోసం చాలా కష్టపడ్డాం. 2019లో లూసిఫర్ మొదటిభాగం పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేయలేకపోయాం. ఇప్పుడు రెండో భాగం ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నాం. టికెట్ బుకింగ్స్‌కు వస్తోన్న రెస్పాన్స్ చూసి ఆశ్చర్యపోతున్నాం' అని పృథ్వీరాజ్ ఆనందం వ్యక్తంచేశారు.

'ఎల్లమ్మ' మైల్‌స్టోన్ సినిమా

నితిన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'రాబిన్‌హుడ్'. ఈ సినిమాకు వెంకీ కుడుముల దర్శకత్వం వహిస్తున్నారు. భీష్మ సినిమా తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో ఈ సినిమా రాబోతోంది. ఈ సినిమాను మార్చి 28న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఈ సందర్భంగా చిత్రయూనిట్ వరుసగా ప్రమోషన్స్ నిర్వహిస్తోంది. ప్రమోషన్స్‌లో భాగంగా ఇంటర్వ్యూలో పాల్గొన్న నితిన్ తన అప్‌కమింగ్ ప్రాజెక్ట్ 'ఎల్లమ్మ' గురించి కొన్ని విషయాలు ప్రస్తావించారు. 'ఎల్లమ్మ నా కెరీర్ లో జయం తర్వాత అంతకంటే లోకల్ రూటెడ్(గ్రామీణ నేపథ్యంలో) సినిమాగా రాబోతుంది. నేను ఎంత బాగా యాక్టింగ్ చేస్తే నాకు అంత పేరు వస్తుంది. ఇదొక మైల్ స్టోన్ సినిమా అని చెప్పవచ్చు. ఎల్లమ్మ అనే గ్రామ దేవత నేపథ్యంలో ఈ సినిమా ఉంటుందం'టూ నితిన్ చెప్పారు. ఈ సినిమాకు బలగం దర్శకుడు వేణు ఎల్దండి దర్శకత్వం వహించబోతున్నారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు నిర్మించబోతున్నారు.

నేటి నుంచి 'శిశిరం' రెండో షెడ్యూల్

శ్రీ కృష్ణ ఆర్ట్స్ బ్యానర్‌పై కనపర్తి రత్నాకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా 'శిశిరం'. ఆదివారం నుంచి ఈ సినిమా రెండో షెడ్యూల్ ప్రారంభమవుతుందని రత్నాకర్ తెలిపారు. ఆటోనగర్‌లోని సూర్యశిల్పశాల, బుర్రిపాలెంరోడ్డులోని వివేకా సెంట్రల్ స్కూల్, జాగర్లమూడి, శేకూరు, కొలకలూరులో మూడు రోజులపాటు షూటింగ్ కొనసాగుతుందన్నారు. లిటిల్‌స్టార్ భాను ప్రకాష్, మాస్టర్ పుష్కర్, బేబి అమృత, ప్రిహాన్స్ సిస్టర్స్‌తోపాటుగా బెల్లంకొండ వెంకట్, కనపర్తి మధుకర్, సోమేష్, కోటేశ్వరరావు, గోము, వసంత యామిని, తులసి, ప్రియాంక, డాక్టర్ జీవనలత, ఆచార్య గుజ్జర్లమూడి కృపాచారి, రచయిత అయనాల మల్లేశ్వర రావు నటిస్తున్నారు.

తొలి పంచ్ బెంగళూరుదే !

- డిఫెండింగ్ చాంప్ కోల్‌కతాపై ఏడు వికెట్ల తేడాతో గెలుపు
- ఐపిఎల్ సీజన్–18

కోల్‌కతా: ఇండియన్ ప్రిమియర్ లీగ్(ఐపిఎల్) సీజన్–18 తొలి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సిబి) బోణీ కొట్టింది. ఈడెన్‌గార్డెన్స్ వేదికగా శుక్రవారం జరిగిన తొలి లీగ్ మ్యాచ్‌లో బెంగళూరు జట్టు ఏడు వికెట్ల తేడాతో కోల్‌కతా నైట్‌రైడర్స్‌పై ఘన విజయం సాధించింది. కోల్‌కతా జట్టు నిర్దేశించిన 175 పరుగుల లక్ష్యాన్ని బెంగళూరు జట్టు 16.2 ఓవర్లలో కేవలం మూడు వికెట్లు కోల్పోయి ఛేదించింది. బెంగళూరు ఓపెనర్లు సాల్ట్(56), కోహ్లి(59నాటౌట్) అర్ధసెంచరీలతో రాణించారు. వీరిద్దరూ పవర్‌ప్లే 6 ఓవర్లలోనే 80పరుగులతోపాటు తొలి వికెట్‌కు 95పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ధాటిగా ఆడే క్రమంలో సాల్ట్(56) ఔటైనా.. కెప్టెన్ రజత్ పటీధర్(34)తో కలిసి కోహ్లి విజయతీరాలకు చేర్చాడు. స్పెన్సర్ జాన్సన్ ఓవర్లో సిక్సర్, ఫోర్ కొట్టి లివింగ్‌స్టోన్(15) మ్యాచ్‌ను ముగించాడు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ కృనాల్ పాండ్యాకు దక్కింది.

అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన కోల్‌కతా జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8వికెట్ల నష్టానికి 174పరుగులు చేసింది. ఓపెనర్ డికాక్(4) నిరాశపరిచినా.. నరైన్–రహానే కలిసి 2వ వికెట్‌కు 103పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఈ జోడీని బెంగళూరు యువ బౌలర్ రసిక్ సలామ్ విడదీశాడు. ఆ తర్వాత రహానే(56) అర్ధసెంచరీతో మెరిసినా.. చివర్లో బెంగళూరు బౌలర్లు కట్టడిగా బౌలింగ్ చేయడంతో కోల్‌కతా భారీస్కోర్‌ను నమోదు చేయలేకపోయింది. యువ బ్యాటర్ రఘువంశీ (30) మినహా మిగతా బ్యాటర్లంతా నిరాశపరిచారు. బెంగళూరు బౌలర్లలో కృనాల్ పాండ్యాకు మూడు, హేజిల్‌వుడ్‌కు రెండు, యశ్ దయాల్, రసిక్ సలామ్, సూయాశ్ శర్మకు ఒక్కో వికెట్ దక్కాయి.

స్కోర్‌బోర్డు...

కోల్‌కతా ఇన్నింగ్స్: డికాక్ (సి)జితేశ్ శర్మ (బి)హేజిల్‌వుడ్ 4, సునీల్ నరైన్ (సి)జితేశ్ శర్మ (బి)రసిక్ సలామ్ 44, అజింక్యా రహానే (సి)రసిక్ సలామ్ (బి)కృనాల్ పాండ్యా 56, వెంకటేశ్ అయ్యర్ (బి)కృనాల్ పాండ్యా 6, రఘువంశీ (సి)జితేశ్ శర్మ (బి)యశ్ దయాల్ 30, రింకు సింగ్ (బి)కృనాల్ పాండ్యా 12, ఆండీ రస్సెల్ (బి)సుయాశ్ శర్మ 4, రమణ్ దీప్ సింగ్ (నాటౌట్) 6, హర్షిత్ రాణా (సి)జితేశ్ శర్మ (బి)హేజిల్‌వుడ్ 5, స్పెన్సన్ జాన్సన్ (నాటౌట్) 1, అదనం 6. (20 ఓవర్లలో 8వికెట్ల నష్టానికి) 174పరుగులు. **బౌలింగ్:** హేజిల్‌వుడ్ 4–0–22–2, యశ్ దయాల్ 3–0–25–1, రసిక్ సలామ్ 3–0–35–1, కృనాల్ పాండ్యా 4–0–29–3, సుయాశ్ శర్మ 4–0–47–1, లివింగ్‌స్టోన్ 2–0–14–0.

బెంగళూరు: సాల్ట్ (సి)స్పెన్సర్ జాన్సన్ (బి)వరుణ్ చక్రవర్తి 56, కోహ్లి (నాటౌట్) 59, దేవదత్ పడిక్కల్ (సి)రమణ్‌దీప్ సింగ్ (బి)నరైన్ 10, రజత్ పటీధర్ (సి)రింకు సింగ్ (బి)వైభవ్ అరోరా 34, లివింగ్‌స్టోన్ (నాటౌట్) 15, అదనం 3. (16.2ఓవర్లలో 3వికెట్ల నష్టానికి) 177పరుగులు.

బౌలింగ్: వైభవ్ అరోరా 3–0–42–1, స్పెన్సర్ 2.2–0–31–0, వరుణ్ 4–0–43–1, హర్షిత్ 3–0–32–0, నరైన్ 4–0–27–1.

ఘనంగా ప్రారంభోత్స వేడుకలు

షారుక్ ఖాన్‌తో స్టెప్పులేసిన కోహ్లి, రింకు

సినీ తారలు, స్టార్ క్రికెటర్లు ఆరంభ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. తొలుత గాయని శ్రేయా ఘోషల్, పంజాబీ సింగర్ కరన్ హౌజ్లా తమ పాటలతో ఉర్రూతలూగించారు. వీరి పాటలకు గ్యాలరీలో కూర్చున్న ప్రేక్షకులు గళం కలిపారు. ఆ తర్వాత బాలీవుడ్ సినీస్టార్, కోల్‌కతా నైట్‌రైడర్స్ ఫ్రాంచైజీ యజమాని షారుక్ ఖాన్ తన యాంకరింగ్‌తో అలరించాడు. రింకూ సింగ్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు మాజీ సారథి విరాట్ కోహ్లీలతో కలిసి స్టెప్పులు వేసిన బాద్‌షా అభిమానుల్లో జోష్ మరింత పెంచాడు. ఆ తర్వాత బిసిసిఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీ, సెక్రటరీతో పాటు ఐపిఎల్ ఛైర్మన్ అరుణ్ ధుమాల్.. దిశా పటానీని తదితరులు పాల్గొన్నారు. చివర్లో బాణాసంచా వెలుగుల మధ్య డిఫెండింగ్ చాంపియన్ కోల్‌కతా నైట్ రైడర్స్.. కెప్టెన్ అజింక్యా రహానే, ఆర్సీబీ సారథి రజత్ పాటిదార్ ట్రోఫీనీ వేదికపైకి తీసుకొచ్చారు. అనంతరం ఐపిఎల్ 18వ ఎడిషన్‌కు గుర్తుగా.. భారీ కేకును కట్ చేశారు. చివర్లో జాతీయ గీతం ఆలపించి వేడుకను ముగించారు.

ఐపిఎల్‌లో నేడు...

సన్‌రైజర్స్ హైదరాబాద్ × రాజస్తాన్ రాయల్స్	(వేదిక: హైదరాబాద్, మ.3.30గం॥లకు)
చెన్నై సూపర్‌కింగ్స్ × ముంబయి ఇండియన్స్	(వేదిక: చెన్నై; రాత్రి 7.30గం॥లకు)

సెమీస్‌లో ఓడిన త్రీసా-గాయత్రి

స్విస్ బ్యాడ్మింటన్ టోర్నీ

బస్సెల్(స్విట్జర్లాండ్): స్విస్ ఓపెన్ సూపర్–300 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత షట్లర్ల పోరాటం ముగిసింది. సెమీస్‌కు చేరిన ఏకైక షట్లర్ల జంట త్రీసా జోలీ–గాయత్రి గోపీచంద్ ఓటమిపాలయ్యారు. మూడుసెట్ల పాటు హోరాహోరీగా సాగిన ఈ గేమ్‌లో త్రీసా–గాయత్రి చైనా టాప్ షట్లర్లకు ముచ్చెమటలు పట్టించారు. హోరాహోరీగా సాగిన ఈ గేమ్‌లో త్రీసా–గాయత్రి 21–15, 16–21, 12–21తో టాన్–లియో (చైనా) చేతిలో ఓటమిపాలయ్యారు. అంతకుముందు పురుషుల సింగిల్స్‌లో క్వార్టర్‌ఫైనల్‌కు చేరిన ఏకైక షట్లర్ సుబ్రమణ్యం కూడా పరాజయాన్ని చవిచూశాడు. సుబ్రమణ్యం 10–21, 14–21తో పాపావ్(చైనా) చేతిలో ఓటమిపాలయ్యాడు.

ఇండోర్, తిరువనంతపురం, విశాఖ వేదికలుగా

సెప్టెంబర్‌లో మహిళల వన్డే ప్రపంచకప్

ముగిసిన బిసిసిఐ అపెక్స్ కౌన్సిల్ సమావేశం

కోల్‌కతా: ఐసిసి మహిళల వన్డే ప్రపంచకప్ వేదికలు ఖరారయ్యాయి. సెప్టెంబర్–అక్టోబర్‌లో భారత్ వేదికగా జరిగే ఐసిసి వన్డే ప్రపంచకప్ ఇండోర్, తిరువనంతపురం, విశాఖ వేదికలను ఖరారు చేస్తున్నట్లు బిసిసిఐ నిర్ణయం తీసుకుంది. ఐపిఎల్ సీజన్–18 ప్రారంభానికి ముందు కోల్‌కతా వేదికగా బిసిసిఐ అపెక్స్ కౌన్సిల్ సమావేశం జరిగింది. దాదాపు మూడు గంటలకు పైగా జరిగిన ఈ సమావేశంలో మహిళల వన్డే ప్రపంచకప్‌పై బిసిసిఐ తుది ప్రకటన వెల్లడించింది. ఈ మూడు వేదికల్లో రెండు వేదికల్లో అక్టోబర్‌లో వర్షాలు పడే ఛాన్స్ ఉన్నందున్న ముల్లన్‌పూర్, గౌహతిలను తటస్థంగా వేదికలుగా ఎంపిక చేశారు. ఇటీవల ముగిసిన మహిళల ప్రిమియర్ లీగ్(డబ్ల్యుపిఎల్)కు వడోధర, ముంబయి, బెంగళూరు ఆతిథ్యమిచ్చిన నేపథ్యంలో ఆ వేదికలను మినహాయించి మిగిలిన వేదికలపై బిసిసిఐ పెద్దలు దృష్టి సారించారు. బిసిసిఐ వేదికల ఖరారుపై ఐసిసి నుంచి తుది ఆమోదం రావాల్సి ఉంటుంది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68